RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 141, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 01 - సెప్టెంబర్ - 2025 , వెల రూ.5/-

### ఫెడరల్ అపిల్స్ కోర్టు తీర్పు అమెరికాకు
# విపత్తుగా మారుతుంది

ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల కాలంలో విచ్చలవిడిగా సుంకాలు విధిస్తున్న విషయం తెలిసిందే.



ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల కాలంలో విచ్చలవిడిగా సుంకాలు విధిస్తున్న విషయం తెలిసిందే.అయితే ట్రంప్ తన అత్యవసర అధికారాలను దుర్వినియోగం చేశాడని, ఇలా చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఫెడరల్ అపిల్స్ కోర్టు స్పష్టం చేసింది. మిగతా 2లో

### యెమెన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడి..
# హౌతీ ప్రధాని హతం?

యెమెన్ రాజధాని సనాలో హౌతీ గ్రూప్‌కి చెందిన సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ మెరుపు దాడులు చేసింది.



సనా: యెమెన్ రాజధాని సనాలో హౌతీ గ్రూప్‌కి చెందిన సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ మెరుపు దాడులు చేసింది. ఈ దాడుల్లో హౌతీ గ్రూప్‌కి చావు దెబ్బ తగిలింది. మిగతా 2లో

### ఇరాన్‌లో 8 నెలల్లో
# 841 మందికి మరణశిక్ష!

ఇరాన్‌లో భారీగా పెరిగిన మరణశిక్షలు

అసమ్మతిని అణచివేసేందుకే ఈ శిక్షలన్న ఐక్యరాజ్యసమితి




ఇరాన్‌లో మరణశిక్షల అమలు ఆందోళనకర స్థాయిలో పెరిగిపోయిందని ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అసమ్మతి గళాలను, వ్యతిరేకతను మిగతా 2లో

### ముగ్గురు పిల్లలంటూ మహిళలపై భారం మోపొద్దు



- ఇది మహిళలపై భారం మోపడమేనని తీవ్ర విమర్శ
- ప్రజల వ్యక్తిగత జీవితాల్లో జోక్యమెందుకని నిలదీత
- మోదీ ప్రభుత్వంలో ముస్లింలపై శత్రుత్వం స్థిరపడిందని ఆరోపణ
- జనాభా పెరుగుదలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్
- 2011 లెక్కల ప్రకారం ముస్లింలు 14.23 శాతమేనని వెల్లడి

ముగ్గురు పిల్లలను కనాలంటూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. మిగతా 2లో

బాలికల పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణం వేగవంతం చేయాలి

తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

శాసనసభ సమావేశాలు ప్రారంభమైన తొలి రోజున ఆయన గోపీనాథ్ గారి సేవలను స్మరించుకుంటూ అసెంబ్లీలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు

గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు.

ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందికి ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్) ఆధారిత హాజరు విధానాన్ని ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

ఈ కొత్త విధానం ద్వారా హాజరు శాతం మెరుగుపడటంతో పాటు, వృత్తి విద్యా సంస్థల్లోని లోపాలను సరిదిద్దవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో (ఐసీసీసీ) విద్యాశాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్నిచోట్లా మౌలిక వసతులను మెరుగుపరిచి, మెరుగైన బోధనా సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

### క్లాస్ లుక్ ఉన్న మాస్ లీడర్ గోపీనాథ్.. ఆయన
# మరణం తీరని లోటు

**స్కూళ్లు, కాలేజీల్లో ఫేషియల్ రికగ్నిషన్..**

**గోపీనాథ్ నాకు చిన్ననాటి నుంచే మిత్రుడు**

**విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందికి కొత్త విధానం వర్తింపు**

**విద్యాసంస్థల నిర్మాణ పనులన్నీ ఒకే ఏజెన్సీకి అప్పగింత**

తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శాసనసభ సమావేశాలు ప్రారంభమైన తొలి రోజున ఆయన గోపీనాథ్ గారి సేవలను స్మరించుకుంటూ అసెంబ్లీలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా సంతాప తీర్మానం

**సినిమా రంగంపై అభిమానంతో 'పాతబస్తీ'(1995), 'రవన్న'(2000), 'భద్రాద్రి రాముడు' (2004), 'నా స్టైలే వేరు' (2009) వంటి నాలుగు సినిమాలకు గోపీనాథ్ నిర్మాతగా వ్యవహరించారని స్మరించుకున్నారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు.**



ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. మిగతా 2లో

### కశ్మీర్‌ను ముంచెత్తిన వరదలు..
# రాంబన్‌లో ముగ్గురి మృతి



- జమ్మూ కశ్మీర్ రాంబన్ జిల్లాలో ఆకస్మిక కుంభవృష్టి
- వరదల్లో చిక్కుకుని ముగ్గురి మృతి, మరో ఐదుగురి గల్లంతు
- కొనసాగుతున్న సహాయక చర్యలు, మూడు మృతదేహాలు వెలికితీత
- పలు గ్రామాలను ముంచెత్తిన వరదలు, కొట్టుకుపోయిన ఇళ్లు
- ఈ నెలలో వర్షాలకు జమ్మూలో 36 దాటిన మృతుల సంఖ్య

జమ్మూ కశ్మీర్‌ను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. రాంబన్ జిల్లాలో మిగతా 2లో

### 16 మంది జపాన్ ప్రిఫెక్చర్ల గవర్నర్లతో
# ప్రధాని మోడీ సమావేశం

**జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే: టోక్యోలో మోదీ**


చైనాతో సంబంధాల బలోపేతానికి భారత్ సిద్ధంగా ఉంది

పరస్పర గౌరవం, ప్రయోజనాలే కీలకం అన్న ప్రధానమంత్రి మోదీ

జపాన్ పర్యటనలో ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడి

ఎస్సీఓ సదస్సు కోసం చైనాలోని టియాంజిన్‌కు ప్రధాని పయనం

భారత్-చైనా బంధం ప్రపంచ శాంతికి దోహదపడుతుందని వ్యాఖ్య



భారత ప్రధాని నరేంద్ర మోడీ జపాన్ పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఈ రోజు ఉదయం.. టోక్యోలోని 16 జపాన్ ప్రిఫెక్చర్ల గవర్నర్లతో సమావేశమై, భారతదేశం-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక, మిగతా 2లో

### త్వరలోనే సాయం కోరతాం



15 కీలక అంశాలను సమావేశంలో లేవనెత్తారు

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న జీఎస్టీ రేట్లతో రాష్ట్రాలకు తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు.


కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న జీఎస్టీ రేట్లతో రాష్ట్రాలకు తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. మిగతా 2లో

### రైతు చెంప ఛెల్లుమనిపించడమేనా
# మీ సోకాల్డ్ ప్రజాపాలన..?

**అసెంబ్లీలో కాళేశ్వరం నివేదిక వద్దు: హైకోర్టులో హరీష్‌రావు వినతి**


కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టొద్దని కోరుతూ హైకోర్టులో బీఆర్ఎస్ నేత హరీష్‌రావు హౌస్ మోషన్ పిటిషన్ వేశారు.

అసెంబ్లీలో మీడియాతో మాట్లాడిన హరీష్ రావు తాము కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తామంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు భయపడుతున్నదని ప్రశ్నించారు.



హైదరాబాద్: కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టొద్దని కోరుతూ హైకోర్టులో బీఆర్ఎస్ నేత హరీష్‌రావు హౌస్ మోషన్ పిటిషన్ వేశారు. అసెంబ్లీలో మీడియాతో మాట్లాడిన హరీష్ రావు తాము కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తామంటే మిగతా 2లో

### హైదరాబాద్‌లో మళ్లీ మూసీ కలకలం.. మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకల బంద్



- జంట జలాశయాల గేట్లు ఎత్తివేయడంతో మూసీకి పోటెత్తిన వరద
- ముందుజాగ్రత్తగా మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకల నిలిపివేత
- గోల్నాక బ్రిడ్జి మీదుగా వాహనాల మళ్లింపుతో పెరిగిన ట్రాఫిక్ రద్దీ మిగతా 2లో

ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు

కనీసం 15 రోజులపాటు అసెంబ్లీని నడపాలని డిమాండ్

కాళేశ్వరం సహా అన్ని అంశాలపై చర్చకు సిద్ధమని ప్రకటన

రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపణ

రాష్ట్రంలో ఎరువుల కొరత తీవ్రంగా ఉందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గన్‌పార్క్ వద్ద నిరసనకు దిగింది.

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు ఖాళీ యూరియా బస్తాలతో అమరవీరుల స్థూపం వద్ద తమ నిరసనను తెలియజేశారు.

ప్రభుత్వం కనీసం 15 రోజుల పాటు శాసనసభ సమావేశాలు నిర్వహించాలని, ఏ అంశంపైనైనా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.

### పీసీ ఘోష్ కాదు.. అది
# పీసీసీ ఘోష్ కమిషన్

**ఇది కదా అసలు నిజం.. రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ట్వీట్**

**ఎరువుల సంక్షోభంపై గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన**



**"గత 10 ఏళ్లలో కేసీఆర్ పాలనలో ఎన్నడూ ఎరువుల కొరత రాలేదు. రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితి లేదు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులు చెప్పులను, ఆధార్ కార్డులను లైన్లలో పెట్టే పరిస్థితి ఎందుకొచ్చింది?" అని ఆయన ప్రశ్నించారు.**

రాష్ట్రంలో ఎరువుల కొరత తీవ్రంగా ఉందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గన్‌పార్క్ వద్ద నిరసనకు దిగింది.

### భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా అమ్మవార్ల గద్దెలను ఏర్పాటు చేద్దాం



వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరుగునున్న శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు అన్ని ఏర్పాట్లను గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ ( సీతక్క) అన్నారు. మిగతా 2లో

## ఫెడరల్ అపిల్స్ కోర్టు తీర్పు అమెరికాకు విపత్తుగా మారుతుంది

అయితే కోర్టు నిర్ణయంపై ట్రంప్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆయన తన ట్వీట్‌లో.. "అన్ని సుంకాలు ఇప్పటికీ అమలులో ఉన్నాయి. ఈరోజు అత్యంత పక్షపాత అప్పీల్ కోర్టు తప్పుగా మన సుంకాలను తొలగించాలని చెప్పింది. కానీ చివరికి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా గెలుస్తుందని వారికి తెలుసు. ఈ సుంకాలు ఎప్పుడైనా తొలగిపోతే, అది దేశానికి పూర్తి విపత్తు అవుతుంది. ఇది మనల్ని ఆర్థికంగా బలహీనపరుస్తుంది.మనం బలంగా ఉండాలి. అమెరికా ఇకపై అపారమైన వాణిజ్య లోటులను అన్యాయమైన సుంకాలను, ఇతర దేశాలు, స్నేహితులు లేదా శత్రువులు విధించిన సుంకం కాని వాణిజ్య అడ్డంకులను సహించదు. ఇవి మన తయారీదారులు, రైతులు, ప్రతి ఒక్కరినీ బలహీన పరుస్తాయి. దీనిని నిలబెట్టడానికి అనుమతిస్తే, ఈ నిర్ణయం అక్షరాలా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాను నాశనం చేస్తుంది. ఈ కార్మిక దినోత్సవ వారాంతం ప్రారంభంలో, మన కార్మికులకు సహాయం చేయడానికి, గొప్ప అమెరికాలో తయారు చేసిన ఉత్పత్తులను ఉత్పత్తి చేసే కంపెనీలకు మద్దతు ఇవ్వడానికి సుంకాలు ఉత్తమ సాధనమని మనమందరం గుర్తుంచుకోవాలి. ఇప్పుడు, యునైటెడ్ స్టేట్స్ సుప్రీంకోర్టు సహాయంతో, మేము వాటిని మన దేశ ప్రయోజనం కోసం ఉపయోగిస్తాము, అమెరికాను మళ్లీ ధనవంతులుగా, బలంగా శక్తివంతంగా మారుస్తాము!" అని ట్రంప్ రాసుకొచ్చారు.

## యెమెన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడి.. హౌతీ ప్రధాని హతం?

ఇజ్రాయెల్ దళాలు జరిపిన మెరుపు దాడుల్లో హౌతీ ప్రధాన మంత్రి అహ్మద్ అల్-రహావీ తన అపార్ట్‌మెంట్‌లో మృతి చెందినట్లు తెలుస్తోంది. అహ్మద్ అల్-రహావీతో పాటు హౌతీ రక్షణ మంత్రి మొహమ్మద్ అల్-అతిఫీ, చీఫ్ ఆఫ్ స్టాఫ్ అల్-ఘమారి కూడా మరణించినట్లు సమాచారం.అయితే, వీరి మరణాలపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కాగా ఇజ్రాయెల్ ఈ దాడులను హౌతీల మిస్సైల్, డ్రోన్ దాడులకు ప్రతీకారంగా చేపట్టింది. ఈ దాడుల్ని హౌతీ గ్రూప్ తీవ్రంగా ఖండిస్తోంది. ఐడీఎఫ్ తమ పౌర ప్రాంతాలపై దాడులు చేసిందని, ఇది అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని ధ్వజమెత్తింది. మరోవైపు అహ్మద్ అల్-రహావీ మృతిని ధృవీకరిస్తూ యెమెన్ మీడియా సైతం పలు కథనాల్ని ప్రచురించింది. కానీ ఇజ్రాయెల్ అధికారికంగా ధృవీకరించలేదు.కాగా, యెమెన్ రాజధాని సనాపై ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడుల్లో గత ఆదివారం ఆరుగురు మృతి చెందగా.. 86 మందికి గాయపడ్డారు. ఈ దాడుల్లో 10 ఇజ్రాయెలీ యుద్ధ విమానాలు రాజధాని సనాలోని కీలక ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించింది. అసర్ చమురు క్షేత్రం, హిజాజ్ పవర్ ప్లాంట్ లక్ష్యంగా దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. అయితే, గత కొన్ని నెలలుగా హమాస్‌కు మద్దతుగా హౌతీ తిరుగుబాటుదారులు ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే.

## ఇరాన్‌లో 8 నెలల్లో 841 మందికి మరణశిక్ష!

అణచివేసేందుకు అక్కడి ప్రభుత్వం ఉరిశిక్షలను ఒక ఆయుధంగా ప్రయోగిస్తోందని ఆరోపించింది. ఈ ఏడాది (2025) ప్రారంభం నుంచి ఆగస్టు 28 వరకు కేవలం ఎనిమిది నెలల వ్యవధిలోనే ఇరాన్‌లో కనీసం 841 మందికి మరణశిక్ష అమలు చేశారని ఐరాస మానవ హక్కుల విభాగం (ఓహెచ్‌సీహెచ్‌ఆర్) గురువారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.గత ఏడాదితో పోలిస్తే ఉరిశిక్షల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు ఐరాస నివేదిక స్పష్టం చేసింది. కేవలం జులై నెలలోనే 110 మందిని ఉరితీశారు, ఇది గతేడాది జులైలో నమోదైన సంఖ్యకు రెట్టింపు కంటే ఎక్కువని తెలిపింది. మరణశిక్షకు గురైన వారిలో మహిళలు, అఫ్ఘనిస్థాన్ పౌరులతో పాటు బలోచ్, కుర్దులు, అరబ్బుల వంటి మైనారిటీ వర్గాల వారు అధికంగా ఉన్నారని పేర్కొంది. పారదర్శకత లేకపోవడం వల్ల వాస్తవ మృతుల సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఐరాస ప్రతినిధి రవీనా షమ్దాసాని అన్నారు. మైనారిటీలు, వలసదారులనే లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆమె వివరించారు. బహిరంగంగా ఉరితీయడాన్ని కూడా ఐక్యరాజ్యసమితి తీవ్రంగా ఖండించింది. ఈ ఏడాది ఇప్పటివరకు ఏడు బహిరంగ ఉరిశిక్షలు నమోదయ్యాయని పేర్కొంది. ఇలాంటి చర్యలు ప్రజల్లో, ముఖ్యంగా వాటిని చూడవలసి వస్తున్న చిన్నారులలో తీవ్ర మానసిక క్షోభకు కారణమవుతాయని షమ్దాసాని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మరో 11 మంది ఉరిశిక్ష ప్రమాదంలో ఉన్నారని ఐరాస తెలిపింది.

## ముగ్గురు పిల్లలంటూ మహిళలపై భారం మోపొద్దు

ఈ సూచన భారతీయ మహిళలపై అనవసర భారం మోపడమేనని, ప్రజల వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడటానికి మీరెవరని భాగవత్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. దారుసలాంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కుటుంబంలో ముగ్గురు పిల్లలుంటే వారి మధ్య అనుబంధాలు బలపడతాయన్న మోహన్ భాగవత్ మాటల్లో ద్వంద్వార్థాలున్నాయని అసదుద్దీన్ ఆరోపించారు. "భారతీయ మహిళలపై ముగ్గురు పిల్లల భారాన్ని ఎందుకు మోపాలని చూస్తున్నారు?" అని ఆయన నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశంలో ముస్లింలపై శత్రుత్వం స్థిరపడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని జనాభా పెరుగుదలపై నిరంతరం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నాయని ఒవైసీ మండిపడ్డారు. వాస్తవాలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయని స్పష్టం చేశారు. 2011 జనాభా లెక్కలనే ఇందుకు ఉదాహరణగా చూపుతూ దేశ జనాభాలో హిందువులు 80 శాతం ఉండగా, ముస్లింలు కేవలం 14.23 శాతం మాత్రమే ఉన్నారని ఆయన గుర్తుచేశారు. ప్రజల వ్యక్తిగత, కుటుంబ జీవితాల్లో జోక్యం చేసుకునే హక్కు ఎవరికీ లేదని ఆయన తేల్చిచెప్పారు.

## కశ్మీర్‌ను ముంచెత్తిన వరదలు.. రాంబన్‌లో ముగ్గురి మృతి

ఉదయం ఆకస్మికంగా కురిసిన కుంభవృష్టి పెను విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు గల్లంతయ్యారని అధికారులు వెల్లడించారు.రాజ్‌గఢ్ తహసీల్‌లో అనూహ్యంగా కురిసిన భారీ వర్షం కారణంగా ఆకస్మిక వరదలు పోటెత్తాయి. వరద ప్రవాహం పలు గ్రామాలను ముంచెత్తడంతో అనేక ఇళ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని ఇళ్లు వరద ఉద్ధృతికి పూర్తిగా కొట్టుకుపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటివరకు మూడు మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారి కోసం గాలింపు ముమ్మరంగా కొనసాగుతోంది.ఈ ఘటన జమ్మూ కశ్మీర్‌లో ఈ నెల రోజులుగా కొనసాగుతున్న ప్రకృతి విలయానికి అద్దం పడుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో జమ్మూ ప్రాంతంలోని పలు జిల్లాలు తీవ్రంగా నష్టపోయాయి. అధికారిక నివేదికల ప్రకారం, ఈ నెలలో వర్ష సంబంధిత ఘటనల కారణంగా ఇప్పటివరకు 36 మందికి పైగా మరణించారు. ముఖ్యంగా రియాసి, దోడా జిల్లాల్లో కొండచరియలు విరిగిపడటం, నదులు ఉప్పొంగడంతో తొమ్మిది మంది చనిపోయారు. జమ్మూ, సాంబా, కథువా జిల్లాల్లో కూడా ఆస్తి, మౌలిక సదుపాయాలకు భారీ నష్టం వాటిల్లింది.ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరాశ్రయులైన కుటుంబాల కోసం తాత్కాలిక సహాయ శిబిరాలను ఏర్పాటు చేసి, వారికి ఆహారం, వైద్య సదుపాయాలు అందిస్తున్నారు. నదులు, వాగుల్లో నీటిమట్టం ప్రమాదకరంగా పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది.ఐ

## హైదరాబాద్‌లో మళ్లీ మూసీ కలకలం..
## మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకల బంద్

హైదరాబాద్‌లోని జంట జలాశయాలైన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లకు భారీగా వరద నీరు చేరడంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని మూసీ నదిలోకి విడుదల చేశారు. దీంతో మూసీ ఉగ్రరూపం దాల్చి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా అత్యంత కీలకమైన మూసారాంబాగ్ బ్రిడ్జిని శుక్రవారం ఉదయం అధికారులు మూసివేశారు.బ్రిడ్జికి ఇరువైపులా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, పాదచారులతో పాటు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. వాహనాలను గోల్నాక బ్రిడ్జి మీదుగా మళ్లించడంతో ఆ మార్గంలో తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. మూసీ నదిలో నీటిమట్టం పెరుగుతున్నందున, దాని పరీవాహక ప్రాంతాలైన కిషన్‌బాగ్, జియాగూడ, మలక్‌పేట, పురానాపూల్, అఫ్జల్‌గంజ్, చాదర్‌ఘాట్, గోల్నాక, అంబర్‌పేట వంటి అనేక లోతట్టు ప్రాంతాలను అధికారులు అప్రమత్తం చేశారు. ఆకస్మిక వరదలు వచ్చి నీరు ఇళ్లలోకి చేరే ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ చేశారు.

## భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా
## అమ్మవార్ల గద్దెలను ఏర్పాటు చేద్దాం

వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరుగునున్న శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు అన్ని ఏర్పాట్లను గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ –శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ ( సీతక్క) అన్నారు.సాయంకాలం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో 2026 సంవత్సరం మేడారం జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గత జాతర్ల కన్నా ఈ జాతరకు ఎక్కువ మొత్తంలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అన్ని శాఖల అధికారులు ఆదేశించారు.గద్దెల ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పనులను అమ్మవార్ల పూజార్ల భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దర్శనాల కోసం వచ్చే భక్తులను త్వరితగతిన దర్శనం చేసుకుని వెళ్లిపోయే విధంగా ఏర్పాట్లు చేయాలని, భక్తుల కోసం చేపడుతున్న పనులు శ్వాశతంగా నిలిచిపోయేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ.. అమ్మవార్లను దర్శించుకోవడానికి రెండువైపుల క్యూ లైన్లు ఏర్పాటు చేయడమే కాకుండా అదనంగా మరో క్యూ లైన్ ఏర్పాటు చేయబోతున్నామని, గతంలో జరిగిన ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని ఏర్పాట్లు చేయబోతున్నామని స్పష్టం చేశారు. భక్తుల ఏర్పాట్ల కోసం కేటాయించిన నిధులతో శ్వశత పనులు చేపట్టడానికి పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు. రానున్న రోజులలో మరోసారి సమావేశం నిర్వహించి జాతర నిర్వహణపై పూర్తిస్థాయిలో నిర్ణయాలు వెల్లడించడం జరుగుతుందనీ కలెక్టర్ తెలిపారు. సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్లాస్ లుక్ ఉన్న మాస్ లీడర్ గోపినాథ్.. ఆయన మరణం తీరని లోటు

వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు.1987-88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్‌గా 1988-93 లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు.గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. సినిమా రంగంపై అభిమానంతో 'పాతబస్తీ'(1995), 'రవన్న'(2000), 'భద్రాద్రి రాముడు' (2004), 'నా స్టైలే వేరు' (2009) వంటి నాలుగు సినిమాలకు గోపీనాథ్ నిర్మాతగా వ్యవహరించారని స్మరించుకున్నారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందికి ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్) ఆధారిత హాజరు విధానాన్ని ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కొత్త విధానం ద్వారా హాజరు శాతం మెరుగుపడటంతో పాటు, వృత్తి విద్యా సంస్థల్లోని లోపాలను సరిదిద్దవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో (ఐసీసీసీ) విద్యాశాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్నిచోట్లా మౌలిక వసతులను మెరుగుపరిచి, మెరుగైన బోధనా సౌకర్యాలు కల్పించాలని సూచించారు.విద్యాశాఖ పరిధిలో అదనపు తరగతి గదులు, వంటశాలలు, టాయిలెట్లు, ప్రహరీ గోడల నిర్మాణ పనులను వేర్వేరు ఏజెన్సీలకు అప్పగించడం సరైన పద్ధతి కాదని సీఎం అన్నారు. నాణ్యత, పర్యవేక్షణ, నిధుల వినియోగంలో పారదర్శకత కోసం ఈ నిర్మాణ పనులన్నింటినీ ఒకే విభాగానికి అప్పగించాలని ఆదేశించారు. ఇప్పటికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కే (ఈడబ్ల్యూఐడీసీ) ఈ బాధ్యతలు అప్పగించాలని ఆయన తేల్చిచెప్పారు.మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను గ్రీన్ ఛానెల్ ద్వారా తక్షణమే క్లియర్ చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని హెచ్చరించారు. అదేవిధంగా, 'అమ్మ ఆదర్శ పాఠశాలల' కింద చేపట్టిన పారిశుద్ధ్య పనుల బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, వంట కోసం సోలార్ ప్యానెళ్లతో కూడిన కంటైనర్ కిచెన్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పునరుద్ఘాటించిన సీఎం, అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లను (పీఈటీలు) నియమించుకోవాలని తెలిపారు. సంక్షేమ గురుకులాల్లోని బాలికలకు కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించడంపైనా సమావేశంలో చర్చించారు. విద్యా రంగంపై చేసే ఖర్చును పెట్టుబడిగా భావించాలని సీఎం అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులే చదువుతున్నందున, గత 10 ఏళ్లలో చదివిన వారి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు.

# పీసీ ఘోష్ కాదు.. అది పీసీసీ ఘోష్ కమిషన్

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు ఖాళీ యూరియా బస్తాలతో అమరవీరుల స్థూపం వద్ద తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రభుత్వం కనీసం 15 రోజుల పాటు శాసనసభ సమావేశాలు నిర్వహించాలని, ఏ అంశంపైనైనా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.ప్రభుత్వం సభను ఏకపక్షంగా నడిపించాలని చూస్తోందని, రైతుల సమస్యలపై చర్చ జరపకుండా తప్పించుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. "గత 10 ఏళ్లలో కేసీఆర్ పాలనలో ఎన్నడూ ఎరువుల కొరత రాలేదు. రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితి లేదు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులు చెప్పులను, ఆధార్ కార్డులను లైన్లలో పెట్టే పరిస్థితి ఎందుకొచ్చింది?" అని ఆయన ప్రశ్నించారు. పండుగ రోజున కూడా రైతులు వర్షంలో తడుస్తూ ఎరువుల కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ సంక్షోభం, పంట నష్టపోయిన రైతుల సమస్యలపై అసెంబ్లీలో సుదీర్ఘంగా చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. "రాష్ట్రంలో 600 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. ఆరు గ్యారెంటీల నుంచి 420 హామీల అమలు వైఫల్యం వరకు అన్నింటిపై చర్చిద్దాం" అని కేటీఆర్ స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పీసీ ఘోష్ కమిషన్‌పై స్పందిస్తూ, "అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్" అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆ కమిషన్ విషయంలోనూ కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అసమ్మతి ఎమ్మెల్యేల అంశంపై స్పీకర్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ వేదిక కావాలని, అందుకు అనుగుణంగా సమావేశాల సమయాన్ని పెంచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.తెలంగాణలో కొత్త ప్రభుత్వం వచ్చాక ఆర్థిక పరిస్థితిపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందంటూ రేవంత్ ప్రభుత్వంపై మాజీ మంత్రి , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రతి నెలా రూ. 7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ వాదన తప్పని తేల్చిందని ఆయన స్పష్టం చేశారు. గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ. 2,300 కోట్లు మాత్రమేనని కేటీఆర్ ట్వీట్ చేశారు.అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక ఈ వాదన తప్పని తేల్చిందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారానికి పాల్పడుతుందంటూ కేటీఆర్ మండిపడ్డారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ. 2,300 కోట్లు మాత్రమేనని (4 నెలల్లో రూ.9,355 కోట్లు) పేర్కొన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణ భారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందంటూ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కేటీఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు.ప్రతి నెలా రూ. 7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని పూర్తిగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు...గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ. 2,300 కోట్లు మాత్రమే - కేటీఆర్ రూ.3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ.1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ.225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని కేటీఆర్ దుయ్యబట్టారు.

# 16 మంది జపాన్ ప్రిఫెక్చర్ల గవర్నర్లతో ప్రధాని మోడీ సమావేశం

ప్రపంచ భాగస్వామ్యం కింద రాష్ట్ర-ప్రిఫెక్చర్ సహకారాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు."స్థిరమైన భారతదేశం-జపాన్ సంబంధాలలో మరింత పురోగతి సాధిస్తుంది. " "రాష్ట్రాలు-ప్రిఫెక్చర్ల సహకారం యొక్క సామర్థ్యాన్ని ప్రధాన మంత్రి మోడీ ఈ సందర్భంగా హైలైట్ చేశారు. ఈ విషయంలో భాగస్వామ్య పురోగతి కోసం 15వ భారతదేశం-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రారంభించబడిన రాష్ట్ర-ప్రిఫెక్చర్ భాగస్వామ్య చొరవ కింద చర్య తీసుకోవాలని ప్రధాని కోరినట్లు భారత విదేశాంగ శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.భారత్, పొరుగు దేశమైన చైనాతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనాలు, పరస్పర సున్నితత్వం అనే మూడు కీలక సూత్రాల ఆధారంగా వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృష్టితో ఈ బంధాన్ని బలోపేతం చేయడానికి భారత్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం రెండు రోజుల జపాన్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ, శుక్రవారం ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ ముఖ్యమైన వ్యాఖ్యలు చేశారు.చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు తాను జపాన్ నుంచి నేరుగా చైనాలోని టియాంజిన్ నగరానికి వెళ్లనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. అక్కడ జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్నట్లు ఆయన వెల్లడించారు. గత ఏడాది కజన్‌లో అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య సంబంధాలలో సానుకూల పురోగతి కనిపిస్తోందని మోదీ గుర్తు చేశారు."భూమిపై అతిపెద్ద దేశాలు, పొరుగున ఉన్న భారత్-చైనాల మధ్య స్థిరమైన, స్నేహపూర్వక సంబంధాలు కొనసాగితే, అది కేవలం ప్రాంతీయంగానే కాకుండా ప్రపంచ శాంతి, శ్రేయస్సుకు కూడా ఎంతో మేలు చేస్తుంది," అని ప్రధాని అభిప్రాయపడ్డారు. బహుళ ధ్రువ ఆసియా, బహుళ ధ్రువ ప్రపంచం ఏర్పడటానికి ఇది చాలా కీలకమని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అస్థిరతను ప్రస్తావిస్తూ, ఆర్థికంగా బలమైన దేశాలైన భారత్-చైనా కలిసి పనిచేయడం ఎంతో అవసరమని మోదీ నొక్కిచెప్పారు. ప్రపంచ ఆర్థిక క్రమానికి స్థిరత్వం తీసుకురావడంలో ఇరు దేశాల భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భారత పర్యటనకు రావడం, ఇప్పుడు ప్రధాని మోదీ చైనాకు వెళ్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవలం వ్యూహాత్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఈ రెండు దేశాల కలయిక ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు.సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాలు చేపట్టింది. జపాన్ సాంకేతికత, భారత ప్రతిభావంతుల మేధస్సు కలిస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించవచ్చు" అని మోదీ తెలిపారు. ఈ రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఉమ్మడి శ్రేయస్సుగా మారాయని, జపాన్ వ్యాపారాలకు భారత్ ఒక మంచి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

# రైతు చెంప ఛెల్లుమనిపించడమేనా మీ సోకాల్డ్ ప్రజాపాలన..?

కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు భయపడుతున్నదని ప్రశ్నించారు.ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయనే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వడానికి వారు అనుమతినివ్వడం లేదని హరీష్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో పెట్టొద్దని హరీష్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో కాళేశ్వరం నివేదికపై చర్చించి, తదుపరి చర్యలు తీసుకోకుండా ఆదేశాలివ్వాలని హరీష్‌రావు హైకోర్టుకు దాఖలు చేసిన పిటిషన్‌లో వినతిచేశారు. తెలంగాణలోని అగ్రికల్చర్ కమిషనరేట్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రోడ్డుపై బైఠాయించి నిరసనలకు దిగారు. కేటీఆర్, హరీష్ రావు సహా బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. ఎరువుల కొరతకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ ఆరోపిస్తున్నారు. దీంతో, పోలీసులు వారిని అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. తెలంగాణలో యూరియా కొరతపై బీఆర్ఎస్ నేతలు నిరసనలకు దిగారు. అగ్రికల్చర్ కమిషనర్‌కి ఎరువుల సంక్షేమం పైన వినతి పత్రం ఇచ్చిన అనంతరం కమిషనరేట్ కార్యాలయంలో వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధర్నాకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎరువుల కొరత సమస్య పైన సరైన వివరాలు అందించి పరిష్కార మార్గాలు చూపించేదాకా కదిలేది లేదంటూ అక్కడే బైఠాయించారు. ఎరువుల కొరతకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ నినాదాలు చేస్తున్నారు. వద్దురా నాయన కాంగ్రెస్ పాలన అంటూ నినాదాలు చేశారు. దీంతో, వారిని పోలీసులు అరెస్ట్ చేసి.. అనంతరం విడుదల చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ సచివాలయాన్ని ముట్టడించారు. సచివాలయం ప్రధాన గేటు వద్ద బైఠాయించారు. యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సచివాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. యూరియా సంక్షోభానికి కారణం కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. పండగపూట కూడా రైతన్నలను రోడ్లపై నిలబెట్టింది ఈ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. "గణపతి బప్పా మోరియా %-% కావాలయ్యా యూరియా" అంటూ నినదించారు. రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలు చేశారు. రైతన్నలకు యూరియా వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.అంతకుముందు తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ నిరసన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై వారు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. సభ్యులు గన్ పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ఖాళీ యూరియా బస్తాలతో నిరసన తెలిపారు. యూరియా సంక్షోభంకు కారణం కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలు చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. యూరియా అడిగినందుకు రైతు చెంప ఛెల్లుమనిపించడమేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన? ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా..? అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు.ఈ ముఖ్యమంత్రికి తెలిసిన విద్యలు రెండే.. మూటలు మోయడం.. మాటలు మార్చడం అని హరీశ్‌రావు విమర్శించారు. యూరియా విషయంలో మొదటి నుంచి ఇప్పటిదాకా ఏం చెప్పారు. రాష్ట్రంలో యూరియా కొరతే లేదన్నారు.. ఏఐతో ఫేక్ ఫోటోలతో ప్రచారం అన్నారు. రాష్ట్రంలో రైతుల క్యూలైన్లే లేవన్నారు. తరువాత.. క్యూలో ఉన్నవాళ్లు రైతులే కాదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలే లైన్‌లో నిల్చున్నారన్నారు. చివరికి యూరియా కొరత నిజమేనని ఒప్పుకున్నారు కానీ కారణం మాది కాదు కేంద్రంలోని బీజేపీదన్నారు. రష్యా ఉక్రెయిన్ వార్ వల్లే ఈ సంక్షోభం అన్నారు. యుద్ధం వల్ల కాదు.. కాంగ్రెస్ సిద్ధంగా లేకపోవడం వల్ల యూరియా సంక్షోభం అని రైతులకు అర్థమైపోయింది.

# త్వరలోనే సాయం కోరతాం

న్యూ ఢిల్లీలోని కర్ణాటక భవన్ లో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ నిర్వహించిన జీఎస్టీ రేట్ల హేతుబద్దీకరణపై వివిధ రాష్ట్రాల సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. కేంద్రం కొత్త జీఎస్టీ రేట్లను అమలు చేయనున్న నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం నిర్వహించిన ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకున్నది. వివిధ రాష్ట్రాలకు చెందిన ఆర్థిక, రెవెన్యూ శాఖ మంత్రులు, ఆయా రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు.15 కీలక అంశాలను సమావేశంలో లేవనెత్తారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న రేట్ల హేతుబద్ధీకరణకు మద్దతు ఇవ్వడానికి మనమందరం సిద్ధంగా ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలపై ప్రతికూల ప్రభావం చూపే నష్టం గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. బహుళ పార్టీ వ్యవస్థ కలిగిన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో, ప్రతి రాష్ట్రం ముఖ్యమైనది. సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో, కేంద్రం నేరుగా లేదా కౌన్సిల్ ద్వారా రాష్ట్రాలను సంప్రదించి ఉండేది. కానీ.. దురదృష్టవశాత్తు రేటు హేతుబద్ధీకరణ ప్రకటన ఏకపక్షంగా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రం. తెలంగాణకు చాలా నిధులు అవసరం. చాలా ఆకాంక్షలు ఉన్నాయి. మేము దశాబ్దాలుగా ఆందోళనకు దిగాము. చివరకు ఒక ప్రత్యేక రాష్ట్రాన్ని పొందామని భట్టి వివరించారు. రాష్ట్రాన్ని బాగు చేయడానికి నిధులు అవసరం. సరైన పన్ను విధించడం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాలకు ఆదాయం తగ్గుతుందని, దానికి పరిహారం చెల్లిస్తామని జీఎస్టీ విధానాన్ని ప్రవేశపెట్టారు. 5 సంవత్సరాల కాలంలో జీఎస్టీ ద్వారా ఆదాయాలు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేశారు.తద్వారా పరిహార సెస్సును నిలిపివేయవచ్చున్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ జీఎస్టీ ఆదాయం 2024-25 వరకు మాత్రమే 10 శాతం %జూ+=% సాధించిందని గుర్తించాం. ఇది వ్యాట్‌లో 18 శాతం %జూ+=% ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థిక చర్యల స్వేచ్ఛతో వ్యాట్‌ను కొనసాగించి ఉంటే, 2024-25 సంవత్సరానికి ఆదాయం రూ.69,373 కోట్లు ఉండేది. జీఎస్టీ ద్వారా ఆదాయం రూ.42,443 కోట్లు మాత్రమే వచ్చిందని అన్నారు. రాష్ట్ర సొంత పన్ను ఆదాయంలో జీఎస్టీ వసూళ్లు 39 శాతమే. అందువల్ల, జీఎస్టీ రేట్లలో ఏవైనా తగ్గింపులు ఉంటే, కేంద్ర ప్రభుత్వం కంటే రాష్ట్ర ఆదాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని అన్నారు.ప్రతిపాదిత రేటు హేతుబద్ధీకరణ కారణంగా తెలంగాణ రాష్ట్రం కనీసం రూ.5,100 కోట్లు నష్టపోతుందని అంచనా. విభజనతో పాటు, నష్టం దాదాపు రూ.7,000 కోట్లు ఉంటుందని, ఇది జీఎస్టీ ఆదాయంలో దాదాపు 15 శాతం. ఇది మొత్తం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ఆదాయంలో 80 శాతం కంటే ఎక్కువ సంక్షేమ వ్యయం కోసం కేటాయించామని, రాష్ట్రంలో విలాసవంతమైన వస్తువులపై సెస్ వాటా రాష్ట్రానికి వచ్చే జీఎస్టీలో 15 శాతం మాత్రమేనని చెప్పారు. జీఎస్టీ, జీఎస్డీపీ నిష్పత్తి 2022-23లో 3.07 శాతం నుంచి 2024-25లో 2.58 శాతానికి క్రమంగా తగ్గుతోందని, రేటు హేతుబద్ధీకరణ దీనిని మరింత తగ్గిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాలకు పన్ను విధించడంలో స్వేచ్ఛ లేనప్పుడు, అంతరాన్ని తగ్గించడానికి అదనపు ఆదాయానికి తగిన విధానాన్ని ప్రవేశపెట్టకపోతే ఆర్థిక భారం భారీగా ఉంటుందని అన్నారు.తెలంగాణ రేటు హేతుబద్ధీకరణకు మద్దతు ఇస్తుంది. కానీ.. రెండు తీవ్రమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాల ఆదాయాలను రక్షించడం, రాష్ట్రాలు సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కార్యక్రమాలను కొనసాగించేలా తగిన పరిహార విధానాన్ని రూపొందించాలని, పన్ను తగ్గింపు, మినహాయింపుతో నిజంగా సమాజంలోని పేద, మధ్యతరగతి వర్గాల సమూహాలకు చేరేలా ఉండాలని అభిప్రాయపడ్డారు."సెప్టెంబర్ 3వ తేదీన తమిళనాడు భవన్‌లో ఇదే అంశంపై బ్రేక్‌ఫాస్ట్ సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.

# విలీనమండలాల్లోముప్పుతప్పదా?..

## ఔననే సంకేతాలు!?..

వి.ఆర్.పురం,ఆగస్టు31(నేటి శుభోదయ ప్రతినిధి): విలీన మండలాల్లో (ముంపు) ముప్పు తప్పదా?ఔననే సంకేతాలు వినిపిస్తున్నాయి?కనిపిస్తున్నాయి! భద్రాచలం దగ్గర 45 అడుగులు దాటిందంటే భయం గుప్పిట్లో బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో బ్రతికే పరిస్థితి? సుమారు 20 ఏళ్లుగా సర్వేలతోనే సరి. పోలవరంప్రాజెక్టు నిర్వాసితుల దీనగాథ ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక నిర్వాసితుల బతుకులు చిన్నాభిన్నం ఔతున్నాయి. దిక్కుతోచని స్థితిలో కొందరు వలసలు వెళ్లే దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారు.సుమారు మూడు.మాసాలుగా పనులు లేక అల్లాడుతున్నారు.వలసలు





పోతే స్థానికత భయం. ఎక్కడఏమీ తొగిస్తారోనని, ఇక్కడే ఉంటే రోజూ రోజుకీ ఆర్థికంగా దిగజారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రభుత్వం ఏంచేస్తుందో అర్థంకాక అనేక ఇబ్బందులు నిర్వాసితులు పడుతున్నారని,ఇదిప్రభుత్వానికి పట్టదాని ప్రశ్నిస్తున్నారు. గోదావరి,



శబరి,వరదలకు ఏజెన్సీలో వర్షాలు తోడైతే ప్రజలు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కోవలసి ఉంటుందని, అధికారులకు,ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి తెలియదా? పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పరిస్థితి అర్థం చేసుకోండి.గత 15 రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో గోదావరి నదికి భారీగా వరద వచ్చి చేరుతుంది. ఉపనదులుపొంగి ప్రవహిస్తున్నాయి. వి.ఆర్.పురం, మండలంలో ప్రజలకు ఈవరదలు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా నిర్వాసితులను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.మూడు నాలుగు రోజులుగా అనేక ఇబ్బందులు పడుతున్నామని కనీసం అధికారులకు చీమకుట్టినట్లుగా కూడాలేదనే ఆరోపణలు ఉన్నాయి.పాలకులకు ఏదైనా విపత్తు జరిగే వరకు సరైన నిర్ణయం తీసుకోవాలని లేదా? ఏదైనా జరిగిన తర్వాత నిర్ణయం తీసుకోవడం ఎంత వరకు సమంజసం. ఇప్పటికే గ్రామాల్లో నిత్యవసర సరుకులు లేక అల్లాడుతున్నారు.దుకాణాల్లో సరుకులు లేవు? సరుకులు తేవడానికి రహాదార్లు లేవు.ఈ పరిస్థితి ప్రభుత్వానికి తెలియదా? ఏంటీ ఈవిడ్డూరం మంచి ప్రభుత్వం ఆలోచన చేయాలి మంచి నిర్ణయాలు తీసుకోవాలని వరద బాధితులు వేడుకుంటున్నారు.మామూలుగానే వీలైన మండలాల్లో బారీగా వర్షాలు వస్తేవరదలు వస్తాయి. పోలవరం ప్రాజెక్టునిర్మాణంతో ప్రతీసంత్సరం వరదలతో ఆర్దికంగా ఇబ్బందులు,మానసికంగా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని విలీన మండలాలు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మోదీ తల్లి అవమానంపై బీజేపీ ఆగ్రహం

### నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో నిరసన ర్యాలీ

### రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

### ఖమ్మంలో ఉద్రిక్తత బీజేపీ నాయకుల అరెస్టు

### రాహుల్ క్షమాపణ చెప్పాలి లేదంటే తీవ్ర ఆందోళనలు

### బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి హెచ్చరిక




ఖమ్మం, నేటి శుభోదయ ::: బీహార్ ఎన్నికల ర్యాలీలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఖమ్మం జిల్లాలో బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



తల్లి హీరాబా మోదీపై రాహుల్ గాంధీ అవమానకర వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఆదివారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఖమ్మం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి ర్యాలీగా బయలుదేరి మయూరి సెంటర్ వైరా రోడ్డు మీదుగా జడ్పీ సెంటర్ చేరుకున్నారు. నిరసన ర్యాలీలో రాహుల్ గాంధీ తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద జడ్పీ సెంటర్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ దేశానికి అందించిన నాయకత్వం ప్రపంచమంతా ప్రశంసిస్తుంటే, వారి తల్లిని రాహుల్ గాంధీ అవమానించడం క్షమించరాని నేరం అని అన్నారు. రాహుల్ గాంధీ అనే వ్యక్తి బీహార్



ఎన్నికల సభలో, ఇండియా కూటమి అనే అవినీతి కూటమి వేదికపై నిలబడి ప్రధానమంత్రి తల్లిని, వృద్ధురాలైన హీరాబా మోదీ ని, తల్లి అనే పవిత్ర పదాన్ని అవమానించేలా మాట్లాడాడు. ఒక వ్యక్తిని విమర్శించడం రాజకీయాల్లో సాధారణమే. కానీ ఒక తల్లిని అవమానించడం అంటే దేశంలోని ప్రతి తల్లిని అవమానించడం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం మోదీ కుటుంబంపై దాడి కాదు. ఇది భారతీయ సంస్కృతి, సంప్రదాయం, విలువలపై దాడి అని అన్నారు. ఈరోజు రాహుల్ గాంధీ నోటి నుంచి వచ్చిన ఆ దుర్వాక్యం కేవలం మోదీగారిని బాధ పెట్టలేదు. ఈ దేశంలోని ప్రతి ఒక్క తల్లి గుండెలను గాయపరిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి సంస్కారం లేదు, గౌరవం లేదు, భారతీయ విలువలు తెలియవు. వారికీ తెలిసింది కేవలం కుట్ర రాజకీయాలు, కుటుంబ పరంపరా రాజకీయాలు మాత్రమే. ఇదే కారణంగా ఈ రోజు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మట్టికరిపోతోంది. దేశ ప్రజలు వారిని ఒక్కొక్క రాష్ట్రం నుండి తిరస్కరిస్తున్నారనీ తెలియజేశారు. ఈ రోజు మనం ఖమ్మం వీధుల్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడం వెనుక ఒకే సందేశం ఉంది – "భారతీయ సంస్కృతిని అవమానిస్తే మేము ఊరుకోము." బీజేపీ కార్యకర్తలు ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో, ప్రతి నగరంలో అదే మాట చెబుతున్నారన్నారు. నిరసన ర్యాలీతో నగరంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జడ్పీ సెంటర్ వద్ద బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేస్తున్న క్రమంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. బిజెపి నాయకులు రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న సమయంలో పోలీసులు అప్రమత్తమై బీజేపీ నాయకులను బలవంతంగా అరెస్టు చేసి రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే అరెస్టుల అనంతరం కూడా కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ఎదుట నినాదాలు చేస్తూ నిరసన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సన్నే ఉదయ్ ప్రతాప్,గెంటెల విద్యాసాగర్,మందడపు సుబ్బారావు,అల్లిక అంజయ్య,గుత్తా వెంకటేశ్వర్లు, సుదర్శన్ మిశ్రా,దొడ్డ అరుణ,పమ్మి అనిత,అత్తి విజయ రెడ్డి,దార్ల మల్లీశ్వరి,గడీల నరేష్ ,గుత్తా వంశీ,మేకల నాగేందర్ ,నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రేఖా సత్యనారాయణ,వీరవెల్లి రాజేష్, మహేందర్ సింగ్, సుబ్బు భూక్యా వెంకటేష్, శ్రీరామనేని మనీ, తమ్మెర రజినీ రెడ్డి, కన్నెకంటి కృష్ణచారి,రీగన్ ప్రతాప్,రుద్ర గాని మాధవ్ , జ్యోతుల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి - శబరి వరదల్లో!...



వి.ఆర్.పురం, ఆగస్టు 31(నేటి శుభోదయ ప్రతినిధి ) గోదావరి, శబరి, వరదల్లో గత 48 గంటలుగా వి.ఆర్.పురం మండలంలో జలదిగ్బంధలో చిక్కుకున్న అన్నీ గ్రామాల వరద బాధితులకు నిత్యావసరాలు, వైద్యసదుపాయలు తక్షణమే ఏర్పాటు చేయాలని తెలుగు దేశం పార్టీ, నాయకుల బృందం మండల



తహసీల్దార్ సరస్వతికి వినతి పత్రం సమర్పించామని, చెప్పారు.ఈ సందర్భంగా బృందం సభ్యుల్లో జడ్పీ.టి.సి, వాళ్ళ రంగారెడ్డి, మాట్లాడుతూ విలీన మండలాల్లో పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన ప్రతీ నిర్వాసితుడు ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే ప్రజలకు నిత్యావసరాలు(సరుకులు)వైద్య సేవలు అందించాలని సూచించారు.ఎన్నో చెప్పలేని ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. తహసిల్దార్ సరస్వతిని కలిసి వినతి పత్రం ఇచ్చిన వారిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి,సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, సీనియర్ నాయకులు వాణిజ్య విభాగం నియోజకవర్గ ఇంచార్జ్ బీరక ప్రకాశరావు, తదితరులు ఉన్నారు.

## మణికొండలో వివిధ వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు

### మాజీ చైర్పర్సన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్.



రాజేంద్ర నగర్,ఆగస్టు31(నేటి శుభోదయ): వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మణికొండ



మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ వినాయక మండపాలో వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.ఆదివారం మణికొండ మున్సిపాలిటీ ఎంప్లాయిస్ కాలనీ, కేపిఆర్ కాలనీలలో భక్తుల ఆహ్వాన మేరకు విచ్చేసి విఘ్నేశ్వరుడి ఆశీర్వాదం పొందడం జరిగిందని నిర్వాహకులు సూచించారు.ఈ కార్యక్రమంలో కిరణ్,జితేందర్,వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే వరద బాధితులకు నిత్యవసరాలు పంపిణీ చేయాలి!



వి.ఆర్.పురం, ఆగస్టు 31(నేటి శుభోదయ ప్రతినిధి ): గత పది రోజులుగా రోడ్లు బ్లాక్ అయ్యి అవస్థలు పడుతున్న ప్రజలకు, ప్రతీ ఊరికి నిత్యవసర సరుకులు అందజేయాలని సి.పి.ఎం, పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,ప్రభుత్వానికి సూచించారు. ఆదివారంశ్రీరామగిరి గ్రామపంచాయతీలోని శ్రీరామగిరి, చొక్కనపల్లి గ్రామాలను సందర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ళుండి చూడలేని ఈ ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకునే పరిస్థితిలో లేదని ఆయన తీవ్ర విమర్శలు చేశారు.కనీసం సహాయ సహకారాలు మాటతర్వాత కనీసం పలకరించే వారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదో చేశామా లేదా!తూతూమంత్రంగా వరదలబాధితులకు ఉల్లిపాయలు , కందిపప్పు,నూనె పాకెట్, బియ్యం,ఇదే పరిస్థితి?తీరు మారేది లేదు. ప్రతీసంత్సరం ఈవరదల వల్ల ఆర్థికంగా నలిగిపోతున్నారని ఆయన చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నిర్వాసిత కాలనీల్లో అన్నీ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అర్జెంట్ గా నిత్యవసర సరుకులు పంపిణీ సూచించారు. ఈ పర్యటనలో సి.పి.ఎం, పార్టీ మండల బృందం సభ్యులు పాల్గొన్నారు.

## మహేశ్వరం గడ్డపై సేవాదళ్ జెండా ఆవిష్కరణ

### టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చెల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సేవాదళ్ జెండా ఆవిష్కరణ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో సేవా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నరసింహారెడ్డి మరియు మహేశ్వరం నియోజకవర్గం పిసిసి సభ్యులు సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సేవాదళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమాకాంత్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి సేవాదళ్ మహేశ్వరం మండల్ అధ్యక్షులు చెంపంగి మల్లేష్ తోపాటు సుధాకర్ అశోక్ అంజయ్య కాకి ఈశ్వర్ రాజు నాయక్ గొల్లూరు రాజు సోషల్ మీడియా మహేశ్వరం ఎర్ర నవీన్ కుమార్ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్

### బిఎస్పి రాష్ట్ర అధ్యక్షునిగా ఇబ్రాం శేఖర్ టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో.. జర్నలిస్టులు.. వై యాదగిరి, మహేష్ గౌడ్, శుభాకాంక్షలు తెలియజేశారు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ కు చెందిన



ఇబ్రాం శేఖర్ ను టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో.. సీనియర్ జర్నలిస్టులు వై యాదగిరి మరియు మహేష్ గౌడ్, బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా... మహేశ్వరం నియోజకవర్గం నుంచి బాలాపూర్ మండల నివాసి శేఖర్ ని... మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# బస్సు ఢీకొని భార్య మృతి

### రక్తస్రావంలో విలవిల్లాడిన భర్త

### గాయపడిన బాధితుడిని స్వయంగా ఆసుపత్రికి చేర్పిన బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఒక క్షణం ఆలస్యం, ఒక వాహన నిర్లక్ష్యం, ఒక చిన్న కుటుంబాన్నే శోకసంద్రంలో ముంచింది. ఆదివారం సాయంత్రం రంగనాధపాలెం మండలం వి. వెంకటాయపాలెం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం భయంకర దృశ్యాలకు వేదిక అయింది. ఏన్కూర్ మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు తన భార్య లక్ష్మితో కలిసి టూవీలర్‌పై స్వగ్రామానికి బయల్దేరారు. అయితే వెనక నుంచి అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో కుటుంబం జీవితాలు క్షణాల్లో మారిపోయాయి. బస్సు టైరుకింద కొట్టుకుపోయిన లక్ష్మి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. రక్తపు మడుగు లో విలవిల్లాడుతూ పడిన వెంకటేశ్వర్లు, కళ్లముందే శ్వాస ఆపేసిన తన భార్యను చూసి వేదనతో కేకలు వేస్తూ కన్నీటి భరితంలో మునిగిపోయారు. ఆ దృశ్యం చూసిన ప్రత్యక్ష సాక్షులు సైతం క్షణం మాటరాలేక స్తబ్ధులయ్యారు. ఇదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న బీజేపీ





జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఘటనను గమనించారు. ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా వాహనం ఆపి గాయపడిన వెంకటేశ్వర్లను సాంత్వనపరచారు. వెంటనే పోలీసులకు సమాచారమిచ్చి, 108 అంబులెన్స్‌కు కాల్ చేసి, గాయపడిన బాధితుడిని తనే స్వయంగా ఆసుపత్రికి చేర్చారు. రక్తంతో తడిసిన ఆయనకు ప్రథమ చికిత్స అందేలా క్షణక్షణం పర్యవేక్షిస్తూ, ధైర్యం చెప్పడం మానవీయతకు నిదర్శనమైంది. ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని సేకరించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. "ఒకరి నిర్లక్ష్యం వల్ల అమాయక కుటుంబాలు ఎన్ని ప్రాణాలు కోల్పోవాలి?" అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షునిగా ఇబ్రాం శేఖర్



(మహేశ్వరం ఆగస్టు 31:):**(నేటి శుభోదయ):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ కు చెందిన ఇబ్రామ్ శేఖర్ ను బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి వరించింది దాదాపు 15 సంవత్సరాలుగా ఆయన బిఎస్పీలో అంకితభావంతో పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాలను బహుజనుల్లోకి తీసుకెళ్తూ గుర్తింపు పొందారు అంతకుముందు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలోనూ కీలకంగా పాల్గొన్నారు బి ఎస్ పి ప్రస్తా అధ్యక్షుడు ప్రభాకర్ ఇటీవల రాజీనామా చేయడంతో ఇబ్రామ్ శేఖర్ కు పార్టీ పగ్గాలు అప్పగిస్తున్నట్టు బి ఎస్ పి అధినేత్రి మాయవతి నిర్ణయం తీసుకున్నారు

## రాపర్తి నగర్ లో అన్నదానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాపర్తి నగర్ – 2 గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భారీ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 20 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా జరుగుతుంది. ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొదిల రవికుమార్, ప్రముఖ న్యాయవాది బండారుపల్లి గంగాధర్,తోటకూర శివయ్య , శెట్టి రంగారావు లతో కలిసి ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాళ్లూరి సోమయ్య, చిలకా కోటయ్య, కొక్కుల మాధవరావు, ఆకుతోట ఉపేందర్, నాంపల్లి శంకరయ్య, వెంకట నారాయణ, భావ్ సింగ్, నాగరాజు, దేవి శెట్టి వెంకటేశ్వర్లు, ఏటుకూరి కోటేశ్వరరావు, నూతక్కి నాగార్జున, మద్ది వెంకట్ రెడ్డి, భోగ పిచ్చయ్య, జివివిఎల్ నరసింహరావు, చౌడం నరసింహా రావు,మాటేటి రవి,టి జయప్రకాశ్,ఎరుకల శంకర్,సి హెచ్,విప్లవ్ ,శ్రీదేవి, సత్యావతి, ఉష, రజని, భార్గవి తదితరులు పాల్గొన్నారు.







# నంద్యాల మీదుగా తిరుపతికి వారాంతపు ఎక్స్ ప్రెస్ రైలు

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల రైల్వే స్టేషన్ మీదుగా తిరుపతి పుణ్య క్షేత్రంకు తెలంగాణ రాష్ట్రం చర్లపల్లి నుంచి తిరుపతి, మళ్ళీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి నుండి చర్లపల్లికి స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలు సెప్టెంబర్ 9 వ తేదీన ప్రారంభమౌతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆదివారం తెలిపారు. తన అభ్యర్థన మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రయాణికుల రద్దీ కారణంగా వారంతపు చర్లపల్లి బి తిరుపతిబి చర్లపల్లిస్పెషల్ ఎక్స్ప్రెస్ సెప్టెంబర్ నెలలో 9 వ తేదీ నుండి నవంబర్ 25 వ తేదీ వరకు రైలు నెంబర్ 07013 ప్రతి మంగళవారం చర్లపల్లి లో రాత్రి 9:10 గంటలకు బయలుదేరి నల్గొండ, పిడుగురాళ్ళ, మార్కాపురం, గిద్దలూరు మీదుగా నంద్యాలకు బుధవారం ఉదయం 5:30 గంటలకు వచ్చి, మళ్ళీ 5:35 గంటలకు తిరుపతికి కోవెలకుంట్ల మీదుగా వెళు తుందనీ, రైలు నెంబర్ 07014 తిరుపతిబి చర్లపల్లి మళ్ళీ తిరుపతిలో ప్రతి బుధవారం సాయంత్రం 4:40 గంటలకు బయలుదేరి నంద్యాలకు రాత్రి 10:25 గంటలకు చేరుకొని చర్లపల్లికి బయలదేరి గురువారం ఉదయం 8:00 గంటలకు చేరుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలలో మొత్తం 12 ట్రిప్పులు ఈ ప్రత్యేక వారాంతపు రైలు తిరుగుతాయని, ఈ స్పెషల్ ఎక్స్ ప్రెస్ లు ఏర్పాటు చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ లోని రైలు ప్రయాణికులు ఈ వారంతపు స్పెషల్ ఎక్స్ప్రెస్ లను ఉపయోగించాలనిఆమె కోరారు.

# తెలుగు భాషా దినోత్సవం సంబరాలలో తెలుగు తేజం పురస్కారము








(నేటి శుభోదయ): నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు చేతుల మీదుగా పురస్కారం అందుకున్న మాన్సింగ్ నాయక్ స్థానిక మండల కేంద్రమైన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కారంపూడి మెయిన్ లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ప్రముఖ బాలసాహితీవేత్త,కవి,రచయిత బి.మాన్ సింగ్ నాయక్ కు అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక ఛైర్మన్ డా.శ్రీ.కత్తిమండ ప్రతాప్ కుమార్ మరియు శాసన సభ్యులు డా.శ్రీ.చదలవాడ అరవింద్ బాబు గార్ల చేతులు మీదుగా నరసరావుపేట పట్టణంలోని భువన చంద్ర టౌన్ హాలు నందు ఆదివారం జరిగిన తెలుగు భాషాదినోత్సవ సంబరాలలో తెలుగు తేజం పురస్కారమును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాన్ సింగ్ నాయక్ ను పాఠశాల సిబ్బందితో పాటు మండల విద్యాశాఖాధికారులు మరియు సంఘ సభ్యులు,భాషాభిమానులు అభినందనలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం చేసుకోవాలి..

## గణేష్ నిమజ్జనానికి సహకారం అందించిన ఇంద్రగాంధీ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు సంకూరి జయప్రకాష్

నేటి శుభోదయప్రతినిధి : కాటేదాన్ శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం చేసుకోవాలని ఇంద్రగాంధీ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు సంకూరి జయప్రకాష్ సూచించారు.కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీ గణేష్ చౌరస్తా మండపానికి ఆదివారం కమిటీ సభ్యులకు రూ.10 వేలు చందా రాసి ఆర్థిక సహకారం అందజేశారు.ఈ సందర్భంగా సంకూరి జయప్రకాష్ మాట్లాడుతూ...వినాయక నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించాలన్నారు.ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ముందస్తు జాగ్రతలు తీసుకోవాలనారు.ఇతరులకు ఇబ్బందు లు కలగకుండా చూడాలని సూచించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్,ను స్ఫూర్తిగా తీసుకొని హిందువులలో ఐక్యమత్యం పెంపొందించడానికి గత పదేళ్లుగా గణేష్ మండపాలకు తన వంతు ఆర్థిక సహకారం అందిస్తూ వస్తున్నానని తెలిపారు. గణపతి నవరాత్రులను యువత భక్తిశ్రద్ధలతో నియమ,నిష్టలతో జరుపుకోవాలని విగ్రహ ప్రతిష్టాపన నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కాలనీ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన



దమ్మపేట ప్రతినిధి నేటి శుభోదయ: స్థానిక మండల కేంద్రంలో గల సంత బజార్ నందు బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ పంచమ రాత్రి మహోత్సవంలో భాగంగా ఆదివారం ఐదవ రోజు గణేష్ మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మండపమును కొన్ని నోట్లతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో బాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నాయుడు వీరస్వామి, సుబ్బారావు, వంగ శ్రీధర్, దొడ్డ సుబ్బారావు, కుమార్, సత్యనారాయణ, పసుమర్తి శ్రీధర్, ఫూల్ సింగ్,యార్లగడ్డ పోలారావు,గుర్రం నాగు, వలి పాషా , వినోద్,రాజా,రోహిత్, తోషన్, సుజిత్, భార్గవ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు



# బాసరనుండి “భద్రాచలం” టూ “పాపికొండలు!...




వి.ఆర్.పురం, ఆగస్టు 31(నేటి శుభోదయ ప్రతినిధి)బాసర నుండి భద్రాచలం టూ పాపికొండలు గోదావరి వీరవిహారం చేస్తుంది.ఈ గోదావరి వరద దెబ్బకు విలీన మండలాలు విలవిలాడుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు వలన మండలాలు కూనవరం, వీఆర్ పురం, చింతూరు, ప్రజలు చెట్టుకొకరు పుట్టకొకరు,గుట్టలమీద తలదాచుకున్నారు. చిప్పవీకట్లో బిక్కుబిక్కుమంటూ నెట్టుకొస్తున్నారు.నాడు మాట్లాడినవారు నేడునోరువిప్పే పరిస్థితిలేదు. నిర్వాసితుల పాపం చేశారో తెలియదుకానీ పట్టించుకున్న నాయకులే లేరు. పోలవరం ప్రాజెక్టుకోసంత్యాగం మేం చేశాం. కష్టాలు మేమే అనుభవిస్తున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఇంత వరకు క్లారిటీ లేదు. వరదలు పెరుగుతున్న నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంత పోలవరంనిర్వాసితులకు ఎన్ని కష్టాలో ఐదేళ్లు పాలించిన వైసీపీ ప్రభుత్వంలో అదే పరిస్థితి. కూటమి ప్రభుత్వం అదే పరిస్థితి. ఊర్లు ఊర్లు మునిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కనీసం భద్రాచలం టూర్లు ప్రభుత్వాలు రాష్ట్ర మంత్రి గారిరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కానీ విలీన మండలాలు ప్రజల బాగోగులు పట్టవట్లే ఉన్నాయని నిరుపేదలైన నిర్వాసితులు శాపనార్థాలు పెడుతున్నారు. ఏది ఏమైనా విలీన మండలాలు విలవిలాడుతున్నాయి.ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,ఐనా చొరవ తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.










# భారత కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి శంషాబాద్ ఎయిర్పోర్టులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్



రాజేంద్ర నగర్,ఆగస్టు 31(నేటి శుభోదయ): భారత కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ తెలిపారు.ఆదివారం భారత కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి హైదరాబాదుకు విచ్చేసిన ఆయనకు శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...న్యాయం సమానత్వం,ప్రజాస్వామ్యం కోసం నిలబడే ప్రగతిశీల న్యాయవేత మేము అతనితో దృఢంగా నిలబడతాము అన్నారు.మన రాజ్యాంగ,ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ఈ కీలకమైన పోరాటంలో అతను విజయం సాధించాలని కోరారు.కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,పార్లమెంట్ సభ్యులు మల్లు రవి,బలరాం నాయక్,సురేష్ షెట్కర్,ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేణుగోపాల్,ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫహీం,రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి,గౌరీ సతీష్,చందు యాదవ్,మహేష్, బాల్ రాజ్,శ్రీనాథ్,శివ తదితరులు పాల్గొన్నారు.



# గడపగడపకు భారతీయ జనతా పార్టీ పథకం

## గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండలంలోని పోమాలపల్లి,తొమ్మిది రేకుల,దేవునిగుడి తాండ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ చేసిన కార్యక్రమాలను, ప్రతి ఇంటికి కరపత్రాల పంపిణీ చేశారు.గ్రామాలలో నరేంద్ర మోడీ పేరు చెప్తేనే మహిళలు మరియు పేద కుటుంబ సభ్యులు నరేంద్ర మోడీ పై చాలా విశ్వాసంతో ఉండడం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి కచ్చితంగా కలిసి వచ్చే విషయమని తెలియజేస్తున్నారు.గ్రామీణ వికాసం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ప్రతి ఒక్క పథకం ప్రతి కుటుంబానికి చేరుతుందని భారతీయ జనతా పార్టీ నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి, మండల ఉపాధ్యక్షులు కంచుకోట నరసింహులు, ఎస్టి మోర్చా నాయకులు రాజు నాయక్ ,మండల కార్యవర్గ సభ్యులు జెట్టూరి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కుమారస్వామి గుప్తా,కృష్ణ యాదవ్ ,శ్రీనివాస్ గౌడ్, తొమ్మిదిరేకుల శక్తి కేంద్రం ఇన్చార్జ్ ఆకుల గోపాల్, బూత్ అధ్యక్షులు చాకలి మహేందర్, లాలమోని యాదగిరి, శ్రీరాములు నాయక్ ,మహేష్, శివ, రాజు, చింటూ, వంశీ, శివ,మరియు కార్యకర్తలు , మహిళలు పాల్గొన్నారు.

# సేవ చేయడానికి స్థాయి అవసరం లేదు

## అనిత, రవిలు దీనిని నిరూపించారు

## ఆర్టీసీ మెడికల్ సూపరింటెండెంట్ ఏ.వి.గిరిసిహారావు

## ఘనంగా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ 15 వ వార్షికోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: జీవితంలో ఎదో కొంత సాధించిన తర్వాత సేవా కార్యక్రమాలు చేయాలని చాలా మంది అనుకుంటారని, కానీ సేవ చేయడానికి సంపద, స్థాయి అవసరం లేదని అనిత, రవిచంద్ర నిరూపించారని కరీంనగర్ జోనల్ ఆర్టీసీ ఆసుపత్రి సూపరింటెండెంట్, సీనియర్ వైద్యాధికారి ఏ.వి.గిరిసింహరావు అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ 15వ వార్షికోత్సవ వేడుకలను ఖమ్మంలోని సంస్థ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన వైద్యాధికారి ఏ.వి.గిరిసింహారావు మాట్లాడుతూ 15 ఏళ్ళ క్రితం ఇదే ఇంటిలో అనిత, రవిచంద్ర కుటుంబంతో కలిసి డాక్టర్ రాజేష్ గార్గె, బాలకృష్ణ, డాక్టర్ రమేష్‌బాబు, తాను తలసేమియా చిన్నారులకు సేవ చేయడంపై చర్చించుకున్నామని అన్నారు. నాడు వేసిన చిన్న విత్తనం నేడు మహావృక్షం అయి వందలాది మంది చిన్నారులు ఈ వృక్షం కింద ఆశ్రయం పొందుతున్నారని అన్నారు. ఇంత మందికి సేవ చేయడంతో తెర చాటున కొంత మంది, తెర ముందు కొంతమంది సహకరిస్తున్నారని అన్నారు. 15 సంవత్సరాల పాటు నిర్విరామంగా చిన్నారులకు సేవా కార్యక్రమాలు చేస్తున్న కుటుంబం అందరికి ఆదర్శమని అన్నారు. వీరి సేవలు రెండు తెలుగు రాష్ట్రాల్లో మరింత విస్తరించాలని, సాయం అవసరమైన ప్రతి చిన్నారికి సేవ చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. 15 ఏళ్ళ క్రితం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటుతో వజ్ర సంకల్పం తీసుకున్నారని, ఆ సంకల్పంతోనే వందలాది మంది చిన్నారులు నిశ్చింతగా జీవిస్తున్నారని అన్నారు. పౌండర్ ప్రొద్దుటూరి అనిత మాట్లాడుతూ 15 ఏళ్ళల్లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ చేసిన సేవా కార్యక్రమాలు, దాతల సహకారం, అందుకున్న విజయాలను వివరించారు. అనంతరం చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, చిన్నారులకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుమాధవ్, డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ నరేష్, ప్రముఖ మహిళ వ్యాపారవెత్త రమాజ్యోతి, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, పి.ఉదయ్ భాస్కర్, కోశాధికారి పి.రవిచంద్ర, పి.వంశీకిరీటి తదితరులు పాల్గొన్నారు.







# ప్రజాపాలనలో ఇంటి వద్దకే సీఎంఆర్ఎఫ్ చెక్కులు

## పేదలందరికీ మంచి ఆరోగ్యం, ఆహారం, ఇందిరమ్మ ఇళ్లు: కేఎల్ఆర్

## ప్రజా సమస్యలు తెలుసుకుంటూనే విఘ్నేశ్వర దైవదర్శనం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో.. కేఎల్ఆర్ మాట్లాడుతూ... సేవకుడే నాయకుడు అన్న సిద్ధాంతాన్నిఆచరించి చూపే జనసేనాని కిచ్చెన్న... ఎంత బిజీగా ఉన్నా... పేద ప్రజలు తన వద్దకు వచ్చారంటే ముందుగా సమస్యలు తెలుసుకునే గుణం. మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథులను లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. సందర్భంగా సరూర్ నగర్ భగత్ సింగ్ నగర్ లో ఏకదంతుడికి పూజ చేసిన అనంతరం... మహేశ్వరి అనే మహిళకు సీఎంఆర్ఎఫ్ రూ.60వేల చెక్కును అందజేశారు. చెక్కుల కోసం కార్యాలయం చుట్టూ తిప్పించుకునే బిఆర్ఎస్ పాలన కంటే... ప్రజాపాలనలో ప్రజల వద్దకే సీఎం రిలీఫ్ చెక్కులు తీసుకొచ్చిన కేఎల్ఆర్ కు ధన్యవాదలు తెలిపారు భగత్ సింగ్ నగర్ వాసులు. అంతకు ముందు మహేశ్వరం పట్టణంలో ఇళ్లు లేవని గతంలో చెప్పిన పేద మహిళలు... కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కలిసి ఇందిరమ్మ ఇళ్లు వచ్చిన విషయాన్ని తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ఇంకా మంజూరు కాని వారికి త్వరలోనే ఇండ్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. గూడు (ఇందిరమ్మ ఇళ్లు), కడుపునిండా అన్నం (సన్నబియ్యం) పేదలకు అందించటమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్య లక్ష్యమన్నారు కేఎల్ఆర్.

# బండ్లగూడ వినాయక్ నగర్ లో వినాయక మండపం వద్ద అన్నదానం

## చిన్నారులు వివిధ ఆకృతుల్లో భరతనాట్య విన్యాసాలు.

## నిమజ్జనానికి వినాయక సాగర్ బయలుదేరిన విఘ్నేశ్వరుడు: రాముడు యాదవ్.





రాజేంద్ర నగర్,ఆగస్టు31(నేటి శుభోదయ): బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మూడో వార్డులోని మాధవి నగర్ కాలనీలో వినాయకుని పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి పూజా కార్యక్రమాన్ని మాదవినగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వి.రాముడు యాదవ్ దంపతులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాధవి నగర్ కాలనీ అధ్యక్షులు రాముడు యాదవ్ మాట్లాడుతూ..ఐదవ రోజు వినాయకుని పూజ మాధవి నగర్ లో ఉదయం10:00 నుంచి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.పూజా కార్యక్రమం అనంతరం కూచిపూడి నృత్యం నాట్య ప్రదర్శన అంగరంగ వైభవంగా జరిగాయని,మహిళలచే దాండియా కోలాటం ఉల్లాసంగా ఉత్సవ బరితంగా జరిగాయని అన్నారు.మాధవి నగర్ కాలనీ వినాయక మండపం దగ్గర అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని,మాధవి నగర్,బృందావన్ కాలనీ,న్యూ మాది నగర్ కాలనీ,పీజీ కాలనీ.ఇతర కాలనీవాసులందరూ భారీ ఎత్తున విచ్చేశారు.ఈ కార్యక్రమంలో మాధవి నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి బాలిశ్వర్ రెడ్డి,వీరన్న, శ్రీనివాస్, స్వామి దాస్,సురేష్ బాబు,మహేష్,శివారెడ్డి,దినేష్,శ్రీనివాస్ రెడ్డి,నరసింహ,జనార్ధన్ రెడ్డి,శ్యామ్ కుమార్,తిరుపతి స్వామి, సునీల్,గోపాలరావు, సత్యం, నారాయణరాజు, శ్రీనివాసరాజు, వెంకటేశ్వర్‌రెడ్డి,జయరాం,కుమ్మరి యాదయ్య, మల్లేష్,శేఖర్ గౌడ్,నరసింహ,మహేష్,స్వామి అయ్యప్ప,తదితరులు పాల్గొన్నారు.







# బస్తీ దావకణాలు అంగన్వాడి కేంద్రాలు లేక సతమతమవుతున్న పేద ప్రజలు

## సుల్తాన్ పూర్ గ్రామ సమస్యలు పరిష్కరించాలని నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని కోరిన గ్రామస్తులు

## సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా పోరాడుతాం - శ్రీరాములు అందెల



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కారం చేయాలని ఈరోజు గ్రామస్తులు అందరూ కలిసి బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీరాములు తో మాట్లాడుతూ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న సుల్తాన్ పూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేదని మహిళలందరూ కాలినడకన మల్లాపూర్ గ్రామానికి చేరుకుని బస్సు ఎక్కుతున్నామని తెలిపారు. సరైన బస్తీ దవఖానాలు, అంగన్వాడి కేంద్రాలు లేక సతమతం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇట్టి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా ప్రభుత్వంతో పోరాడుతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్, బిజెపి సీనియర్ నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, కార్యదర్శులు చైతన్య ప్రవీణ్ గౌడ్, బీజేవైఎం నాయకులు వరికుప్పల కిరణ్ రాజ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు పాలేపోగు. జోసఫ్ ను పరామర్శించిన


## పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు అల్లయ్య ఇతర వైసీపీ నాయకులు



నేటి శుభోదయ 31 ఆగస్టు పల్నాడు జిల్లా కారంపూడి: కారంపూడి మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి పాలేపోగు. జోసఫ్ బాత్రూంలో కాలు జారీ పడి కాలుకి గాయాలు అవ్వడంతో జోసఫ్ కాలుకు గాయం అయింది. ఈ నేపథ్యంలో వైసీపీ పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్, కారంపూడి పట్టణ అధ్యక్షులు బొమ్మిన. అల్లయ్య, ఎస్టీ విభాగం రాష్ట్ర నాయకులు జాన్ పాల్ నాయక్, బీసీ విభాగం రాష్ట్ర నాయకులు బొంకూరి. నాగేశ్వరరావు, జిల్లా యువజన విభాగం నాయకులు కొమెర. అంకారావు, చింతపల్లిలోని జోసఫ్ ఇంటికి చేరుకొని ఆయనను పరామర్శించారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలని ఈ సందర్భంగా ఆయనకు సూచించి మనోధైర్యాన్ని కల్పించారు.


# అటు నుంచి ఇటు


## రాజేశ్వరపురం గ్రామంలో 40 బీఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ లోకి చేరిక



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో ఆదివారం రాజకీయ వాతావరణం మారింది. గ్రామానికి చెందిన 40 బీఆర్ఎస్ కుటుంబాలు ఆ పార్టీకి వీడ్కోలు పలికి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ చేరికలు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో, గ్రామ కాంగ్రెస్ నాయకుడు ఎర్రబోయిన నర్సయ్య ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి ప్రజల కోసం రాత్రింబగళ్లు కష్టపడుతున్నారని తెలిపారు. పేదల కష్టాలు తీర్చడంలో, రైతుల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గానికి ఆయన చేస్తున్న అభివృద్ధి, సేవలే ఈ రోజు గ్రామ ప్రజలను కాంగ్రెస్ వైపు నడిపించాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో చేరిన ప్రతి కుటుంబానికి పూర్తి గౌరవం, తగిన ప్రాధాన్యం లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, నంబూరి రామారావు, పూర్ణ, వజ్జా శ్రీను, రమేష్, వీరయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీరాములు అందెల





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు కాలనీలలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసినటువంటి విఘ్నేశ్వరుడి మండపాలను రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సందర్శించి బొజ్జ గణపయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తుక్కుగూడ మున్సిపాలిటీలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి, ముఖేష్ ముదిరాజ్, రామిడి వీరకర్ణ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నియోజకవర్గ అధ్యక్షులు కీసర గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు కోడూరు సోమేశ్వర్, విశ్వహిందూ పరిషత్ నాయకులు కళ్లెం రాజేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, చిల్లంపల్లి రాజశేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శివారెడ్డి, విక్కీ సాగర్, బీజేవైఎం నాయకులు ప్రదీప్, మనీష్ ముదిరాజ్, జెడి పవన్, సతీష్ నంద, రాంబాబు గౌడ్, కుమార్ చారి, జంగా చారి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి దివ్యంగుడికి పింఛన్ అందజేస్తాం

### గోళ్ళ సురేష్ యాదవ్



నేటి శుభోదయ 31 ఆగస్టు పల్నాడు జిల్లా కారంపూడి: అర్హులైన ప్రతి దివ్యంగుడికి సెప్టెంబర్ 1న పింఛన్లు పంపిణీ కూటమి ప్రభుత్వం చేసి తీరుతుందని మండల అధ్యక్షులు గోళ్ళ. సురేష్ యాదవ్ అన్నారు. కారంపూడి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో ఆదివారం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి దివ్యాంగుడికి కచ్చితంగా పింఛన్లు అందజేసే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపడుతుందని తెలియజేశారు. దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందంటూ వారు భరోసా కల్పించారు. అర్హులైన ఏ ఒక్క దివ్యాంగుడి పింఛన్ తొలగించలేదు అంటూ ఆయన తెలియజేశారు. వైసిపి పార్టీ చేసే ప్రచారాలు, అపోహలను ఎవరు నమ్మొద్దు అంటూ అయన అన్నారు. అలాగే అర్హులైన దివ్యాంగుడి కి కొత్త పింఛన్లు కూడా కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## కలెక్టర్ పి. అరుణ్ బాబు తో కలిసి ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు



నేటి శుభోదయ 31 పల్నాడు జిల్లా నరసరావుపేట : నరసరావుపేట పట్టణంలోని మల్లమ్మ సెంటర్ లో శ్రీనివాస తిరుమల ఫర్టిలైజర్స్ షాపు నందు కలెక్టర్ మరియు ఎస్పీ స్వయంగా వెళ్లి తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్,బిల్ బుక్స్, ఇన్వాయిస్ లు పరిశీలించడమైనది. యూరియా భౌతిక నిల్వలు వ్యత్యాసం ఉన్నందున 108 బస్తాలకు అమ్మకాలను నిలుపుదల చేయడమైనది. ఎరువుల డీలర్ వద్ద వారు అమ్మకం జరిపిన రైతుల యొక్క అడ్రస్, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని, ఎరువులను అధిక ధరలకు విక్రయించిన,ఇతర రాష్ట్రాలకు అమ్మకం జరిపిన సంబంధిత డీలర్ పై ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకొనడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు,పల్నాడు జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు తో పాటు నరసరావు పేట ఆర్డీవో కె.మధులత , నరసరావు పేట ఎమ్మార్వో కె.గోపాల్ రావు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెం పాల్గొన్నారు

## వైరా నృత్యకళాభారతి 2025 సేవా పురస్కారాలు

### పలువురు అభినందనలు



వైరా, నేటి శుభోదయ ::: భద్రాద్రి సాంస్కృతిక వారధి వారి ఆధ్వర్యంలో ఆగష్టు 28న కృష్ణం వందే జగద్గురుమ్ 2025 నృత్యోత్సవాలు రవీంద్ర భారతి కళాఆడిటోరియంహైదరాబాద్‌నందు నిర్వహించారు. వివిధ నాట్యకళారూపాలలో పాల్గొనుటకు నృత్యక ప్రత్యేకమరియు ఖమ్మం కు ప్రత్యేకఆహ్వానము లభించింది.తెలంగాణ రాష్ట్ర నలుమూలలనుండి వివిధ కళారూపాలు ప్రదర్శించారు. ఖమ్మం కు చెందిన 12 మంది తో పాటు వైరా నుండి 8 మంది బాల బాలికలు జి రక్షిత్,ఉపన్య,అధ్యచేతన శ్రీ, హారిక, బి, పల్లవి. 'మయూఖ గోపిక, లు పాల్గొన్నారు. "శ్రీహరి వాసము, జతిశ్వరం ముద్దుగారే యశోద నృత్య రూపు కాలు ప్రత్యేక ఆకర్ణణగా నిలిచాయి ప్రత్యేక ప్రశంసా పత్రాలు, ప్రోత్సా హక 'ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. వైరా కల్చరల్ స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ప్రోత్సాహముతో పలు నాట్యాలలో శిక్షణనిచ్చిన గురువులునృత్యశ్రీపి.మహేష్,పి.వి.నటరాజ్ ప్రముఖ





కళాకారులు తలిదండ్రులుఅభినందించారు. తెలంగాణ సాంస్కృతిక విభాగం కోకన్వీనర్ సిహెచ్ కొండలరావు విశిష్ట నాట్య కళ సేవా పురస్కారాలను 2025 సంవత్సరము గాను అందజేసి వారి చేతుల మీదుగా సన్మానించారు సేవ పురస్కార్ అవార్డులు



రావడం పట్ల వైరా స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా కృష్ణార్జున రావు ఉపాధ్యక్షులు నూతి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు సహాయ కార్యదర్శి వరదరాజు దాసరాజు కుటుంబరావు ట్రెజరర్ షేక్ పాషా అసోసియేషన్ ముఖ్య సలహాదారులు నూతి వెంకటస్వామి షేక్ సోందు సాహెబ్ డివిఎస్ నారాయణ బీరెల్లి సత్యం చెరుకుపల్లి వెంకటేశ్వరరావు నాగబత్తిని భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైరా మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం చైర్మన్ గా వేముల శివకృష్ణ



వైరా, నేటి శుభోదయ ::: వైరానియోజకవర్గ కేంద్రమైన వైరాలోని స్థానిక హనుమాన్ బజార్లో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం చైర్మన్గా వైరా కు చెందిన వేముల శివకృష్ణను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు అదేవిధంగా తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన పలువురికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏడుకొండలు వేముల బాలయ్య త్వరగా ఆంజనేయులు హనుమాన్ బజార్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

### ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంతింటి కల నెరవేరుతుంది

### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఇందిరమ్మ ఇళ్ల ను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సూచించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తో కలిసి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల ను పరిశీలించారు. లబ్ధిదారులను కలిసి ముచ్చటించారు. ఇంటి మంజూరు పట్ల తమ అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు. గత పదేళ్లలో ఒక్క ఇంటిని కూడ నిర్మించలేని బీఆర్ఎస్ అసమర్థ ప్రభుత్వం...జీర్ణించుకోలేకపోతుందని ఆరోపించారు.. అర్హులైన ప్రతీ పేదోడి కి ఇందిరమ్మ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు . రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం బీసీ బిల్లు పెడతామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం అర్డినెన్స్ ద్వారా బీసీ బిల్లు తీసుకొచ్చినప్పటికీ బీజేపీ సహకరించట లేదని అన్నారు. గతంలో ఉన్న కొన్ని చట్టాలను సవరణ చేసి బీసీలకు 42 శాతం బీసీ బిల్లు ను అసెంబ్లీ లో అమోదించటం హర్షణీయం అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నాయకులు బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, యడవల్లి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, అనంతు నాగేంద్రబాబు, రాయపూడి రోహిత్, బోయిననాగమణి,గోపి,గొలుసుపవన్,జెర్రిపోతుల బాబి,గడిపల్లి నవీన్, సైదా, లాలు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడనా అన్నదానాలు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండలం లోని వివిధ గ్రామాల్లో గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. అదివారం నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో కమిటి ప్రతినిధులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నేలకొండపల్లి లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మార్కెట్ కమిటి చైర్మర్ వెన్నపూసల సీతారాములు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని, కార్రబచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్, బోయిన వేణు తదితరులు మండపంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోహిత్, సాయినవీన్, బాబి, సత్యనారాయణ, గొలుసు పవన్, విశాల్, మనోజ్, తాతా అఖిల్ తదితరులు పాల్గొన్నారు. సింగారెడ్డిపాలెం లో వివిధ రకాల నైవైద్యాలను సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు మండపాలను దర్శించిన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరంఆగష్టు 31:) : మహేశ్వరం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న శ్రీ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పలు మండపాలను దర్శించి, భక్తులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అదేవిధంగా దాసరి నారాయణ కాలనీలో గంగమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి తిరుమల హిల్స్,శేషాద్రి నగర్ కాలనీ,శ్రీ హిల్స్ కాలనీ,తిరుమల కాలనీ,గౌతమి నగర్ కాలనీ,బడంగ్పేట్‌లోని శిరిడీ ఎంక్లేవ్ వెల్ఫేర్ కాలనీ మండపాలలో భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్,మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ పాండు గౌడ్,గోవర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కవిత బాల్ రెడ్డి,ముద్ద పవన్,సంతోష్,శేఖర్ రెడ్డి,మురళీధర్,సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిస్టు హృదయాలలో నిలిచిన మేధావి సీతారాం ఏచూరి

### బోనకల్ స్టడీ సర్కిల్లో పాల్గొనే పాఠం బోధించిన పున్నం



రాథోడ్, బోనకల్, నేటి శు భోదయ, ఆగస్ట్ 31 :: బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు ఆదివారం కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన స్టడీ సర్కిల్లో పార్టీ ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు సీతారాం ఏచూరి సంస్మరణం మరియు గణపతి నవరాత్రి ఉత్సవాల సంబంధించిన పాఠాన్ని బోధించారు. భారత దేశంలోని ప్రతి కమ్యూనిస్టు హృదయాలలో నిలిచిన మేధావి, తత్వవేత్త, ఉద్యమాల కెరటం, కమ్యూనిస్టు సమాజాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి దిక్సూచి లాంటివాడు సీతారాం ఏచూరి అని ఆయన మన నుంచి భౌతికంగా దూరమైన ఆయన ఆశయాలు ప్రతి కమ్యూనిస్టుకి మార్గదర్శకాలని, జాతీయ కార్యదర్శిగా ఉంటూ సెప్టెంబర్ 12 2024న మరణించారని ఏచూరి గారు చేసిన ఉద్యమాల గురించి వివరించారు. గణపతి బప్పా మోరియా అనే పేరు గణపతికి ఎలా వచ్చిందో తెలియజేశారు. ఈ స్టడీ సర్కిల్లో పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, జిల్లా రాజకీయ విద్య విభాగం నాయకులు పల్లా కొండలరావు,మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సునీత, గుగులోతు నరేష్, కూచిపూడి మురళి, పిల్లలమర్రి వెంకట అప్పారావు పార్టీ నాయకులు చలమల హరికిషన్ రావు, బొప్పాల రమేష్, బూర్గుల అప్పచారి, గండు సైదులు, చేపూరి వెంకటేశ్వర్లు, బోయినపల్లి వీరబాబు, బోయినపల్లి పున్నయ్య, కుక్కల కోటేశ్వరరావు, ఎస్.కె షీలార్, ఉప్పర శ్రీను, ఏసుపోగు బాబు, పెద్దప్రోలు కోటేశ్వరరావు, పెద్ద రామారావు, బిల్లా విశ్వనాథం, కోటపర్తి నాగేశ్వరరావు, చెరుకుపల్లి బాబు, వై కృష్ణ హాజరయ్యారు.



## స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతి పూజ





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పట్టణంలోని బ్యాంకు కాలనీ నందు 55వ డివిజన్ కార్పొరేటర్ మోతరపు శ్రావణి సుధాకర్ ఆధ్వర్యంలోని సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం 'స్మార్ట్ కిడ్జ్ పాఠశాల' ఆధ్వర్యంలో "సరస్వతి పూజ" కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించటం జరిగింది. ఈ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్మార్ట్ కిడ్జ్ కరెస్పాండంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పాల్గొన్నారు. 200 చిన్నారులకి సరస్వతి పూజ సామగ్రి,పుస్తకాలు,పెన్నులు,సరస్వతి దేవి ప్రతిమ అందించారు.. చిన్నారులందరికీ సరస్వతి దేవి అనుగ్రహం ఉండాలని ప్రార్థించారు.. ఈ కార్యక్రమంలో మోతరపు సుధాకర్,భాస్కర్ రావు,వేగినాటి మధు,నవీన్,ప్రసాద్,నరేష్ తదితర ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పూజలో పాల్గొన్నారు.



## గణనాధులను దర్శించుకున్న పారిజాత నర్సింహారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని అల్మాస్ గూడ 4, 5వ డివిజన్, 24, 26వ డివిజన్ కి చెందిన పలు కాలనిలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి గణనాథుని దర్శించుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మహేశ్వరం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏఐసీసీ విచార్ విభాగ్ లో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఇందిరమ్మ కమిటి సభ్యుల, నాయకులు, కాలని కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## మందు బాబులపై కేసు నమోదు

### మీడియా కు వివరాలు వెల్లడించిన సత్తెనపల్లి – డి ఎస్ పి



నేటి శుభోదయ 31 ఆగస్టు పల్నాడు జిల్లా బెల్లంకొండ : పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలంలోని అడ్డరోడు వద్ద మధ్యహ్నం సమయంలో మద్యం మత్తులో తాగి వీరగం సృష్టించిన వారి పై పోలీసులు అదుపులోకి తీసుకున్నారు కొండమోడు నుండి క్రోసూరు వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కి బెల్లంకొండ గ్రామని దిగాలి అని ఇద్దరు టికెట్టు తీసుకున్నారు బెల్లంకొండ అడ్డరోడు సమీపంలో బస్సు ఆపాలి అని డ్రైవర్ పై కండక్టర్ పై అసబ్య పదజాలంతో తిడుతూ భౌతిక దాడికి పాల్పడ్డారు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు వీరిని అదుపులోకి తీసుకుని బెల్లంకొండ పోలీసు విచారించగా ఫుల్లు తప్పతాగి మద్యం మత్తులో గొడవకు దిగి చేసినట్లుగా మీడియా వివరించారు..

## రాహుల్ గాంధీ వాక్యాలను తీవ్రంగా నిరసిస్తూ దిష్టి బొమ్మ దహనం చేసెందుకు ప్రయత్నిస్తే హౌసేస్ట్ చేయడం దుర్మార్గం:కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్ర నగర్,ఆగస్టు31(నేటి శుభోదయ): దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా రాహుల్ గాంధీ వాక్యాలను తీవ్రంగా నిరసిస్తూ దిష్టి బొమ్మ దహనం చేసే కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిని ముందస్తు హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీహార్ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ,కాంగ్రెస్ నాయకులు దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లిని వినలేని లేనటువంటి అసభ్య పదజాలంతో దూషించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఇది కేవలం ప్రధానమంత్రిని అవమానించడం మాత్రమే కాదు,భారతదేశం మాతృమూర్తుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న అసభ్య దృక్పథాన్ని స్పష్టంగా చూపిస్తుంది.రాహుల్ గాంధీ వెంటనే తన వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన తీవ్రంగ ఖండిస్తూ డిమాండ్ చేశారు.

## టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యాలయ వినాయక నిమజ్జనంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 31:): తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టిఎస్ఎస్ఓ) రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విగ్రహ నిమజ్జనం శుభకార్యమై పర్యావరణ హితంగా జరిగి,శాంతి, సౌభాగ్యం,సకల సాఫల్యాలు కలగాలని,అలాగే తెలంగాణలో విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మనాజీపేట్ రమేష్ గౌడ్,లక్ష్మణ్,పోలీస్ సిబ్బంది మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సయ్యద్ జావిద్ పాషా కు డాక్టరేట్ ప్రధానం



మంథని (ముత్తారం), ఆగష్టు–31, నేటిశు భోదయ : పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ ముత్తారం మండలం లోని అడవిశ్రీరాంపూర్ కు చెందిన సయ్యద్ జావిద్ పాషా చేస్తున్న సామాజిక సేవను గుర్తించిన ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ఫూర్తి అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ యాక్టర్ డాక్టర్ ఘర్షణ శ్రీనివాస్ ఫిలిం ప్రొడ్యూసర్ అండ్ యాక్టర్ వందే భారత్ సేవ్ ఇండియా మూవీ డైరెక్టర్ డాక్టర్ మల్లం రమేష్ గూడూరి చెన్నారెడ్డి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా నేషనల్ అడ్వైజర్ మరియు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ నేషనల్ జనరల్ సెక్రెటరీ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి మరియు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో కోఆర్డినేటర్ డాక్టర్ ఆకుల మంజుల మరియు ముఖ్య అతిథుల చేతుల మీదుగా సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీ నాంపల్లిలో 2025, ఆగష్టు –30 నా గౌరవ డాక్టరేట్ ను సయ్యద్ జావిద్ పాషాకు అందజేశారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## మాడిశెట్టి మహేష్ కు డాక్టరేట్ ప్రధానం



మంథని, ఆగష్టు -31 (నేటిశుభోదయ): పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మాడిశెట్టి మహేష్ చేస్తున్న సామాజిక సేవను గుర్తించిన ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చస్ఫూర్తి అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ యాక్టర్ డాక్టర్ ఘర్షణ శ్రీనివాస్ ఫిలిం ప్రొడ్యూసర్ అండ్ యాక్టర్ వందే భారత్ సేవ్ ఇండియా మూవీ డైరెక్టర్ డాక్టర్ మల్లం రమేష్ గూడూరి చెన్నారెడ్డి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా నేషనల్ అడ్వైజర్ మరియు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ నేషనల్ జనరల్ సెక్రెటరీ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి మరియు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో కోఆర్డినేటర్ డాక్టర్ ఆకుల మంజుల మరియు ముఖ్య అతిధుల చేతుల మీదుగా సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీ నాంపల్లి లో ఆగష్టు 30 2025 నా గౌరవ డాక్టరేట్ మాడిశెట్టి మహేష్ కు అందజేశారు. మహేష్ చదువుకుంటున్న సమయంలోనే సమాజా సేవ చేయాలని గొప్ప ఆలోచనతో ముందుకు సాగినారు యూనివర్సిటీ స్థాయిలో మహేష్ చేస్తున్న సామాజిక సేవను గుర్తించి యూనివర్సిటీ వారు ఉత్తమ సోషల్ వర్క్ అవార్డును అందజేశారు. అంతేకాకుండా అనాధ పిల్లలను ఆదరిస్తారు వృద్ధులను చేరదీస్తూ హైదరాబాద్ హైటెక్ సిటీలో ఎంతోమంది నిరుద్యోగులకు ఎస్ ఏం ఫోర్స్ ద్వారా ఉద్యోగాన్ని కల్పిస్తూ సమాజంలో బీదవారికి సహాయ సహకారాలు అందిస్తూ.. తమ సేవే సామాజిక సేవ అని గుర్తించి ముందుకు సాగిపోతున్నారు.

## మహా అన్న ప్రసాదం అభినందనీయం

### నగర మేయర్ పూనుకొల్లు నీరజ

### రాపర్తి నగర్ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం

### 12 ఏళ్లుగా మట్టి గణపతి కి పూజలు

### నేతృత్వ వహిస్తున్న డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రతి ఏటా ఘనంగా జరిగే గణేష్ ఉత్సవాలు ఈసారి కూడా భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ రమణ గుట్ట రోడ్డులో ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ నీరజ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ నీరజ మాట్లాడుతూ అన్నదానం చేయడం ద్వారా ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడమే కాకుండా, గణపతి ఆశీస్సులు పొందుతామని మన ప్రగాఢ విశ్వాసమని తెలిపారు. అన్నదానం చేస్తే మనసుకు ఎంతో సంతృప్తి కలుగుతుందని, భక్తులు ఉత్సాహంగా వచ్చి అన్న ప్రసాదం స్వీకరించడం సంతోషాన్ని కలగజేస్తుందన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు భక్తి, సేవా





కార్యక్రమాలను ప్రతిబింబిస్తాయన్నారు. అన్ని వర్గాల ప్రజల మధ్య ఐక్యతను, మానవత్వాన్ని పెంచుతాయని తెలిపారు. భక్తులందరూ కార్యక్రమాలలో పాలుపంచుకొని లంబోదారుని అనుగ్రహానికి పాత్రులు అవటం ఆనందంగా ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఇక్కడ 12 ఏళ్లుగా మట్టి విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇందుకు చొరవ చూపుతున్న డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ను మేయర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, సాంబశివరావు, హుస్సేన్ డివిజన్ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐమాక్స్ లైట్స్ తో వెలుగు నింపిన కాంగ్రెస్ నాయకులు

### వెల్జాల్ గ్రామంలో ఐమాక్స్ లైట్ లు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



నేటిశుభోదయ/తలకొండపల్లి : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఎం పి నిధులు మూడు లక్షల రూపాయలతో రెండు ఐమాక్స్ లైట్లు 1)భవాని మాతా ఆలయం దగ్గర 2) బి.సి కాలని లో స్థానిక నాయకుల తో కలిసి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యటా నరసింహ ముదిరాజ్,కాసు శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తలకొండపల్లి మండల్ అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి అమంగల్ బ్లాక్ అధ్యక్షుడు యాట నరసింహ జిల్లా కార్యదర్శి భగవాన్ రెడ్డి సీనియర్ నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి సింగల్ విండో వైస్ చైర్మన్ కూన రవికుమార్ మాజీ ఎంపీటీసీ లు జి .శ్రీనివాసమూర్తి ఎం,అంబాజీ జోగు రమేష్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్.బోయ నర్సింలు మైనార్టీ అధ్యక్షులు ఎండి,ఆరిఫ్ సీనియర్ నాయకులు అంజయ్య గౌడ్ అశోక్ గుప్త,ఏ.వెంకట్ రెడ్డి డేవిడ్, రేన్ రెడ్డి,యూసుఫ్, హరి మోహన్ రెడ్డి,శేఖర్, వద్దే రాజు, ప్రవీణ్ రెడ్డి సి.లింగం యాదవ్,పి .విష్ణు,సిహెచ్ లక్ష్మణ్,రవీందర్ రెడ్డి, వెంకట్, రవి, పి. చెన్నయ్య, సి .కృష్ణ యాదవ్, కె విష్ణు తదితరులు పాల్గొనడం జరిగింది.



## విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సేవా సంస్థ మణికొండ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం:అందే లక్ష్మణరావు




రాజేంద్ర నగర్,ఆగస్టు31(నేటి శుభోదయ):విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సేవా సంస్థ మణికొండ ఆధ్వర్యంలో మర్రిచెట్టు కూడలి సమీపాన గల మున్సిపల్ కమ్యూనిటీ హాలులో ఆదివారం మెడ్కేర్ డయాగ్నొస్టిక్ ఓ.యు కాలనీ సహకారంతో మేఘా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.అందులో భాగంగా హైదరాబాద్ నగరంలో ప్రఖ్యాతి గాంచిన వైద్యులు గైనకాలజిస్ట్ డాక్టర్ జయశ్రీ రెడ్డి,కార్డియాలిస్ట్ డాక్టర్ శ్రీరాములు కడియాల,ఆర్తోపడిక్ డాక్టర్లు రవి తేజ,రవీష్ అజ్మీరా,న్యూరో డాక్టర్ శ్యామ్ కె జైస్వాల్,ఆంకాలజిస్ట్ డాక్టర్ నిషీత్ వడ్డెబోయిన,జనరల్ ఫిజియన్ డాక్టర్లు పి.పి






రమ్యా,డాక్టర్ వీ.కృష్ణయ్యజీ,ఫ్యామిలీ ఫిజియన్ డాక్టర్ నరసింహ రావు,డెంటల్ డాక్టర్ శ్రీకాంత్,సైకాలజిస్ట్ వినీల అన్నే,ఆక్యుపంక్చర్ డాక్టర్ మనోహర్ ల పర్యవేక్షణలో కనివిని ఎరుగని రీతిలో ఇట్టి సదవకాశాన్ని దాదాపు వెయ్యికి పైగా ప్రజానీకం సద్వినియోగ పరచు కోవడం జరిగిందన్నారు.కార్యక్రమంలో డాక్టర్ల సలహా మేరకు ఉచిత మందులతో పాటు,సంబంధిత ఫైబ్రో స్కాన్,బాడీ మాస్ ఇండెక్స్, డయాబెటిక్ న్యూరో పతి,లిపిడ్ ప్రొఫైల్,టు.డి.ఎకో,ఈ.సి.జీ,హెచ్.బి.ఏ.1.సి,విటమిన్ డి,చెక్కర రక్త పరీక్ష, రక్త పోటు పరీక్షలు ఆదిగా ఉచిత సేవలను అందజేస్తూ,మేఘా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినదని వి.ఆర్.4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలియ చేశారు.



# సాంకేతిక ప్రతిభకు వేదికగా ప్రియదర్శిని హ్యాకథాన్

## ప్రియదర్శిని మహిళల కళాశాలలో ముగిసిన 24 గంటల హాకథాన్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల కళాశాలలో 24 గంటల హాకథాన్ ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థినులలో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ హాకథాన్ వేదికగా నిలిచింది.ఈ కార్యక్రమంలో మొత్తం 120 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ కళాశాలలో జరుగుతున్న 24 గంటల హాకథాన్ ఒక సాధారణ పోటీ మాత్రమే కాదు, భవిష్యత్ సాంకేతిక దిశలో విద్యార్థినులకు మార్గదర్శకమైన ఒక




అద్భుతమైన అనుభవం. ఈ తరహా వేదికలు విద్యార్థినులలోని సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, సమస్య పరిష్కార నైపుణ్యాలను వెలికి తీసేందుకు దోహదపడతాయని , ఈ రోజు ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు సమాధానం టెక్నాలజీ ద్వారానే సాధ్యమవుతుందని, హెల్త్, ఎడ్యుకేషన్, వ్యవసాయం, పరిశ్రమ, పర్యావరణం - ప్రతి రంగంలోనూ కొత్త పరిష్కారాలు కావాలి, అలాంటి సరికొత్త ఆలోచనలను వెలికితీయడమే హాకథాన్ యొక్క లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆర్ ఉపేందర్ రావు, డైరెక్టర్ ఎక్యుజైర్ టెక్నాలజీస్, గుంటూరు మాట్లాడుతూ నేటి పోటీ ప్రాధాన్యత గల యుగంలో విద్యార్థులు పుస్తకాల పరిధిలోనే కాకుండా, ప్రాక్టికల్ గా సమస్యలను పరిష్కరించే సామర్థ్యం కలిగి ఉండాలని, హ్యాకథాన్‌లాంటి వేదికలు వారికి సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా బృందపాటు, నాయకత్వం, సమయ నిర్వహణ, సమస్య పరిష్కార నైపుణ్యాలను కూడా నేర్పుతాయని, ఇవే నైపుణ్యాలు భవిష్యత్తు కెరీర్ అభివృద్ధికి బలమైన పునాది అవుతాయని, ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహించిన కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందనీయులని, విద్యార్థినులు ఇలాగే ప్రోత్సాహం పొంది మరిన్ని ఆవిష్కరణలతో సమాజ అభివృద్ధికి, దేశ ప్రగతికి తోడ్పడాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ 24 గంటల హ్యాకథాన్ విజయవంతంగా నిర్వహించడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకత, ఆవిష్కరణ, బృందపాటు, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తాయని, విద్యార్థులకు పాఠ్యాంశాలకతీతంగా వాస్తవ అనుభవం కల్పించడానికి సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అలాగే, విద్యార్థులను సాంకేతిక ప్రతిభా సాధన వైపు ప్రోత్సహించిన చైర్మన్ కి, అకాడమిక్ డైరెక్టర్ కి, అధ్యాపక బృందానికి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా, ఈ హ్యాకథాన్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని అభినందిస్తూ, వారి భవిష్యత్ విజయాల కోసం శుభాకాంక్షలు తెలిపారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ 24 గంటల హ్యాకథాన్ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆచరణలోకి తేవడానికి, కొత్త ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడానికి అద్భుతమైన వేదికగా నిలిచిందని అన్నారు. ఇటువంటి పోటీలు విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి,ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలు పెంపొందించడం లో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అయేషా మస్రత్, అమీనా తబస్సుము, సాద్విక, నాలుగో సంవత్సరం సిఎస్ఎఐడీ రిధా, నబా, గాయత్రి , మూడవ సంవత్సరం సి ఎస్ ఎం ఎ ఐ డి ఈ సి ఈ, శ్రీ పూజిత, సమీరా,శ్రీనాగఫణిత,రెండవసంవత్సరం ఏఐడీ లకు బహుమతులను ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు జట్లు ఏర్పరచుకుని 24 గంటలపాటు వివిధ విభాగాలలో వినూత్న ప్రాజెక్టులను రూపుదిద్దారు. చివరగా ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు ప్రదానం చేయబడ్డాయి. ఈ హాకథాన్ విద్యార్థినులలో టీమ్ స్పిరిట్, సమస్యల పరిష్కార నైపుణ్యం, సృజనాత్మక ఆలోచనలకు వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# వ్యక్తి ప్రాణం తీసిన 11 గుంటల భూమి

### మరో మహిళ పరిస్థితి విషయం

### గొడ్డలీతో నరికి చంపిన దయాధులు

### అడ్డు వచ్చిన వారినీ వదలని వైనం

### ఇరువర్గాలకు తీవ్ర గాయాలు

### గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు

### దండుమైలారంలో కొనసాగుతున్న పోలీస్ పికెటింగ్



ఇబ్రహంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగష్టు 31: దండుమైలారంలో దారుణ హత్య చోటు చేసుకుంది. 11 గంటల భూమి ఒక వ్యక్తి ప్రాణం తీసింది. మరో మహిళ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. పలువురికి గొడ్డలి గాయాలతో ఆసుపత్రులు పాలయ్యారు. దాంతో దండుమైలారంలో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఇరు వర్గాల ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



చేసుకున్నారు. దాంతో గ్రామంలో ఉద్రిత పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. మరోవైపు హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, వారికి ప్రోత్సహించిన వారిపై సైతం హత్య కేసు నమోదు చేయాలని గ్రామస్తులు మూకుమ్మడిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. దండుమైలారం గ్రామానికి చెందిన గుడేటి జంగయ్య అనే వ్యక్తికి సర్వేనెంబర్ 156, 158, 159లో 18 ఎకరాల 12 భూమి కలదు. ఈయనకు గుడేటి నరసింహ, గుడేటి మల్లయ్య, గుడేటి యాదయ్య, గుడేటి జంగయ్య అనే నలుగురు కొడుకులున్నారు. ఒక్కో భాగానికి నాలుగు ఎకరాల 23 గుంటల భూమి రావాల్సి ఉంది. గుడేటి మల్లయ్య, గుడేటి జంగయ్య అనే కొడుకులకు 11 గంటల భూమి తక్కువగా వచ్చింది. గుడేటి నరసింహ, గుడేటి యాదయ్య అనే ఇద్దరు కొడుకులకు అదనంగా 11 గుంటల భూమి ఉంది. ఈ విషయమై గత రెండు, మూడు సంవత్సరాలుగా దాయాదుల గొడవ కొనసాగుతోంది. ఇటీవల ఇరువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసుకున్నారు. కాగా గుడేటి మల్లయ్య, గుడేటి జంగయ్య కుమారులు ఈ భూమి విషయమై నరసింహ, యాదయ్య వారసులను అడుగుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇరువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్న తరుణంలో మా భూమి పైకి ఎవరు వెళ్లకుండా 145 సెక్షన్ అమల్లో ఉంది. కాగా ఆదివారం గుడేటి నరసింహ, గుడి యాదయ్య వారసులు సదరు వివాదాస్పదమైన భూమిలోకి వెళ్ళి నాట్లు వేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న గుడేటి మల్లయ్య, గుడేటి జంగయ్య వారసులు బాలరాజు, ధనరాజు, వెంకటరాజు, పావని, మంజుల అడ్డుకునేందుకు అక్కడకు వెళ్లారు. దాంతో ఒక్కసారిగా గుడేటి నరసింహ, గుడేటి యాదయ్య వారసులైన గులేటి బాలరాజు, శ్రీశైలం, యాదయ్య, లింగస్వామి, ప్రసాద్, పద్మ, అర్చన, దేవకమ్మ, పారిజాతలు కలిసి ఒక్కసారిగా గుడేటి బాలరాజుపై గొడ్డలతో నరికారు. విచక్షణ రహితంగా నరికి చంపారు. బాలరాజుపై జరుగుతున్న దాడిని అడ్డుకోబోయిన బాలరాజు తమ్మిని భార్య మంజులను సైతం వదల లేదు. ఆమెపై కూడా గొడ్డలితో దాడులు చేశారు. ఈ దాడిలో గుడేటి బాలరాజు అక్కడికక్కడే తీవ్ర గాయాలతో పడిపోయాడు. అడ్డుపోయిన వెంకటరాజు, పావనిపై సైతం గొడ్డలి, ఇతర మారణాయుధాలతో దాడులకు పూనుకున్నారు. దాంతో వారు తీవ్ర గాయాలయల పాలయ్యారు. రక్తపు మడుగుల్లో పడిపోయిన బాలరాజును ఇబ్రహీంపట్నం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గాయాల పాలైన వారు సైతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా మంజుల పరిస్థితి మిషమంగా ఉండడంతో ఇబ్రహీంపట్నం ప్రైవేటు ఆసుపత్రి నుంచి నగరంలోని మరో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మంజుల పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో పైన పేర్కొన్న నరసింహ, మల్లయ్య వారసులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుని సోదరులు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు తెలిపారు. ఇదిలా ఉంటే మల్లయ్య, జంగయ్య వారసులు సైతం తమపై దాడులు చేసినట్లు ఈ దాడిలో శ్రీశైలం, బాలరాజు, లింగస్వామి, యాదయ్య, పారిజాతలకు సైతం తీవ్ర గాలైనట్లు తెలుస్తోంది. వారు కూడా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు.

### ఈసీ శేఖర్ గౌడ్ పై కేసు నమోదు చేయాలి..

దాయాదుల దాడిలో మృతి చెందిన మల్లయ్య కుమారుడు బాలరాజు హత్యలో కీలక పాత్రధారిగా ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ ను అరెస్టు చేయాలని మృతిని బంధువులు డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వాసుపత్రి ముందు బాలరాజు మృతదేహాన్ని తరలించకుండా వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ భూ వివాదం తెగకుండా నిందితుని పక్షాన ఈసీ శేఖర్ గౌడ్ వ్యవహరించి హత్యకు ఉరికొల్పాడని ఆరోపించారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవి రాజు జోక్యం చేసుకొని ఆందోళనకారులతో చర్చించారు. ఏసీపీ జోక్యాంతో ఆందోళనకారులు వెనక్కి తగ్గారు. మృతదేహాన్ని ఉస్మానియాకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

### పోలీస్ పికెటింగ్..

గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సారాధ్యంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఇటు ఈ దాడిలో తీవ్రంగా గాయాలపాలై చికిత్స పొందుతున్న ఆసుపత్రుల వద్ద సైతం పోలీస్ టికెట్ కొనసాగుతోంది. మరోవైపు మంజుల ఆరోగ్య పరిస్థితి సైతం ఆందోళనకరంగా ఉన్నట్లు పుకారు సికార్లు చేస్తున్నడంతో మరింత పోలీసు బందోబస్తును పెంచారు. ఎప్పటికప్పుడు ఇరు వర్గాలకు సంబంధించిన నాయకులతో చర్చలు జరుపుతూ శాంతియుత వాతావరణ కల్పించేందుకు ఏసీపీ ప్రయత్నాలు చేస్తున్నారు.

## మాదాయిపల్లి ఆశ్రమంలో శ్రీ జగన్నాథ స్వామి 13 వ ఆరాధన

### హాజరైన తలకొండపల్లి మండల మాజీ ఎంపీపీ,బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి,ఎల్ శ్రీనివాస్ యాదవ్




నేటిశుభోదయ/తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మాదయిపల్లి గ్రామంలో శ్రీ యోగిని బాలీశ్వరి మాత ఆశ్రమంలో పూర్వపు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ జగన్నాథ స్వామి 13 వ ఆరాధన పీఠాధిపతి కందురు శంకరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల మాజీ ఎంపీపీ,బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి,ఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సి ఎల్,శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ..శ్రీశ్రీశ్రీ జగన్నాథ స్వామి 13 వ ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉంది. ఆ బాలేశ్వరి మాత అమ్మవారి కృప, కటాక్షాలు భక్తుల అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాన్ని మన సంస్కృతి,సంప్రదాయాలనుకాపాడాలని భావితరాలకు హిందుత్వాన్నినేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పీఠాధిపతులు,ఆశ్రమ కార్యవర్గం, వివిధ గ్రామాల భక్తులు,గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు...



## గణనాధునికి ప్రత్యేక పూజలు..

### హాజరైన బిఆర్ఎస్ యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్

### భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నిమర్జనం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండపం ముందు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్‌గౌడ్‌మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో స్వామివారిని కొలిస్తే కోరిన కోరిక నెరవేరుస్తారని విగ్నేశ్వరుడు, తమ తల్లిదండ్రులే మొదటి గురువుగా భావించి లోకాలకి ఘన అధ్యక్షుడు అయ్యాడని, అది మనం మరువకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్ గౌడ్ ,శ్రీకాంత్ గౌడ్ ,శ్రీశైలం(దయ),అరవింద్ ,శ్రీశైలం యాదవ్ , అసిఫ్,సాయి,భాస్కర్ ,చింటూ , చిన్నారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కోరిన మొక్కులు తీర్చే దేవుడు గణనాథుడు... మాజీ మంత్రి

### సిగిరిపురం గ్రామంలో.. బీపీసీఆర్ ల్యాండ్మార్క్ విల్లాస్ లో..

### గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం సిరిగిరి పురం గ్రామ పంచాయతీ పరిధిలోని బీపీసీర్



ల్యాండ్ మార్క్ విల్లాస్ లో ఘనంగా నిర్వహించిన గణనాధుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు పి.సబితా ఇంద్రారెడ్డికి వినాయకుని తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించిన కాలనీ వాసులు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

## దావూద్ గుడా తండాలో.. గణనాధునికి ప్రత్యేక పూజలు

### కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్ శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని దావూద్ కూడా తండలో బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్ శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శంకర్ మాట్లాడుతూ ఆ యొక్క గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సుఖసంతోషాలతో ఎల్లవేళలా ప్రజలంతా ఉండాలని గణపతిని మొట్టమొదటిగా ఆరాధించే దైవంగా ప్రతి ఒక్కరూ ఉంటారు కాబట్టి గణనాధుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు ఈ యొక్క పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పిజ్జాలో బూజు: మై బేకరీ పై ఫుడ్ సేఫ్టీ అధికారుల కొరడా



మాచర్ల నేటి శుభోదయ ఆగస్టు 31: మాచర్ల రింగ్ రోడ్ సెంటర్ నందు ఉన్నటువంటి మై బి మైబిబేకరీ పిజ్జాలో బోజు, ఫంగస్ వచ్చాయని కస్టమర్స్ ఫిర్యాదు చేయడంపై ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి లక్ష్మీనారాయణ నేతృత్వంలో బృందం శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. మై బి బేకరీ తో పాటు ప ప్రశాంతి



రెస్టారెంట్ లో కూడా శాంపిల్ససేకరించి గుంటూరులోని ల్యాబ్ కు పంపించినట్లు తెలిపారు వ్యాపారస్తులు ఆహార భద్రత నియమాలను పాటించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

# మీకోసం నిర్వహిస్తాం

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం, ఆగస్టు 31( అజయ్ నారగాని - నేటి శు భోదయ ) : సెప్టెంబర్ 1వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## అంగన్వాడి యూనియన్ సిఐటియు

### ఇబ్రహీంపట్నం సెక్టార్ నూతన కమిటీ 8 మందితో ఎన్నిక

### సీఐటీయూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ సిహెచ్ ఎల్లేశ



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగష్టు 31: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్ల సమావేశం నిర్వహించి నూతన సెక్టార్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ల పని భారాన్ని తగ్గించాలని ఐసిడిఎస్ కు సంబంధంలేని ఈ కేవైసీ నీ రద్దు చేయాలని, పోషన్ ట్రాకర్ లేదా ఎన్ హెచ్ టి ఎస్ యాప్లలో ఏదైనా ఒకటే అమలు చేయాలని, ప్రీ ప్రైమరీ పాఠశాలలు నిర్వహణ అంగన్వాడీ సెంటర్లకు అప్పజెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం నూతన సెక్టార్ కమిటీ ఎన్నుకున్నారు ఇబ్రహీంపట్నం సెక్టార్ అంగన్వాడి అధ్యక్షురాలుగా జి. బాలమణి, కార్యదర్శిగా అండాలు, కోశాధికారి ఐలమ్మ ఉపాధ్యక్షురాలుగా పద్మ, లక్ష్మమ్మ, నాగరాణి, సహాయ కార్యదర్శి లుగా అండాలు, భారతమ్మ లను ఎన్నుకున్నారు అంగన్వాడి టీచర్ల సమస్యలపై సిఐటియు అలుపెరుగని పోరాటం చేస్తుందని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బోడ. యాదగిరి ఇబ్రహీంపట్నం సెక్టార్ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

## శివాజీ యూత్ గణేష్ మండపంలో ఐదవ రోజు పూజ కార్యక్రమం

### పూజా కార్యక్రమంలో అన్నదాన ప్రభు: జగదీష్. ప్రేమ్ లాల్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపంలో ఐదవ రోజు జగదీష్. ప్రేమ్ లాల్ దంపతుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు అలాగే అన్నదన్న కార్యక్రమం నిర్వహించారు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళ గణనాధుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మునగపాటి నవీన్. ములగాషా సత్తయ్య ముదిరాజ్. సన్నీల శివ ముదిరాజ్. బలచారి. శ్రీకాంత్ ముదిరాజ్. శీను ముదిరాజ్. దూసకంటి ప్రభాకర్. దూసకంటి శీను. నాగేష్. మనీ ముదిరాజ్. గణేష్ ముదిరాజ్. నరేష్ తోట బాయ్ . తేజ ముదిరాజ్. శ్రీకాంత్ ముదిరాజ్. జస్వంత్ ముదిరాజ్. శ్రావణ్. శివాజీ యూత్ భజన మండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# సాగు సాగేదెలా?

- పంటకు నోచుకోని పంట భూములు
- పెట్టుబడులే తప్ప రాబడి లేదంటున్న కర్షకులు
- గత నాలుగు సంవత్సరాలుగా ఇదే తంతు
- సమస్యకు పరిష్కారం చూపాలంటున్న రైతన్నలు



ఖమ్మం, కల్లూరు, తల్లాడ, నేటి శుభోదయ ::: వర్షాలు,సాగునీటి సౌకర్యాలు లేకపోవడం,నీటి వనరులు మరమ్మత్తులకు నోచుకోకపోవడం, భూమి నిస్సారంగా మారటం,సేద్యానికి అనువుగా లేకపోవడం వంటి కారణాలతో మాత్రమే పంట భూముల్లో సాగు





చేయలేని పరిస్థితులను సాధారణంగా చూస్తూ ఉంటాం.ఇందుకు పూర్తి భిన్నంగా తమ చుట్టూ పచ్చని భూముల్లో పంటలు పండుతున్న తాము మాత్రం ఉన్న భూమిలో సాగు చేయలేని దుస్థితి ఆ గ్రామ రైతులది. చూసి మురవా చెప్పుకొని ఏడవ అనే సామెతకు సరితూగేలా ఉంటుంది ఆ లోతట్టు ప్రాంతంలోని కర్షకులది. గత నాలుగు సంవత్సరాలుగా పెట్టుబడులే తప్ప రాబడి లేదంటున్న కల్లూరు మండలం చిన్న కోరుకొండి,తాళ్లూరి వెంకటాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని కొంతమంది రైతులు ఎదుర్కొంటున్న సమస్యపై " నేటి శుభోదయ "స్పెషల్ స్టోరీ. కల్లూరు మండలం పరిధిలోని తాళ్లూరు వెంకటాపురం, చిన్న కోరుకొండి గ్రామ రెవెన్యూ పరిధిలో కొంతమంది రైతులకు తాళ్లూరి వెంకటాపురం పెద్ద చెరువు శిఖం భూములంచున లోతట్టు ప్రాంతంలో వ్యవసాయ భూములు కలవు.గతంలో వర్షాకాల సమయంలో మెరక ప్రాంతం నుండి వరద నీరు పులిమడుగు నుంచి ముత్యాలమ్మ వాగు ద్వారా చెరువులోకి నీరు చేరేది. భారీ వర్షాలు వచ్చినప్పుడు మాత్రమే వరద నీరు పంట భూములపై ప్రవహించి పంట నష్టం జరిగేది. కాలక్రమేనా భూములు రేట్లు పెరగటంతో నక్షాలో ఉన్న వాగు ఆక్రమణకు గురవడం,చెరువు అంచున ఉన్న లోతట్టు లోని కొందరు రైతులు చేపల చెరువులు నిర్మించుకున్నారు.దీంతో మిగిలిన రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.వరద నీరు పూర్తిస్థాయిలో పోయే పరిస్థితి లేకపోవడంతో పంట వేసుకోలేక కొందరు,పెట్టుబడి పెట్టి వేసిన పంట చేతికి రాక మరికొందరు గత నాలుగు సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



చెరువులను తలపించేలా తమ భూములలో నీరు నిలబడి ఉండటంతో చేసేదేమీ లేక నిస్సాహిస్థితిలో కొట్టుమిట్టా డుతున్నారు.రూపాయి రాబడి లేని తమ వ్యవసాయ భూములను చూసి తమ సమస్యకు పరిష్కార మార్గం ఏమిటో అర్థం కాక సతమతమవుతున్నారు.కనీసం అధికారులైన స్పందించి తమ సమస్యకుపరిష్కారమార్గం చూపించాలని రైతన్నలు వేడుకుంటున్నారు.

# ఉత్తమ సమాజం కోసం సాహిత్య ప్రక్రియ ఉపయోగపడాలి

### మచిలీపట్నం సాహితి మిత్రులు

మచిలీపట్నం, ఆగస్టు 31 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): మచిలీపట్నంసాహితీ మిత్రులు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి డాక్టర్ శోభా స్మారక కవితల పోటీ విద్యార్థుల బహుమతి ప్రధానోత్సవం ఆదివారం మచిలీపట్నం మహతి కళావేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం సాహితి మిత్రులు అధ్యక్షులు లంకి శెట్టి బాలాజీ అధ్యక్షత వహించారు. సాహితీ మిత్రులు వ్యవస్థాపక అధ్యక్షులు ఆంధ్ర జాతీయ కళాశాల బీఈడీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ రావి రంగారావు మాట్లాడుతూ మంచిని వెలుగు తీయడానికి సాహిత్య ప్రక్రియ ఉపయోగించుకోవాలని




అన్నారు. అవినీతిని లంచగొండులను సమాజ వ్యతిరేక శక్తులను వెలుగుత్తుతూ సాహిత్య ప్రక్రియ ఉండాలని అన్నారు. 40 సంవత్సరాల క్రితం మచిలీపట్నంలో స్థాపించిన సాహిత్య మిత్రులు సంస్థ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలో గుర్తింపు పొందిందని అన్నారు. సాహితి మిత్రులారా ప్రచురించిన మచిలీపట్నం చరిత్ర మరియు వెయ్యినూటపదహార్ల కవితల పుస్తకలు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిందని అన్నారు. ఎందరో కళాకారులను సాహిత్య మిత్రులను అందించిన పుణ్యభూమి మచిలీపట్నం అని అన్నారు. మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టీ. పెద్దిరాజు





మాట్లాడుతూ సాహిత్య ప్రక్రియలో యువ కవులు ముందుకు రావాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ శోభా స్మారక కవితలు పోటీ నిర్వహించి మచిలీపట్నంలో బహుమతి ప్రధానం జరపటం ఆనందదాయకమని అన్నారు. ఎందరో కవులను కళాకారులను సాహిత్య మిత్రులను సమాజానికి అందించిన సాహితీ మిత్రులందరికీ సంస్థ సేవలు మరువలేని అని అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ భగత్ కుమార్ మాట్లాడుతూ కవులను కళాకారులను ప్రోత్సహించడం స్వాగతించదగిన విషయమని అన్నారు. సాహిత్య ప్రక్రియ ద్వారా తెలుగు భాష ఔనత్యాన్ని మరింత పెంచడానికి పనికొస్తుందని అన్నారు.సంస్థ కార్యదర్శి మేడిశెట్టి యోగేశ్వరరావు స్వాగతం పలికారు. సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ సాహితీ మిత్రులు పూర్వ కార్యదర్శి వారణాసి సూర్యకుమారి కుమార్తె దివంగత డాక్టర్ శోభ స్మారక కవితలు పోటీ నిర్వహణలో విజేతలుగా కాకినాడకు చెందిన డి నాగజ్యోతి శేఖర్ , గుంటూరుకు చెందిన సూర్యదేవర రవికుమార్, హైదరాబాద్ కి చెందిన ఎం. లహరి అనకాపల్లికి చెందిన కోరాడ అప్పలరాజు నెల్లూరుకు చెందిన గండికోట సుధీర్ కుమార్ , విజేతలుగా నిలిచారని తెలియజేశారు. వారికి నగదు బహుమతులను అందజేశారు. 80 సంవత్సరాలు వయసులో సాహిత్యం మీద అభిమానంతో వారణాసి సూర్యకుమారి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆదర్శప్రాయమని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వారణాసి శైలజ,భవిష్య, తెలుగు భాష సమైక్య సంస్థ కార్యదర్శి అప్పినీడి పోతురాజు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ సిలార్, అన్నపూర్ణ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు కరెడ్ల సుశీల పలువురు కవులు పాల్గొన్నారు

# సామాజిక కోణంలో విద్యా సేవలను విస్తరింపచేసి మన్ననలు పొందాలి..

- హ్యాపీ బర్త్ డే టూ యూ మహమ్మద్ ఇర్షద్..:: డాక్టర్ కూరపాటి ప్రదీప్, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నేతలు సయ్యద్ ఖదీర్, శ్రీనివాసరెడ్డి.
- ఖమ్మంలో ఘనంగా గ్లోబల్ రెయిన్ బో పాఠశాల అధినేత మహమ్మద్ ఇర్షద్ జన్మదిన వేడుకలు..

ఖమ్మం ఆగస్టు 31 నేటి శుభోదయ ప్రతినిధి: నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు సామాజిక కోణంలో రాయితీ విధానంలో విద్యాబోధనలు




అందించి విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలు పొందాలని ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు వైద్యరత్న అవార్డు గ్రహీత డాక్టర్ కూరపాటి ప్రదీప్, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నేతలు సయ్యద్ ఖదీర్, శ్రీనివాసరెడ్డి, సుగుణ హాస్పిటల్ అధినేత ధనాల ప్రసాద్ అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గ్లోబల్ రెయిన్బో పాఠశాల అధినేత మహమ్మద్ ఎర్షాద్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి.. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణంలో తన మిత్రులు అజీజ్, కోదాడలో లక్ష్మణ శర్మ లు పలు అనాథ శరణాలలో




పఅన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.. ఖమ్మం నగరంలో కూడా ఆయన బర్త్డే వేడుకలు మహోన్నతంగా జరిగాయి.. గ్లోబల్ రెయిన్ బో పాఠశాల అధినేత, విద్యావేత్త మహమ్మద్ ఎర్షద్.. ఇలాంటి జన్మదినోత్సవ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఖమ్మంలోని మమతా రోడ్ లో గల జాజూ ఫ్యామిలీ రెస్టారెంట్ లో మిత్రులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టులు, ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ యువనేతల సమక్షంలో బర్త్ డే వేడుకలు అంబరాన్నంటాయి.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహమ్మద్ ఇర్షద్..ఆయు ఆరోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వెలసిల్లాలని, నిరుపేద విద్యార్థులకు రాయితీ విధానంలో అమలుచేస్తున్న విద్యా సేవలను మరింత విస్తరింప చేయాలని వారు ఆకాంక్షించారు. పదో తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులను సాధించి, కూసుమంచి ప్రాంతాన్ని ఖమ్మం నగరంలో గల కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలను కైవసం చేసుకున్న గ్లోబల్ రెయిన్బో పాఠశాల అధినేత మహమ్మద్ ఇర్షాద్ సేవలను వారు కొనియాడారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జానీపాషా, షకీల్,అజీజ్, కోటి, రాజేంద్ర మూర్తి, అల్ సాద్ , బాలకృష్ణ , మునాఫ్ , రిషి , అజీజ్ , గఫూర్ , రఫీ , షకీల్ ,







ఆంధ్రజ్యోతి విలేకరి ఋషి, మూర్తి, వి6 వీడియో జర్నలిస్ట్ అర్షద్, గఫూర్, ఖమ్మం నగర ముస్లిం మైనార్టీ నేతలు, ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల ఉద్యోగులు శ్రేయోభిలాషులు జర్నలిస్టులు ఉన్నారు.

## గ్లోబల్ రెయిన్బో స్కూల్లో ఘనంగా తెలుగు భాష, క్రీడా దినోత్సవం.

కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళశాలలో జాతీయ క్రీడ, తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి పంతులు, ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ మాట్లాడుతూ.. తెలుగు భాష దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం రోజునే తన జన్మదినోత్సవం కావడం సంతోషదాయకమని, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు ఔన్నత్యం, ప్రశస్తి, తెలుగు సాహిత్యాన్ని వ్యవహారిక భాషలో రాయడానికి గిడుగు రామ్మూర్తి విశేష కృషి చేసినట్లు కొనియాడారు. ఆటలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అదేవిధంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పదవతరగతి విద్యార్థులు 585 మార్కులుసాధిస్తే 50% ఫీజు రాయితీ ఇస్తానని తన జన్మదినోత్సవం సందర్భంగా కరస్పాడెంట్ ప్రకటించారు. జీవితంలో ఎదుగుదలకు ప్రధానంగా క్రమశిక్షణతో కూడిన అలవాట్లే ఉన్నతులుగా ఎదగటానికి దోహద పడతాయన్నారు. ఆదర్శవంతుల జీవితాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఎన్ని కష్టాలు వచ్చినా పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా టీచర్లు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి, స్కూల్ ఇంచార్జి జహ్నవి పాపారావు, నజియా, పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలకు స్పందించి దీటుగా సమాధానం ఇచ్చిన మందడపు ప్రసాద్



నేటి శుభోదయ ప్రతినిధి: తిరువూరు: ఆగస్టు 31 ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం ఆర్ల పాడు గ్రామం గంపలగూడెం మండల రైతు ఉపాధ్యక్షులు మందడపు ప్రసాద్ స్పందించి గత కొద్ది రోజులుగా కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలకు మందడపు ప్రసాద్ దీటుగా సమాధానం ఇచ్చారు కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలో జరిగిన అభివృద్ధి తల్లికి వందనం ఒకఇంట్లో నలుగురు ఐదుగురు ఉన్న తల్లికి వందనం డబ్బులు ఇవ్వడం జరిగింది సంవత్సరానికి మూడు గ్యాస్ బండలు ఇస్తానన్నారు రెండు బండ్లు ఇచ్చారు రైతులకురైతు భరోసా 20,000 ఇస్తా అని మాట ఇచ్చారు అమలుపరిచారు మహిళలకు ఫ్రీ బస్సు పెడతా అన్నారు ఈ నెల ఆగస్టు 15 నుంచి అమలు చేయడం జరిగింది జాబులు ఇస్తా అన్నారు జాబులిచ్చారు నిరుద్యోగ భృతి కి సహాయం ఇస్తా అన్నారు ఇచ్చారు సూపర్ సిక్స్ త్వరలో ప్రతి ఒక్క స్త్రీకి 1500 రూపాయలు కూడా త్వరలో అమలు చేస్తారు పథకాలలోఏమిఅమలుచేయలేదు వాటిని నిరూపించమని మందడపు ప్రసాద్ వైసిపి నాయకులకు సవాల్ విసిరారు తప్పుడు ప్రచారాలు చేయొద్దని నిజాలు చెప్పండని అబద్ధాలు చెప్పవద్దని అబద్ధాలు చెప్పి ప్రజలను నమ్మించాలని చూసిన ఇవాళ మాయం మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని గుర్తు చేశారు

## గ్రామ శాఖ అధ్యక్షునికి... జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకుడు

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ డైనమిక్ లీడర్ నరసింహ చారి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం రాచులూరు గ్రామ అధ్యక్షుడు ఊదరి మహేష్ యాదవ్ జన్మదిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డైనమిక్ లీడర్ నరసింహ చారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని తెలియజేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన డైనమిక్ లీడర్ దంతోజి నరసింహ చారి

## ప్రతిభా రజతోత్సవ పురస్కారాల ప్రధానం

### కళా రంగంలో 25 ఏళ్ల ప్రస్థానంలో ప్రతిభా సంస్థ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని అనేక కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు.




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి సెప్టెంబర్ : 01 ): విశాఖకు చెందిన ప్రతిభా క్రీడా సాంస్కృతిక సంస్థ 25వ వార్షికోత్సవ రజితోత్సవ వేడుకలను పురస్కరించుకొని వివిధ రంగాల్లో నిష్ణాతులకు అవార్డులు బహుకరించారు. ఆదివారం ఉదయం స్థానిక పౌర గ్రంథాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, కళా రంగ ప్రముఖులు సన్ మూర్తి, నాంచారయ్య, రమణి, మహేష్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కళా రంగంలో 25 ఏళ్ల ప్రస్థానంలో ప్రతిభా సంస్థ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని అనేక కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు. సంస్థ వ్యవస్థాపకులు అడవి రాజు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కొల్లూరు సత్యనారాయణ, తిరుపతి నాయుడు, గోపి నాయుడు, విజయరమణి, ఎం శ్రీనివాసరావు, దుర్గా ప్రసాద్ పండ, సిక్కోలు సత్యం, అఖిల, కావ్య, శంకర్రావు తదితరులు అవార్డులు స్వీకరించారు. సభలో ఎంవి సుబ్రమణ్యం, పి ఏ భాస్కర్, బైపల్లి సోమేశ్, హేమ సుందర, శాస్త్రీ, శివ జ్యోతి, శారద, శర్మ తదితరులు పాల్గొని ప్రతిభ సేవలను కొనియాడారు.



## చెత్త డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలి

### సిపిఎం ఆధ్వర్యంలో చెత్త డంపింగ్ వద్ద ఆందోళన




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి సెప్టెంబర్ : 01 ): అనకాపల్లి రావికమతం మండల కేంద్రం లో అంబేద్కర్ కాలనీ. హై స్కూలు. ఎమ్మార్వో కార్యాలయం వద్ద చెత్త డంపింగ్ యార్డ్. దుర్వాసనతో అంబేద్కర్ కాలనీవాసులు. ఎమ్మార్వో కార్యాలయం వచ్చినటువంటి ప్రజలు అటు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా" స్వచ్ఛ గ్రామం- స్వచ్ఛ రావికవితం మండలం" తడి చెత్త పొడి చెత్త సంపద సృష్టించే కేంద్రాలుగా తయారు చేస్తామని చెప్తూ ఉంది. రావికమతం మండల కేంద్రంలో ఈ విధంగా చెత్తని గ్రామానికి దూరంగా డంపింగ్ యార్డ్ నిర్మాణం చేస్తామని ప్రభుత్వాలు చెబుతున్నాయి. రావి కమతం మండల కేంద్రంలో అటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా అన్యాయం. వీటి వల్ల చుట్టుపక్కల ఉన్నటువంటి అంబేద్కర్ కాలనీవాసులు. తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. భోజనం చేసేటప్పుడు గాలి వేస్తే దుర్వన చెడు వాసన వస్తుంది. నీతో పాటు ఈగలో దోమలు దుర్వాసన వెదజల్లుతున్నది వీటివల్ల మండల కేంద్రానికి వచ్చేటువంటి అనేకమంది ముక్కు మూసుకుని వెళ్లవలసిన పరిస్థితి. వర్షాకాలంలో అనేక ఇబ్బందులు గురవుతున్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే గ్రామానికి దూరంగా డంపింగ్ యార్డు నిర్మాణం చేయాలి అటువంటి చర్యలు తీసుకోకుండా. మండల కేంద్రంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం చాలా అన్యాయం. తక్షణమే తొలగించాలని సిపిఎం డిమాండ్ చేయడం జరిగింది వారం రోజుల్లో తొలగించి పోతే సిపిఎం ప్రత్యక్ష కార్యాచరణ కోరుకుంటున్నాం తక్షణమే పంచాయతీ అధికారులు చర్య తీసుకోవాలి ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే. పాంగి చంద్రయ్య. పాడి దన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్ పల్లిలో అన్నదాన వితరణ పంపిణీ చేసిన

### మాజీ సర్పంచ్ దండు ఇస్తారి.



రాజేంద్ర నగర్,ఆగస్టు31(నేటి శుభోదయ): సుల్తాన్ పల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపంలో అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది.దానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామా మాజీ సర్పంచ్ దండు ఇస్తారి భక్తులకు అన్నదాన వితరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్గని రాజు గౌడ్,పాండు రంగ రెడ్డి,మైలారం రాజు తదిరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకు ఘన సన్మానం



కస్తాల రిటైర్డ్ మెంట్ కార్యక్రమం లో వక్తలు ఖమ్మం, నేటి శుభోదయ ::: షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, డిప్యూటీ డైరెక్టర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఖమ్మం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం తొలి పలుకులు తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు , కొండబాల కోటేశ్వరరావు,







మాజీ ఎమ్మెల్యే మధిర నియోజకవర్గం, పి శ్రీనివాసరెడ్డి అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ), టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ఇతర అధికారులు అదేవిధంగా టీఈజేఏసీ, టి జి ఓ, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన కస్తాల సత్యనారాయణ 1991 సెప్టెంబర్ 7న వాజేడు గ్రామంలో గ్రూప్ 2 వార్డెన్ గా ఉద్యోగ నియామకం జరిగింది. ఉద్యోగ ప్రస్థానంలో అనేక పదోన్నతులు పొంది డిడి సోషల్ వెల్ఫేర్ గా పదవి విరమణ చేశారు. విధి నిర్వహణలో అత్యంత క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకున్న కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారుల చేత మనన్లు పొందారు. తన ఉద్యోగ జీవితంలో వివిధ హోదాలలో అధికార బాధ్యతలు స్వీకరించి నిబద్ధత గల ప్రభుత్వాధికారిగా ప్రజలతో మమేకమై తోటి ఉద్యోగస్తులతో అభిమానంతో వ్యవహరిస్తూ సోషల్ వెల్ఫేర్ శాఖను ప్రజలకు చేరువ చేయుటలో కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించటానికి అహర్నిశలు కృషి చేశారని అభినందించారు. సంఘాన్ని విజయ వంతంగా ముందుకు నడిపించారని అభినందించారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన సత్యనారాయణ వ్యవసాయం పట్ల కుటుంబ బంధాలకు ఎక్కువగా విలువలు ఇచ్చే వారిని అభినందించారు. అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారిగా విశేషమైన సేవలు అందించారని విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దటంలో ఘననీయమైన పాత్ర వహించారని భవిష్యత్తులో ఇదే సేవా గుణాన్ని కొనసాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్నిదేశించి కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో తమకు సహకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి, అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ కి షెడ్యూల్ క్యాస్ట్ జిల్లా కార్యాలయ సిబ్బందికి, వసతి గృహ సంక్షేమ అధికారులకు, తమ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన ఉద్యోగ విధి నిర్వహణలో తన కుటుంబ సభ్యుల యొక్క సహకారం మరువలేనిదని అర్ధాంగి వసంత ని తమ కుమారులను కోడళ్లను తమ అన్న వదినలను బావ కొండబాల కోటేశ్వరరావు సహకారం వారి బావమరిది సహకారం ఎప్పటికీ గుర్తుంచుకుంటానని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంఘం వెంకట పుల్లయ్య, మహేష్, టీఎన్జీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదేన శ్రీనివాసరావు, రాష్ట్ర బాధ్యులు జయపాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, కస్తాల వెంకటేశ్వరరావు, టీజీవో జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేష ప్రసాద్, టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్, టి సి ఓ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్, టీజీవో అసోసియేటర్ ప్రెసిడెంట్ భానోతు దస్రు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు శ్రీ అమర్నేని రామారావు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధిపతి రవిబాబు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గుడికందుల జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ విజయలక్ష్మి, సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా ఖజానా ఉపసంచాలకులు వెంటపల్లి సత్యనారాయణ డిఎం సివిల్ సప్లై అధికారిని శ్రీలత జిల్లా డిసిఈఐఎస్ కనపర్తి వెంకటేశ్వర్లు, మైనార్టీ డిపార్ట్మెంట్ ఆర్ సి ఓ అరుణ కుమారి, కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు, రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, టిజిఓ మహిళా అధ్యక్షురాలు జి ఉషాశ్రీ, కార్యదర్శి పి సుధారాణి, రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్టీయల్ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు వెంకటపతి రాజు, ప్రస్తుత జిల్లా అధ్యక్షులు రాజేష్, తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్, డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరస్వామి, పి ఆర్ టి ఓ జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వెంగళరావు, తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సుబ్బయ్య, స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, ఆల్ పెన్షనర్ యూనియన్ జిల్లా బాధ్యులు యుగంధర్, పి ఆర్ టి యు పెన్షనర్






యూనియన్ జిల్లా అధ్యక్షులు మధు, వై.వి, జి జి ఎల్ ఏ జిల్లా అధ్యక్షురాలు ప్రమీల రాణి, కార్యదర్శి నాగేశ్వరరావు, టిజిఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు నయం పాషా, జిల్లా బాధ్యతలు గణేష్, శంకర్, తెలంగాణ జూనియర్ లెక్చరర్ లెక్చరర్స్ అసోసియేషన్-711 మోదుగు వెంకటేశ్వర్లు, జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జిల్లా కృష్ణార్జునరావ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్, డి ఎల్ పి ఓ రాంబాబు , సూరంపల్లి రాంబాబు, రమేష్, డాక్టర్ హరీష్, మంజుల, శారద, అరుణకుమారి, బాలాజీ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, తాజుద్దీన్, నాగేంద్ర కుమారి, వెక్కిరాల శ్రీనివాస్, నెల్లూరీ నాగేశ్వరరావు కంభం తిరుపతిరావు, విజయ, కోమలి, వెంకటరెడ్డి, అస్లాం, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు హాస్టల్ వెల్ఫేర్ సిబ్బంది విద్యార్థి సంఘ నాయకులు మీడియా మిత్రులు కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరేంద మల్లారం గ్రామ రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలి

### బీజేపీ పార్టీ మండల్ అధ్యక్షులు రాజేందర్



మంథనిరూరల్, ఆగస్టు-31 (నేటి శుభోదయ) : పెద్దపెల్లి జిల్లా మంథని మండలం మల్లారం గ్రామంలో అన్నారం బ్యారేజ్ ముంపు బాధిత రైతులను ఆదివారం మంథని మండల బీజేపీ అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో కలిసిన బీజేపీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో అన్నారం బ్యాక్ వాటర్ అడ్డుగా ఆరేంద , మల్లారం గ్రామంలో కరకట్ట నిర్మించారు. ఈ కరకట్ట ద్వారా మల్లారం గ్రామంలో దాదాపు 380 ఎకరాల పంట పొలాలు నీటిలో ముంపుకు గురైనవి. గత ప్రభుత్వం నుండి వీరికి క్రాఫ్ హాలిడే ప్రకటించి ఇవ్వడంలో మాత్రం నిర్లక్ష్యం చెయ్యడం జరిగింది. ఆ సందర్భంలో మంథని నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాల ద్వారా వారికి క్రాఫ్ హాలిడే ఇచ్చే విధంగా పోరాడమన్నారు. అదే సమయంలో గత ప్రభుత్వ సమయంలో ఎమ్మెల్యేగా ఉన్న శ్రీధర్ బాబు మల్లారం గ్రామ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే క్రాఫ్ హాలిడే తో పాటు పూర్తి స్థాయిలో శాశ్వత పరిష్కారం చేసి న్యాయం చేస్తామని మాట ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అవుతున్న ఇప్పటివరకు రైతుల ఆవేదనను పట్టించుకునే పాపాన పోలేదు అంతేకాకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మూడు పంటలకు క్రాఫ్ హాలిడే బకాయి ఉంది దాన్ని కూడా చెల్లించకపోగా రైతులకు వచ్చే రైతుబంధు కూడా నిలిపివేయడం జరిగింది. ఇప్పటికైనా క్రాఫ్ హాలిడే డబ్బులతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు శ్రీధర్ బాబు ముంపుకు గురైన భూములను ప్రభావిత ప్రాంతంగా గుర్తించి భూసేకరణ చేసి ఎకరానికి 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి వీరికి న్యాయం చేయాలని కోరుతూ లేని పక్షంలో రైతులందరితో కలిసి బిజెపి నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ధర్నా కార్యక్రమం నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు తోట మధుకర్, మండల ప్రధాన కార్యదర్శులు బుడిద రాజు, కోడరి దేవేందర్ మండల ఉపాధ్యక్షులు పత్తి మహేందర్ రెడ్డి, చిట్యాల స్వరూప, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎల్కా సదానందం, యువ మోర్చా అధ్యక్షుడు తోటపల్లి లక్ష్మణ్, ఎస్టి మోర్చా అధ్యక్షుడు సేనవేని సునీల్, మండల కార్యదర్శిలు కాపురం చంద్రశేఖర్, బూడిద విష్ణువర్ధన్ , బిజెపి నాయకులు దొడ్డిపట్ల శంకర్ బోసెల్లి శంకర్ బొంతల రమేష్ మల్లారం గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తేలు కాటుకు రైల్వే ఉద్యోగం సాధించిన వ్యక్తి మృతి

### తిరుమలాయపాలెం మండలం అజ్మీర తండ గ్రామపంచాయతీ రాకాసి తండా లో విషాదం





తిరుమలాయ పాలెం, నేటి శుభోదయ ::: నిరుపేద కుటుంబంలో పోతుగంటి విజయకుమార్ 26: పుట్టి కష్టపడి చదివి రైల్వే ఉద్యోగం సంపాదించి ఉద్యోగ విధుల్లో చేరేందుకు సిద్ధమవుతున్న తరుణంలో తనకున్న వ్యవసాయ పొలంలో వరి నాటు పెట్టించి ఉద్యోగ వీధిలో చేరాలనుకున్నాడు. ఇంతలో తేలు కాటుకు గురై చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందాడు. రాకాసి తండాలో గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో వచ్చిన భారీ వరదలకు తన పొలం మొత్తం రాళ్లతో నిండగా రాళ్లనే తొలగించే క్రమంలో అతని ఎడమ చేతి వేలికి విషపూరితమైన తేలుకాటు వేయడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న విజయ్ కుమార్ ను ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు.ఎదిగిన కొడుకు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు పలువురిని కంటతడి పెట్టించాయి.

## విశాఖ జిల్లా పార్టీ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న

### వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ

### విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి సెప్టెంబర్ : 01): విశాఖపట్నం,మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డు గల పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు శ్రీ కె.కె రాజు వారి అధ్యక్షతన జిల్లా పార్టీ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత గౌ శ్రీ బొత్స సత్యనారాయణ ,పార్లమెంట్ పరిశీలకులు శ్రీ కదిరి బాబు రావు ,మాజీ మంత్రి వర్యులు శ్రీ గుడివాడ అమర్నాథ్ ,ఎమ్మెల్సీ డా. కుంభారవిబాబు,సమన్వయ కర్తలు శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ ,శ్రీ మొల్లి అప్పారావు ,శ్రీ తిప్పల దేవన్ రెడ్డి ,మాజీ శాసన సభ్యులు,మాజీ నగర మేయర్,డిప్యూటీ మేయర్, వార్డు కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,వార్డు ఇన్చార్జిలు,జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు,జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు,నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు,మహిళా విభాగం నాయకులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రు ఉత్సవాలలో విఘ్నేశ్వరుడి అన్నదానంలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి







రాజేంద్ర నగర్,ఆగస్టు 31(నేటి శుభోదయ): మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడా హౌసింగ్ బోర్డ్ నేతాజీ నగర్ బాబు రెడ్డి నగర్,మార్కండేయ నగర్ ప్రాంతాల్లో వినాయక నవరాత్రు ఉత్సవాలలో భాగంగా విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజ,అన్నదానం కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించడం జరిగిందన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న కేదారి లోకేష్ ను పరామర్శించి రూ ఐదు వేలు ఆర్థిక సాయం







ప్రత్తిపాడు,( నేటి శుభోదయ) కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన కేదారి శేఖర్ కుటుంబాన్ని ప్రత్తిపాడు నియోజవర్గ వైసిపి నాయకులు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు పలకరించి రూ ఐదు వేలు ఆర్థిక సాయం అందించారు. కేదారి శేఖర్ కుమారుడు లోకేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ సందర్భంగా మురళీరాజు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న శేఖర్ ను ప్రమాధానికి గల కారణాలు అడిగి తెలుసుకుని రూ ఐదు వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

# ఏటీఎంలలో చోరీ..

## యూపీ ముఠా అరెస్ట్: సీఐ



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి సెప్టెంబర్ : 01 ) విశాఖపట్నం పరవాడ ప్రాంతాల్లో ఏటీఎంలలో చోరీలకు పాల్పడిన యూపీకి చెందిన ముగ్గురిని శనివారం అరెస్టు చేసినట్లు సీఐ మల్లికార్జునరావు తెలిపారు. ఈనెల 27న నిందితులు పరవాడ,దేశపాత్రునిపాలెం ఏటీఎంలలో డూప్లికేట్ తాళాలతో సేఫ్ డోర్ తెరిచి డిస్పెన్సర్ డోర్ వద్ద స్టిక్కర్లు అతికించారు. కస్టమర్లు విత్ డ్రా చేసిన నగదు బయటకు రాకుండా అందులో ఉండి పోయింది. తర్వాత నిందితులు ఏటీఎంలలోకి ప్రవేశించి నగదు తీసుకున్నారు.

# ఖాదీ, గ్రామీణ ఇండస్ట్రీల మండలి రాష్ట్ర డైరెక్టర్ గా నియమితులైన కొమ్ముల కన్నబాబు ను అభినందించిన ఎమ్మెల్యే సత్య ప్రభ



కాకినాడ జిల్లా-ప్రత్తిపాడు,(నేటి శుభోదయ): ఖాది, గ్రామీణ ఇండస్ట్రీల మండలి రాష్ట్ర డైరెక్టర్ గా, టిడిపి జిల్లా వైస్ ప్రెసిడెంట్, నియోజవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు గ్రామానికి చెందిన కొమ్ముల ( తిరుపతి కుమార్ ) కన్నబాబు నియమించబడ్డారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదివారం ఉత్తర్వులు అందాయి.గడిచిన 25 ఏళ్లుగా టిడిపిలో సీనియర్ నేతగా, పార్టీకి కట్టుబడి పనిచేస్తున్న కన్నబాబుకు ఖాదీ బోర్డు డైరెక్టర్ పదవి ఇవ్వడంపై పలువురు ఆ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ కు కన్నబాబు కృతజ్ఞతలు తెలిపారు.ఖాదీ బోర్డు సభ్యుడిగా నియమితులైన కన్నబాబును మండల, నియోజవర్గ వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు కన్నబాబు నివాసానికి తరలి వచ్చి పూలమాలలు,శాలువాలతో సత్కరించారు. అలాగే అభిమానులు కార్యకర్తలతో కలిసి కన్నబాబు పెదశంకర్లపూడి తరలివెళ్లి ఎమ్మెల్యే సత్యప్రభ కు కృతజ్ఞతలు తెలిపి గజమాలతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో పల్లా గోపి, ఏ వెంకట్రావు,గొంతిన సురేష్, రోమాల అప్పలరాజు, పోలిశెట్టి శ్రీనివాస్, రావూరి తాతాజీ, కుర్రం దాసు అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ వర్ధంతి వేడుకలును ఘనంగా నిర్వహించాలి

## వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



కాకినాడ జిల్లా-ప్రత్తిపాడు,(నేటి శుభోదయ): ఈ నెల 2వ తేదీన మహానేత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు ను నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలిని నియోజకవర్గ కో ఆర్డినేటర్ పార్టీ నాయకులు కు, కార్యకర్తలకు తెలిపారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పట్టణ మండల, కేంద్రాలు, గ్రామాల్లో విగ్రహాలు శుభ్రపరిచి నివాళులర్పించాలని కోరారు. ముద్రగడ గిరిబాబును సీనియర్ న్యాయవాదులు చెలంకూరి రామకృష్ణ, లింగంపల్లి శివకుమార్ కలిసి ముద్రగడ పద్మనాభం ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసు కొని త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థించారు

# రేషన్ దుకాణాల్లో రాగులు, నూనె, కందిపప్పు అందిస్తాం -నాదెండ్ల



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి సెప్టెంబర్ : 01) రేషన్ కార్డుదారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ గుడ్ న్యూస్ చెప్పారు. రేషన్ దుకాణాల్లో రాగులు, నూనె, గోధుమ పిండి, కందిపప్పు అందిస్తామని చెప్పారు. నెలంతా రేషన్ అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ప్రభుత్వం చేపట్టే విప్లవాత్మక నిర్ణయాలు పేదల సంక్షేమం కోసమే అని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు చేస్తున్నట్లు వివరించారు.

# రాజేంద్రనగర్ పత్తి కుంటలో కొనసాగుతున్న వినాయక నిమజ్జనం ఉత్సవాలు






రాజేంద్రనగర్,ఆగస్టు 31(నేటి శుభోదయ): రాజేంద్ర నగర్ సర్కిల్ పరిదిలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు రాజేంద్ర నగర్ పత్తి కుంటలో నిమర్జనన్నికి విచ్చేసిన గణపతులను తిలకించేందుకు తండోపతండాలుగా భక్తులు తరలి వచ్చారు.పత్తి కుంట పరిసర ప్రాంతాలలో ఎంతో సందడి నేకొనది.అంతే కాకుండా చిన్న పెద్ద తేడాలేకుండా ఆనంద కేరింతలతో సంబరాల్లో మునిగి తేలినయారు.దీంతో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తరలి వచ్చిన భక్తులకు తగటుగా ఏర్పాట్లు చేశారు. తాము పుకచేసిన వినయకూలు గంగమ్మ తల్లి వడికి చేరుతుంటే ఎంతో కోలాహలంగా ఉందన్నారు భక్తులు.అంతే కాకుండా రాజేంద్ర నగర్ డిసిపి,ఎసిపి,సిఐలు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దానికి తోడు గణేష్ ఉత్సవ సమితి సభ్యులు త్వరితగతిన వినాయక నిమజ్జనం చేసి భక్తులను ఇంటికి సాగనంపారు.



# భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్లో పూర్వ విద్యార్థుల చే మెగా మెడికల్ క్యాంప్,

## ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గోకవరం నేటి శుభోదయ ::: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం భూపతిపాలెం రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో పూర్వ



విద్యార్థులు మెగా మెడికల్ క్యాంపు తో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. స్కూల్లో ఉన్న విద్యార్థులు అందరికీ కంటి చూపు చికిత్స, చర్మవ్యాధుల చికిత్స, దంత సమస్యలపై మెడికల్ క్యాంపు పెట్టి టెస్టు చేశారు. అనంతరం లక్ష రూపాయలతో లైబ్రరీకి పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. పూర్వ విద్యార్థుల నూతన కమిటీ ప్రెసిడెంట్ సుజ్ఞాన్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూలుకు పూర్వ విద్యార్థులు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ గురుకుల పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ఈరోజు విద్యార్థులకు వైద్య పరీక్షలు, వారి మేధోసంపత్తికి ఎంతో ఉపయోగపడే బుక్స్ లైబ్రరీ ఏర్పాటు చేయించడం చాలా అభినందనీయమని మీరు కూడా అదే



స్థాయిలో కష్టపడి చదువుకుని రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించాలని విద్యార్థులను ఎమ్మెల్యే కోరారు. అనంతరం మెడికల్ క్యాంపు లో పాల్గొన్న డాక్టర్స్ ని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు పిల్లా చంటిబాబు, పోతుల మోహనరావు, భూపతిపాలెం గురుకుల పాఠశాల చైర్మన్ గల్లా రాము, సర్పంచులు యిడుదల అర్జున్ రావు, కమ్మెల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ మరిసేఅరుణఅప్పారావు,బదిరెడ్డి అచ్చన్న దొర, దాసరి సీతారామకృష్ణ, ఎస్ బాబు, పోసిన ప్రసాద్, వైస్ చైర్మన్ రాజీవ్, మెడికల్ క్యాంపు డా కాటన్,డాఅడ్డాలసత్యనారాయణ,డావివిమూర్తినిర్వహించబడింది, అలుమ్ని అసోసియేష న్పూర్వఅధ్యక్షుడురత్నకుమార్, వర్మ పి.బి. శ్రీనివాస్, ,వైస్ ప్రెసిడెంట్ పరమహంస, జయచంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీహరి పి ఎస్ కె నాగేశ్వరరావు, ప్రసాదబాబు గోపాల్ , ఈసీ మెంబర్ పట్టాభి, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మణికొండ బూత్ నంబర్ 58లో మన ప్రధాని నరేంద్ర మోడీ 125వ మన్ కీ బాత్ తిలకిస్తున్న మాజీ వైస్ చైర్మన్ బృందం



రాజేంద్ర నగర్,ఆగస్టు31(నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీలోని మణికొండ బూత్ నంబర్ 58లో మన ప్రధాని నరేంద్ర మోడీ 125వ మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించడం జరిగింది.దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ యువత వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రకృతి విపత్కారాలు విలయం సంభవించినప్పుడు మన సైనికులు చేస్తున్నటువంటి సేవలను కొనియాడడం జరిగింది.అలాగే యువతి యువకులు క్రీడల్లో రాణించవలసిందిగా కోరడం జరిగింది.సెప్టెంబర్ 17న విశ్వకర్మ డే గుర్తు చేయడం జరిగింది.సోలార్ తో నడుస్తున్నటువంటి రైస్ మిల్లులను.అలాగే స్వచ్ఛభారత్ స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యంతో ప్రకృతిని కాపాడుకోవాల్సిందిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి,బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు బాల్ రెడ్డి రవికాంత్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సి బీరప్ప,మాజీ కో ఆప్షన్ మెంబర్ జి.సిద్ధప్ప,మాజీ ఎంపీటీసీ ఎం.రాఘవరెడ్డి,రాష్ట్ర ఎస్సీ మోర్చా సలహాదారి పక్కనాటి సత్యనారాయణ,మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ రాజేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ రేఖ ఆనందరావు,బి శివ కుమార్,బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు


# శంషాబాద్ మండలంలో పలు వినాయక మండపాల పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్ర నగర్,ఆగస్టు 31(నేటి శుభోదయ): శంషాబాద్ మండలం నార్కూడ,చౌదరిగూడా గ్రామాలలో ఏర్పాటు చేసినటువంటి వినాయక



మండపాల పూజలకు శంషాబాద్ మండలం మాజీ జడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్ ఆహ్వానం మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నిరంతరం ప్రజల క్షేమమే ధ్యేయంగా శ్రమించే శ్రామికులు ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దండు ఇస్తారి,రమేష్ యాదవ్,నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనెగౌని.శ్రీకాంత్ గౌడ్,మాజీ ఎంపిటిసి చందనవెల్లి శ్రీనివాస్,శేఖర్ ముదిరాజ్,అశోక్,మాజీ ఉపసర్పంచ్ రాజ్ కుమార్,శివాజీ,రాము గౌడ్,ఎలుగని ప్రభాకర్ గౌడ్,మల్లికార్జున్,నర్కూడా చౌదరిగుడా గ్రామ ప్రజలు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని నీళ్ళ.శ్రీధర్ గౌడ్ తెలిపారు.





# సాదా సీదాగా - సరదాగా కాసేపు



మంథని / రామగిరి, ఆగష్టు-31, నేటిశుభోదయ : సాధారణంగా రాజకీయ నాయకులు ప్రజల్లోకి వస్తే ఎప్పుడు బిజీగా గడుపుతారు. ఇక ప్రతిపక్ష హోదా ఉంటే మాత్రం క్షణం తీరిక ఉండదు. ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉండాల్సి ఉంటుంది. కొద్దిసేపు ఎక్కడైనా సరదాగా ఉండేందుకు ప్రయత్నించినా సమయం దొరకదు. కానీ ఇక్కడ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌లు కాసేపు సరదాగా స్థానిక నాయకులతో ముచ్చటించారు. :పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంసెంటనరీ కాలనీ లో ఓ కార్యక్రమానికి వచ్చిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌తో కలిసి ఇలా స్థానిక ఫ్రెండ్స్ కేఫ్ లో సాధారణ వ్యక్తుల్లా టీ తాగుతూ ముచ్చటించారు.ఈకార్యక్రమం లో రామగిరి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శంకేసి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి మోస్తరు నుంచి భారీ వర్ష సూచన



విజయవాడ: మరో రెండు రోజుల్లో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీని ప్రభావంతో ఏపీలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. రాష్ట్రంలో మంగళవారం(సెప్టెంబర్ 2వ తేదీ) నుంచి మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. పశ్చిమ బెంగాల్-ఒడిశా తీరాలకు అనుకుని వాయువ్య బంగాళాఖాతం మీదుగా సముద్ర మట్టానికి సగటును 1.5 మరియు 5.8 కి.మీ ఎత్తులో ఉపరిత ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. తీరం వెంబడి గంటకు 40 -60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. బుధవారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని సూచించారు. ఇప్పటికే ప్రభావిత జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు,హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాయంత్రం 6 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి వరద నీటిమట్టం 48.1అడుగులు ఉందన్నారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 11.47 లక్షల క్యూసెక్కులు ఉందని మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతుందన్నారు. కృష్ణానది వరద ప్రవాహం ప్రకాశం బ్యారేజి వద్ద సాయంత్రం 6 గంటలకు 2.25 లక్షల క్యూసెక్కులు ఉందన్నారు. వర్షాల ప్రభావంతో కృష్ణా, గోదావరి నదుల వరద ప్రవాహం హెచ్చుతగ్గులుగా మరో నాలుగు,ఐదు రోజులు ఉండొచ్చని పూర్తిస్థాయిలో వరద తగ్గే వరకు పొంగిపొర్లే నదులు, వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. వినాయక నిమజ్జనాల్లో జాగ్రతలు తీసుకోవాలన్నారు.

# ప్రభుత్వాలకు ఇరిగేషన్ ప్రాజెక్టులు ఎటిఎంలు



హైదరాబాద్: ప్రభుత్వాలకు ఇరిగేషన్ ప్రాజెక్టులు ఎటిఎంలుగా మారాయని అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఓవైసీ ఫైర్ అయ్యారు. ప్రాజెక్టులు మారవు కేవలం పాస్ వర్డ్‌లు మారుతాయి. వైఎస్సార్ మరణం తో జలయజ్ఞం నిర్వీర్యం అయింది. చాలా ప్రాజెక్టులు పెడింగ్‌లో పడ్డాయి.ఉమ్మడి శాసనసభలో ఇరిగేషన్ పై ఆనాడు గంటల పాటు డిబేట్ జరిగేవి. కాళేశ్వరం నుండి చుక్క నీరు తీసుకోలేదు అని మంత్రి ఉత్తమ్ అన్నారు. మెడిగడ్డ అక్కడ కట్టారు... ఇక్కడ నుండి మార్చారు అని సుదీర్ఘంగా చర్చ జరిగింది. కాళేశ్వరం మరమ్మతులు చేస్తారా ఆపేస్తారా క్లారిటీ ఇవ్వండి. వాళ్ళు ఇంత తిన్నారు అంత తిన్నారు నేను వాటి జోలికి పోను. కాలేశ్వరంలోని నీటిని ఏం చేయాలనుకుంటున్నారు. క్యాబినెట్ అప్రూవల్ తోనే సభలో కమిషన్ రిపోర్ట్ టేబుల్ చేశామని ప్రభుత్వం చెప్తుంది.. మరి అంతకంటే ముందే కమిషన్ రిపోర్ట్ వివరాలు మీడియాలో ఎలా బహిర్గతం అయ్యాయి. సభలోని సభ్యుల ముందుకు రాకుండానే మీడియాలో రిపోర్టు రావడం సభ సభ్యులను అగౌరపరచడమే. దేశంలో అన్ని రాజకీయ పార్టీలకు కాంట్రాక్టు కంపెనీలు ఎలెక్షన్ బాండ్స్ ఇచ్చాయి.. ఎంఐఎం పార్టీ , సిపిఐ కి మాత్రమే ఇవ్వలేదు. కాంట్రాక్టర్లు పార్టీకి ఫండింగ్ ఇచ్చే సాంస్కృతి మంచిది కాదు. ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆ కాంట్రాక్టు కంపనీ అక్కడ ఉంటుంది ఇక్కడ ఉంటుంది. మొత్తం ఘోష్ కమిటీ రిపోర్టు లో కాంట్రాక్టు కంపనీ పేర్లు ఎందుకు పేర్కొనలేదు. అన్ని రిపోర్టులు ఉన్నాయి అంటున్నారు మరి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. అవినీతి పరులను ఎదో చేసేస్తారు అంటూ ప్రజలు అనుకున్నారు కానీ చేసింది ఏమి లేదు. అవినీతి కాంట్రాక్టు చిన్న పెద్ద అని చూడకుండా ప్రతి ఒక్కరిని శిక్షించండి. పెద్ద కాంట్రాక్టు సంస్థలను ఎందుకు కాపాడుతున్నారు. పెద్ద కాంట్రాక్టు కంపనీలు కాంగ్రెస్ పార్టీకి ఎలెక్షన్ బాండ్స్ ఇచ్చాయి.

# బీసీ రిజర్వేషన్లపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల బిల్లుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏఐసీసీ నేత రాహుల్ గాంధీలు డిసైడ్ చేస్తే బిల్లు పాస్ అవుతుందన్నారు. ఇక్కడ ఎంత మొత్తుకున్నా ఏం కాదని కేటీఆర్ పేర్కొన్నారు. ఆదివారం, ఆగస్టు 31వ తేదీ జరిగిన అసెంబ్లీ సమావేశంలో కేటీఆర్ ప్రసంగిస్తూ.. ‘బీసీ రిజర్వేషన్లపై సీఎం నాలుగుసార్లు మాట మార్చారు. మార్చి నాటి బిల్లుకు, ఈ బిల్లుకు తేడా ఏంటో చెప్పాలి. రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్‌లో ఉంది. 52సార్లు ఢిల్లీకి పోయిన సీఎం రేవంత్ ఏం చేశారు. సీఎం రేవంత్ ఎందుకు ప్రధాని మోదీని కలవలేదు. ప్రధాని మోదీ వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి. బీసీ రిజర్వేషన్ల కోసం ఆమరణ దీక్ష చేయాలి’ అని కేటీఆర్ పేర్కొన్నారు.

## పరస్పర విశ్వాసం ఆధారంగా సంబంధాలను ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నాం..



**న్యూఢిల్లీ,:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చైనాకు చేరుకున్న విషయం తెలిసిందే. ఈరోజు అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌ను కలిశారు. టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశానికి ముందు ఈ సమావేశం జరిగింది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉత్తర చైనాలోని టియాంజిన్‌లో జరిగేsco శిఖరాగ్ర సమావేశానికి ప్రధానమంత్రి హాజరవుతారు. ఇద్దరు నాయకుల సమావేశం స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12 గంటలకు (భారత కాలమానం ప్రకారం ఉదయం 9:30 గంటలకు) ప్రారంభమైంది. భారతదేశం, చైనా మధ్య సంబంధాలు కొంతవరకు మెరుగుపడిన సమయంలో మోడీ, జిన్‌పింగ్ మధ్య సమావేశం జరుగుతోంది. ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని మోడీ చైనాకు చేసిన మొదటి పర్యటన ఇది. పది నెలల్లో అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌తో ఆయన రెండవ సమావేశం ఇది. చివరి సమావేశం రష్యాలోని కజాన్ నగరంలో జరిగిన బ్రిక్స్ 2024 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా జరిగింది. సాధారణంగా, బహుపాక్షిక సమావేశంలో ఆతిథ్య దేశంతో ద్వైపాక్షిక సమావేశం జరగడం అసాధారణం కాదు, కానీ ఇటీవల అమెరికా, భారతదేశం మధ్య సంబంధాలు దెబ్బతిన్నందున మోడీ-జి సమావేశం ప్రత్యేకమైనదిగా పరిగణించబడుతుంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారతదేశంపై 50 శాతం సుంకం విధించారు. సెప్టెంబర్ 1న, ప్రధాని మోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ద్వైపాక్షిక సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. ప్రధాని మోడీ, జీ జిన్‌పింగ్ మధ్య సమావేశం ముగిసింది. ఈ ద్వైపాక్షిక సంభాషణ దాదాపు 40 నిమిషాల పాటు కొనసాగింది. సమావేశంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'పరస్పర విశ్వాసం, గౌరవంతో సంబంధాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మేము కట్టుబడి ఉన్నాము' అని అన్నారు. %ాజూ% శిఖరాగ్ర సమావేశం సందర్భంగా జి జిన్‌పింగ్‌తో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ, సరిహద్దు నిర్వహణపై భారతదేశం, చైనా మధ్య ఒక ఒప్పందం కుదిరిందని, కైలాష్ మానసరోవర్ యాత్ర, ప్రత్యక్ష విమానాలపై కూడా పురోగతి సాధించిందని అన్నారు. 2.8 బిలియన్ల మంది దీనితో అనుసంధానించబడి ఉన్నారని.. మొత్తం మానవాళి దీని నుంచి ప్రయోజనం పొందుతుందని ఆయన చెప్పారు. %ాజూ% కి అధ్యక్షత వహించినందుకు చైనాను అభినందించారు. రెండు దేశాలు ఒకదానికొకటి సున్నితత్వాన్ని గౌరవిస్తాయని, సంబంధాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నాయని ప్రధాని మోడీ తెలిపారు.

## భారత్ పై కఠినమైన ఆంక్షలు విధించండి.. యూరోపియన్ దేశాలపై అమెరికా ఒత్తిడి



**న్యూఢిల్లీ,:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై అక్కసు వెల్లగక్కుతున్నాడు. భారత్ ఆర్థిక వ్యవస్థను దెబ్బకొట్టేందుకు కుట్రలు పన్నుతున్నారు. అమెరికా విధించిన విధంగానే భారతదేశంపై ఆంక్షలు విధించాలని వైట్ హౌస్ యూరోపియన్ దేశాలకు విజ్ఞప్తి చేసిందని సమాచారం. ఈ ఆంక్షలలో యూరప్ భారతదేశం నుంచి చమురు, గ్యాస్ కొనుగోలును వెంటనే నిలిపివేయాలని ఉందని తెలిసింది. ఆగస్టు 27 నుండి అమెరికా భారతదేశంపై ఇప్పటికే 50 శాతం సుంకాన్ని విధించింది. అయితే, భారతదేశంపై సుంకాలకు సంబంధించి ఏ యూరోపియన్ నాయకుడి నుండి ఎటువంటి ప్రకటన రాలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50% సుంకాన్ని భారతదేశం తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సమయంలో ఈ పరిణామం జరిగింది . రష్యా చమురును ఎక్కువగా కొనుగోలు చేసే దేశం చైనా అని, యూరప్ కూడా మాస్కో నుండి ఇంధన ఉత్పత్తులను నిరంతరం కొనుగోలు చేస్తోందని, కానీ రెండూ భారతదేశం ఎదుర్కొంటున్న సుంకాల విధానాన్ని ఎప్పుడూ ఎదుర్కోలేదని భారతదేశం పాశ్చాత్య దేశాలను విమర్శించింది. రష్యా నుండి ముడి చమురును కొనుగోలు చేయడం ద్వారా భారతదేశం మాస్కో యుద్ధానికి నిధులు సమకూరుస్తోందని, తద్వారా ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రోత్సహిస్తోందని అమెరికా ఆరోపిస్తోంది. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు కొంతమంది యూరోపియన్ నాయకులు బహిరంగంగా మద్దతు ఇస్తున్నారని, కానీ తెరవెనుక వారు అలాస్కా శిఖరాగ్ర సమావేశంలో ట్రంప్, పుతిన్ మధ్య సాధించిన పురోగతిని అణగదొక్కడానికి ప్రయత్నిస్తున్నారని వైట్ హౌస్ సీనియర్ అధికారులు విశ్వసిస్తున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. రష్యాకు ఎటువంటి రాయితీలు ఇవ్వవద్దని యూరోపియన్ నాయకులకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి సలహా ఇస్తున్నారని వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ అంతర్గత వర్గాలు ఈ విధానం మరింత యుద్ధానికి ఆజ్యం పోస్తోందని నమ్ముతున్నాయి. ఇదిలా ఉండగా, షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా వచ్చే రెండు రోజుల్లో టియాంజిన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సమావేశమవుతారు. భారతదేశంపై అమెరికా సుంకాలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఈ సమావేశంలో ప్రధాన చర్చనీయాంశాలుగా ఉండే అవకాశం ఉంది.

## స్టీల్ ప్లాంట్‌పై కూటమి నేతల దొంగ బుద్ధి బట్టబయలు: బొత్స



విశాఖపట్నం: విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయమై సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్.. ప్రధాని మోదీతో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ. వైజాగ్ వచ్చి స్టీల్ ప్లాంట్ కోసం పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడలేదన్నారు. విశాఖ ఉక్కు అందరిది..స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం అని చెప్పుకొచ్చారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు మొదటి నుంచి వైఎస్సార్‌సీపీ వ్యతిరేకం. స్టీల్ ప్లాంట్ పోరాటం కోసం ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తాము. పోరాటంలో ఉత్తరాంధ్ర, తూర్పుగోదావరి జిల్లా నేతల అభిప్రాయాలను కూడా తీసుకుంటాము. కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తాం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం. మా పార్టీ కార్పొరేటర్ల పోరాటంతో GVMCలో స్టీల్ ప్లాంట్‌పై తీర్మానం చేయించారు. విశాఖ ఉక్కు ప్రజల అందరి హక్కు. 32 మంది ప్రాణ త్యాగంతో స్టీల్ ప్లాంట్ ఏర్పడింది. ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుంటే కూటమి నాయకులకు చీమ కుట్టినట్లు కూడా లేదు. ప్లాంట్‌పై కూటమి నేతల దొంగ బుద్ధి బయట పడింది. ప్లాంట్ కోసం కూటమి నేతలు గతంలో దొంగ దీక్షలు చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మొదటి నుంచి వైఎస్ జగన్‌ది ఒకే మాట.. ప్రైవేటీకరణ జరగకూడదు అని చెప్పారు. ఎలాంటి పోరాటాలు చేయడానికైనా సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైతే తాను వచ్చి పోరాటంలో పాల్గొంటానని జగన్ చెప్పారు. పవన్ కళ్యాణ్ గతంలో ఎంపీలు స్టీల్ ప్లాంట్ కోసం ఉప్పు కారం తినాలని మాట్లాడారు. ఈ రోజు ఉప్పు కారం ఎవరికి పంపుతారు. ఎవరు తినాలి ఉప్పు కారం.. అది పవనే చెప్పాలి. వైజాగ్ వచ్చి స్టీల్ ప్లాంట్ కోసం పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడలేదు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్టీల్ ప్లాంట్ కోసం ఎందుకు ప్రధాన మంత్రితో మాట్లాడలేదు. వైఎస్ జగన్ ధైర్యంగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయవద్దని ప్రధాని మోదీని కోరారు' అని గుర్తు చేశారు.

# దేశంలో మొట్టమొదటి హైస్పీడ్ బుల్లెట్ రైలు

### గంటకు 400 కిలోమీటర్లు!
### 'ఈ-10' షింకన్సెన్ రైళ్లు పంపనున్న జపాన్
### ముంబై-సబర్మతి మధ్య 2030లో పరుగు
### ప్రాజెక్టు వ్యయం రూ.1,08,000 కోట్లు

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టుల్లో ఒకటైన ముంబై-అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయి. గుజరాత్‌లోని స్టేషన్ ్లలో సివిల్ పనులు పూర్తి అయ్యాయని రైల్వే శాఖ ప్రకటించింది. అత్యాధునిక సాంకేతికతతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులో భాగంగా ఈస్ట్ జపాన్ రైల్వే కంపెనీ అభివృద్ధి చేస్తున్న 'ఈ-10' షింకన్సెన్ బుల్లెట్ రైలు 2030లో పట్టాలెక్కనుంది. గంటకు 400 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లడం ఈ ట్రైన్ ప్రత్యేకత. జపాన్ పర్యటనలో భాగంగా షింకన్సెన్ బుల్లెట్ రైలులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రయాణించడం ప్రాధాన్యత సంతరించుకుంది. జపాన్ సహకారంతో ముంబై-అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్టును భారత ప్రభుత్వం శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. హై స్పీడ్ రైల్ నడపడం కోసం అక్కడ శిక్షణ పొందుతున్న భారత డ్రైవర్లతోనూ మోదీ ముచ్చటించారు. ఈ నేపథ్యంలో దేశంలోని తొలి హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు మరోసారి వార్తల్లోకెక్కింది.

### 508 కి.మీ. కారిడార్

బుల్లెట్ రైలు ప్రాజెక్టు గుజరాత్, మహారాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతమైన దాద్రా నగర్ హవేలీల గుండా పోతుంది. మొత్తం కారిడార్ పొడవు 508 కిలోమీటర్లు. ఇందులో 12 స్టేషన్లు ఉంటాయి. వీటిలో మహారాష్ట్రలో నాలుగు, గుజరాత్‌లో ఎనిమిది రానున్నాయి. మహారాష్ట్రలో ముంబై స్టేషన్ భూగర్భంలో నిర్మిస్తుండగా మిగిలిన థానే, విరార్, బోయిసర్, అలాగే గుజరాత్‌లోని వాపి, బిలిమోరా, సూరత్, భారుచ్, వడోదర, ఆనంద్, అహ్మదాబాద్, సబర్మతి వద్ద ఎలివేటెడ్ స్టేషన్ ్లు రానున్నాయి.

### మొత్తం 8 స్టేషన్లలో ఫౌండేషన్ పనులు పూర్తయ్యాయి.

395 కి.మీ పీయర్ పనులు, 407 కి.మీ. ఫౌండేషన్, 337 కి.మీ. గర్డర్ క్యాస్టింగ్ కూడా పూర్తయ్యాయి. 17 రివర్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తయింది. మరో 9 రివర్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తికావచ్చింది. 317 కి.మీ. వయడక్ట్ నిర్మాణం కూడా పూర్తయింది. గుజరాత్‌లో 198 కిలోమీటర్ల ట్రాక్ సిద్ధమైంది.

### ట్రయల్ రన్ 2027లో..



గుజరాత్‌లో మొదటి 50 కిలోమీటర్ల మార్గంలో 2027లో బుల్లెట్ రైలు పరుగు తీయనుంది. గుజరాత్‌లోని స్టేషన్ల నిర్మాణం 2027 డిసెంబర్ నాటికి, మొత్తం ప్రాజెక్టు 2029 డిసెంబర్ నాటికి పూర్తవుతుందని రైల్వే శాఖ ప్రకటించింది.

### రూ.78,839 కోట్ల వ్యయం

ముంబై-అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.1,08,000 కోట్లు. ఈ ఏడాది జూన్ 30 నాటికి రూ.78,839 కోట్లు ఖర్చు చేశారు. ప్రాజెక్టు అంచనా వ్యయంలో 81 శాతం మొత్తాన్ని జపాన్ ఇంటర్నేషనల్ కో%-%ఆపరేషన్ ఏజెన్సీ (జికా) ద్వారా జపాన్ ప్రభుత్వం సమకూరుస్తోంది. ఈ ప్రాజెక్టులో రైల్వే శాఖకు 50 శాతంబీ మహారాష్ట్ర, గుజరాత్ ప్రభుత్వాలకు చెరి 25 శాతం వాటా ఉంది. ఆర్థిక సహాయంతోపాటు భారత్‌లో సమాచార సేకరణ, పరీక్షల కోసం రెండు షింకన్సన్ రైళ్లను జికా ఉచితంగా సరఫరా చేస్తోంది.

### స్థల సేకరణ పూర్తి

మహారాష్ట్రలో భూసేకరణ, అనుమతుల జాప్యం, కోవిడ్%-%19 మహమ్మారి.. తదితర కారణాలతో ఈ ప్రాజెక్టు దాదాపు రెండున్నరేళ్లు ఆలస్యం అయింది. ప్రాజెక్టుకు కావాల్సిన 1,389.5 హెక్టార్ల భూ సేకరణ పూర్తి అయినట్టు రైల్వే శాఖ వెల్లడించింది. అన్ని అనుమతులూ పొంది, సివిల్ కాంట్రాక్టులన్నీ నిర్మాణ సంస్థలకు అప్పగించారు.

### 80 నిమిషాల్లో...

గంటకు 400 కి.మీ. వేగంతో పరిగెత్తే ఈ-10 బుల్లెట్ ట్రైన్ ముంబై నుంచి సబర్మతికి మధ్య ఉన్న 508 కిలోమీటర్ల దూరాన్ని నాన్ -స్టాప్‌గా అయితే 80 నిముషాల్లో పూర్తి చేస్తుంది.

### ఈ-5 కాదు.. ఈ-10 రైళ్లు

ఒప్పందంలో భాగంగా జపాన్ ప్రభుత్వం 'ఈ-5' షింకన్సెన్ బుల్లెట్ రైళ్లు మనదేశానికి పంపాలి. కానీ, ఇప్పుడు అత్యాధునికమైన 'ఈ-10' రైళ్లు ఆ దేశం తయారుచేస్తోంది. వాటినే మనకు పంపనుంది. ఇవి జపాన్ తోపాటు భారత్‌లోనూ 2030 ప్రారంభంలో ఎంట్రీ ఇవ్వనున్నాయి. 'ఈ-5' బుల్లెట్ ట్రైన్ వేగం గంటకు గరిష్టంగా 320 కి.మీ. కాగా, ఈ-10 రైలు వేగం 400 కి.మీ. ఈ రైళ్లను భారత్‌లోనూ తయారు చేసే అవకాశం ఉంది.

### సముద్రగర్భ రైల్ టన్నెల్

ఈ కారిడార్‌లో 21 కిలోమీటర్ల పొడవైన సముద్రగర్భ రైల్ టన్నెల్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ముంబై-థానే మధ్య నిర్మిస్తున్న ఈ టన్నెల్‌లో భారత్‌లో మొట్టమొదటి 7 కి.మీ. పొడవైన సముద్రగర్భ సొరంగం కూడా ఉంది. 13.1 మీటర్ల వ్యాసం కలిగిన ఒకే ట్యూబ్ సొరంగంలో రెండు ట్రాక్‌లు ఉంటాయి. మహారాష్ట్రలోని 4 కి.మీ. టన్నెల్ పనులు, గుజరాత్‌లోని ఒకే ఒక్క టన్నెల్ నిర్మాణం పూర్తయ్యాయి. హైస్పీడ్ రైల్ కారిడార్ మొత్తం పొడవు 508 కి.మీ. నర్మద, తపతి వంటి నదులపై నిర్మిస్తున్న మొత్తం 25 రివర్ బ్రిడ్జిలలో 17 పూర్తి మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.1,08,000 కోట్లలో ఇప్పటికే రూ.78,839 కోట్ల వ్యయం గుజరాత్‌లో 2027లో 50 కిలోమీటర్లలో పాక్షిక కార్యకలాపాలు 2030లో పూర్తిస్థాయిలో పరుగులు తీయనున్న బుల్లెట్ రైల్

# అణుపరీక్షలు వద్దు శాంతి చర్చలే ముద్దు


ఐక్యరాజ్యసమితి సాధారణ సభ ఆగస్టు 29, 2009 అంతర్జాతీయ అణుపరీక్షకు వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించింది. ఇది అణుపరీక్షల గురించి అవగాహన కల్పించడానికి, అణుఆయుధాలు లేని ప్రపంచాన్ని సాధించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడమే లక్ష్యం గా జరుపుకుంటారు. అణుపరీక్షలోని పేలుళ్ళు, ఇతర అణుపేలుళ్ళ ప్రభావాల గురించి, అణ్వాయుధ రహిత ప్రపంచం లక్ష్యాన్ని సాధించే సాధనాల్లో ఒకటైన ఈ అణుపరీక్షలను నిలిపివేయవలసిన అవసరాన్ని గురించి 'అవగాహన పెంచాలని ప్రపంచం దేశాలకు పిలుపునిచ్చింది. మనిషి అభివృద్ధి చెందుతూ అంతరాళం చుట్టి వస్తున్న ఇర్ష్యా, ద్వేషం, స్వార్థంతో తనకుతానే శత్రువుగా మారిపోయి అణుబాంబుతో రాక్షసుడయ్యాడు. ఇంటికి పొరుగింటికి పడదు, దేశం పొరుగు దేశానికి గిట్టదు, నిత్యం కయ్యంతో కాలు దువ్వుతూ రోజుకొక యుద్ధంతో ప్రపంచ ప్రజలు భయం నీడలో బతుకుతున్నారు. శత్రువు తలవంచకపోతే శత్రువునే కరిగించాలి అన్న అమెరికా పట్టుదలతో 1945 ఆగస్టు 6, 9న అమెరికా ప్రయోగించిన బాంబులు హిరోషిమా, నాగసాకి నగరాలను ఒక క్షణంలో శ్మశానంగా మార్చేసింది.ఆ రోజు సూర్యుడు ఉదయించకముందే, మానవ జాతి మీద అణు అంధకారం కమ్ముకుంది. కానీ కాలిపోయింది శత్రువు కాదు, మానవత్వమే. బతికిపోయిన వారూ జీవచ్ఛవాల్లా మిగిలారు. క్షణాల్లో లక్షలాది ప్రాణాలు బూడిద, వేలాది ఇళ్లు శిథిలాలు, తరతరాల పిల్లల రక్తంలోకి చొరబడిన కిరణజన్య వ్యాధులు, వికలాంగతలు, మానసిక వేదన తరతరాల పాటు వారిని వెంటాడాయి. ఒక నగరాన్ని నిర్మించడానికి శతాబ్దాలు పడతాయి కానీ ఒక బాంబుపడితే క్షణాల్లో శ్మశానం అవుతుంది. హిరోషిమా, నాగసాకి నగరాలపై అమెరికా వేసిన రెండు అణుబాంబులు కేవలం జపాన్ నేలనే కాదు మనిషి హృదయాన్నే చీల్చేశాయి. మానవత్వం రాక్షసత్వమైన ఆ క్షణాన సూర్యుడు తలదించుకున్నాడు, గాలి విషమైంది, నీరు విషాదమైంది. ప్రకృతి శవాల విషదాలాపనతో మూగబోయింది. అప్పటి నుంచి మానవజాతి అణుఆయుధాల దారుణాన్ని, భయంకరతను అనుభవిస్తూ వస్తోంది. ఈ విధ్వంసం మనిషి సృష్టించిన మరో శస్త్రానికి లేదు. ఈ దారుణం తర్వాత అణు యుద్ధం అంటే దేశాల మధ్య యుద్ధం కాదు, మానవజాతి మీదే యుద్ధం అని ప్రపంచం నేర్చుకుంది. అయినప్పటికీ చాలా దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొని ఉన్నాయి. అయిన దేశాలు అణు పరీక్షలతో పొరుగు దేశాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. నేటికీ ప్రపంచంలో 13,000కు పైగా అణుబాంబులు సిద్ధంగా ఉన్నట్లు అనాధికార లెక్కలు భయపెడుతున్న నిజం. అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి దేశాలు ముందువరుసలో ఉండగా చిన్న దేశాలు కూడా భద్రత పేరిట అణుశక్తి వైపు పరుగులు పెడుతున్నాయి. నక్కల మధ్య



మేకలా బతకలేమంటూ మరిన్ని దేశాలు అణుబాంబుల తయారీకి తెరతీస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో పుతిన్ అణు బటన్ నొక్కే పరిస్థితి వస్తే వెనకాడం అన్న మాటతో ప్రపంచం ఒక్కసారి ఉలిక్కిపడింది. ఉత్తర కొరియా తన బాంబులతో పొరుగు దేశాలపై భయాలు సృష్టిస్తోంది. చైనా వేగంగా తన అణు ఆయుధాల నిల్వ పెంచుకుంటోంది. దక్షిణ చైనా సముద్రం, తైవాన్ సమస్యల వల్ల అంతర్జాతీయ ఉద్రిక్తత పెరుగుతోంది. ఉత్తర కొరియా వరుస అణు పరీక్షలతో పొరుగు దేశాలను బెదిరిస్తోంది. భారత్ -పాకిస్తాన్ రెండూ అణు దేశాలు కాబట్టి నిత్యం జరిగే సరిహద్దు ఘర్షణలలో ఒక్క తప్పు నిర్ణయం జరిగితే మానవజాతే బూడిద అవుతుంది. పాకిస్తాన్ అణుబాంబు ఉన్నదనే గుడ్డి నమ్మకంతో ఏదో ఒక రకంగా మన దేశంపైకి కాలు దువ్వుతున్నది.మనం శాంతిని కోరుకుంటున్నందున పాకిస్తాన్ ఊపిరి పీల్చుకుంటుంది. కానీ ఆయుధ సంపత్తికి కొదవలేని దేశం మనది అయినా మనకు మానవజాతి సుఖశాంతులే ముఖ్యం. ఇరాన్ కూడా అణు ఆయుధాలు తయారు చేస్తుందనే అనుమానాలు ఆంక్షల నేపథ్యంలో ఇజ్రాయెల్- పాలస్తీనా మధ్య యుద్ధాలు, మధ్యప్రాచ్యంలో ఎప్పుడైనా అణుఘర్షణ మంటలు రగులుతాయన్న భయం ఉంది. ఇవన్నీ ఒకే మాట చెబుతున్నాయి: బాంబులు పడితే ఎవరూ గెలవరు, మానవజాతి మొత్తం ఓడిపోతుంది. అణు బాంబు దేశాన్ని రక్షించదు, మానవజాతిని అంతమొందిస్తుంది. ఏ దేశాన్ని గెలిపించక మానవజాతిని శ్మశానంలో పడేస్తుంది. యుద్ధం మొదలైతే విజేతలేవరు కారు అందరూ పరాజితులే మిగులుతారు. మానవ జాతి మనుగడకు, పర్యావరణ, భవిష్యత్ తరాలకు శాపంగా నిలుస్తుంది. అన్ని దేశాలు అణు పరీక్షలు ఆపివేసి దేశాధినేతల మధ్య శాంతి చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలి. మధ్యవర్తులుగా ఇతర దేశాధినేతలు, ఐక్యరాజ్య సమితి ఉండాలి .అణు బాంబులను నాశనం చేసి నిరాయుధీకరణ మార్గంలో నడవాలి. విద్య, విద్యుత్, వైద్యం, వ్యవసాయం, పరిశోధనల కోసం అణుశక్తి ఉపయోగించుకోవాలి కానీ యుద్ధం కోసం కాదు. అన్ని దేశాలు పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు ప్రేమ, సహనం, శాంతి విలువలు నేర్పాలి. యువత శాంతి సైనికులుగా మారాలి తప్ప అణు సైనికులుగా కాదు. అంతర్జాతీయ సమగ్ర అణుపరీక్ష నిషేధ ఒప్పందం, అణు ఆయుధాలు వ్యాప్తి నిరోధక ఒప్పందాలు కేవలం సంతకాలకే పరిమితం కాకుండా చిత్తశుద్ధితో అమలు చేయాలి. అన్ని దేశాలలో ప్రజలు సోషల్ మీడియా, ఉద్యమాల ద్వారా అణు పరీక్షలకు వ్యతిరేక గళం వినిపించాలి. ప్రతి దేశం 'అణు ఆయుధాల రహిత ప్రపంచం' కోసం కృషి చేయాలి. అణుపరీక్షలను నిలిపివేయాలి, అణుపరీక్షలు శక్తి ప్రదర్శనకు సంకేతాలు మాత్రమే కానీ అవి మానవాళి ప్రాణాలకు శాశ్వత ముప్పు. అందుకే ఈ అంతర్జాతీయ అణుపరీక్ష వ్యతిరేక దినోత్సవం మనమంతా అస్త్రశక్తి కాదు, ఆలోచన శక్తితో మానవాళిని రక్షించుకోవాలి. యుద్ధం కాదు, శాంతి మాత్రమే భూమికి భవిష్యత్తు ఇస్తుంది అని విశ్వసించి ప్రతి దేశం అణు పరీక్షలను త్యజించి, శాంతి మార్గాన్ని ఎంచుకొని నిజమైన అభివృద్ధి సాధించాలి. అణు రహిత, భూమి శాంతి, సౌభ్రాతృత్వం నిండిన భూమిని బహుమతిగా భవిష్యత్ తరానికి అందివ్వాలి.

# భారత వాణిజ్యానికి ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ

భారత ఎగుమతులపై ట్రంప్ ప్రభుత్వం విధించిన మొత్తం 50% సుంకాలు బుధవారం (ఆగస్టు 27) నుంచి అమలులోకి వచ్చిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నామన్న సాకుతో భారత ఎగుమతులపై అమెరికా ప్రకటించిన 25 శాతం అదనపు సుంకాలతోపాటు ఇప్పటికే ప్రకటించిన 25% సుంకాలు మొత్తం 50 శాతం సుంకాల భారం మన ఎగుమతులపై పడింది. దీనివల్ల 47 బిలియన్ డాలర్ల విలువైన భారతీయ ఉత్పత్తులు 50 శాతం టారిఫ్‌ను ఎదుర్కొంటున్నాయి. దీనివల్ల అమెరికా మార్కెట్లో చాలా వరకు భారతీయ ఉత్పత్తులకు చోటులేకుండా పోతుందన్న ఆందోళన వాణిజ్యరంగంలో ఎక్కువగా ఉంటోంది. మనకన్నా తక్కువ సుంకాలు వర్తించే బంగ్లాదేశ్, వియత్నాం, శ్రీలంక, కాంబోడియా, ఇండోనేషియా వంటి దేశాలతో పోటీపడే పరిస్థితి ఉండకపోవచ్చు. భారత్‌పై విధించిన సుంకాల కన్నా చైనా (30 శాతం), వియత్నాం (20 శాతం). ఇండోనేషియా (19 శాతం), జపాన్ (19 శాతం) దేశాలకు సుంకాల భారం తక్కువ. అదనపు సుంకాల భారంతో 202526లో అమెరికాకు భారత ఎగుమతులు రూ. 4.34 లక్షల కోట్ల అంటే 49.6 బిలియన్ డాలర్ల మేరకు పడిపోవచ్చని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ (జిటిఆర్ఐ) సంస్థ అంచనాగా వెల్లడించింది. 2024 2025లో భారత్ అమెరికా మధ్య సుమారు 11.5 లక్షల కోట్ల (131.8 బిలియన్ డాలర్ల) వాణిజ్యం జరిగింది. ఇందులో భారత్ నుంచి రూ.7.57 లక్షల కోట్ల (86.5 బిలియన్ డాలర్ల) ఎగుమతులు జరగ్గా, రూ. 4 లక్షల కోట్ల (45.3 బిలియన్ డాలర్ల) మేర దిగుమతులు జరిగాయి. ప్రస్తుతం 50% టారిఫ్‌లతో భారత్ నుంచి జరిగే రూ. 5.25 లక్షల కోట్ల ఎగుమతులపై ప్రభావం పడుతుందని వాణిజ్య వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ అధిక సుంకాల కారణంగా అమెరికాలో భారత ఉత్పత్తుల ధరలు ఏకంగా 50 శాతం పెరిగిపోతాయి. గత ఏడాది భారత్ నుంచి ఎగుమతులు 91.6 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. కానీ ఈసారి అమెరికాకు 60 శాతం ఎగుమతులపై అంటే దాదాపు 60.2 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తుపై ప్రభావం పడుతుందని వాణిజ్యవర్గాలు పేర్కొంటున్నాయి. అయితే త్వరలో రాబోయే జిఎస్‌టి సంస్కరణలు ఈ టారిఫ్‌ల ప్రభావాన్ని భర్తీ చేయవచ్చని పిచ్ సొల్యూషన్స్ కంపెనీ బిఎంఐ గురువారం వెల్లడించింది. సుంకాలతో కొన్ని రంగాలు దెబ్బతినే అవకాశం ఉన్నప్పటికీ భారత జిడిపి వృద్ధిరేటు మాత్రం 6% పైనే ఉంటుందని బిఎంఐ అంచనా వేసింది. మన ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తెచ్చేందుకే అమెరికా ఇటువంటి చర్యలకు దిగుతోందని ది చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ అభిప్రాయపడింది. ఏదేమైనా మన దేశంలోని రొయ్యలు, మత్స్య పరిశ్రమ, పాడి పరిశ్రమ, వ్యవసాయ ఉత్పత్తులతోపాటు రత్నాలు, ఆభరణాలు, వస్త్రాలు, దుస్తులు, కార్పెట్లు, హస్తకళా ఖండాలు, తోలు, పాదరక్షలు తదితర చేతివృత్తులకు కూడా



విపరీతమైన నష్టం ఏర్పడే పరిస్థితి కనిపిస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరంలో అమెరికాకు 2.4 బిలియన్ల విలువైన రొయ్యలు ఎగుమతి అయ్యాయి. మొత్తం రొయ్యల ఎగుమతుల్లో 32.4% అమెరికాకు ఎగుమతి అవుతోంది. ప్రధానంగా విశాఖ పట్టణం కేంద్రంగా తూర్పు తీరప్రాంతాల నుంచి అమెరికాకు సుమారు రూ. 20 వేల కోట్లకు పైగా విలువైన రొయ్యలు ఎగుమతి అవుతుంటాయి. ఇప్పుడు ఈ పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడుతుంది. అమెరికాకు 10 బిలియన్ డాలర్ల రత్నాలు, ఆభరణాలు ఎగుమతి అవుతుంటాయి. ఇప్పుడు ఇందులో సగానికి సగం తగ్గిపోవచ్చు. ముంబై, సూరత్ వేదికగా ఉన్న రత్నాలు, ఆభరణాల పరిశ్రమల నుంచి రూ. 87వేల కోట్ల విలువైన ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి అవుతుంటాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి 10.8 బిలియన్ల విలువైన వస్త్రాలు, దుస్తులు అమెరికాకు ఎగుమతి అయ్యాయి. భారత దేశ దుస్తుల ఎగుమతుల్లో అమెరికా వాటా 35 శాతంగా ఉంటోంది. తమిళనాడు, ఢిల్లీ, కర్ణాటకల నుంచి ఎగుమతి అయ్యే రూ. 95 వేల కోట్ల వస్త్రాల ఎగుమతులు దెబ్బతినే ప్రమాదం ఉంది. సుంకాలు 13.9 శాతం నుంచి 63.9 శాతానికి పెరగడంతో తిరుప్పూర్, నోయిడాగురుగ్రామ్, బెంగళూరు, లూథియానా, జైపూర్‌ల్లో వస్త్రపరిశ్రమలపై తీవ్రప్రభావం పడుతుంది. తిరుప్పూర్, నోయిడా, సూరత్‌లోని దుస్తుల తయారీ సంస్థలు అప్పుడే ఉత్పత్తిని నిలిపివేశాయి. 2025లో అమెరికాకు భారత్ నుంచి 1.2 బిలియన్ల విలువైన కార్పెట్లు ఎగుమతి అయ్యాయి. అమెరికాలో భారత్ కార్పెట్ల ఎగుమతులు 58.6 శాతం వాటాను కలిగి ఉన్నాయి. దీనివల్ల మీర్జాపూర్, శ్రీనగర్‌ల్లో చేతివృత్తులకు ముప్పు తప్పదు. హస్తకళల ఉత్పత్తులు అమెరికాకు దాదాపు 40 శాతం ఎగుమతి అవుతుంటాయి. 2025లో అమెరికాకు 1.6 బిలియన్ డాలర్ల విలువైన హస్తకళల ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. జోథ్‌పూర్, జైపూర్, మురాదాబాద్, సహారన్‌పూర్‌ల్లోని హస్తకళల పరిశ్రమలకు నష్టం కలుగుతుంది. అమెరికాకు భారత్ నుండి దాదాపు 1.2 బిలియన్ డాలర్ల విలువైన తోలు, పాదరక్షల ఎగుమతులు అవుతుంటాయి. ఇప్పుడు ఆగ్రా, కాన్పూర్, తమిళనాడులోని అంబూర్ రాణిపేట్ పరిశ్రమలు దెబ్బతింటాయి. ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ)పై స్పష్టత వచ్చేవరకు ఉత్పత్తిని నిలిపివేస్తామని, సిబ్బందిని తగ్గించుకుంటామని తోలు, పాదరక్షల పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. భారతదేశం నుంచి 6 బిలియన్ డాలర్ల విలువైన బాస్మతి బియ్యం, సుగంధ ద్రవ్యాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి అవుతుంటాయి. ఇప్పుడు ఈ ఎగుమతులు సగానికి సగం తగ్గిపోవచ్చు. దీనివల్ల పాకిస్తాన్, థాయ్‌లాండ్, వియత్నాం, కెన్యా, శ్రీలంక, అమెరికా డిమాండ్లను చేజిక్కించుకోవచ్చు.

## టిఎంసి ఎంపి మహువా మొయిత్రాపై ఎఫ్ఐఆర్



రాయ్‌పూర్ : కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాపై ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. స్థానిక నివాసి గోపాల్ సమంటో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా, శనివారం మానా పోలీస్ స్టేషన్‌లో మెయిత్రాపై బిఆర్ఎస్ (బిఆర్ఎస్) సెక్షన్ల 196,197ల కింద కేసు నమోదు చేసినట్లు ఒక అధికారి పేర్కొన్నారు. గత గురువారం పశ్చిమబెంగాల్‌లోని నాడియా జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలోమహు వా మొయిత్రా మాట్లాడుతూ.. సరిహద్దు భద్రతపై మోడీ ప్రభుత్వం తన బాధ్యతలను విస్మరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఆ కార్యక్రమంలో ఆమె అమిత్‌షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని గోపాల్ సమంటో ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలు రాజ్యాంగవిరుద్ధమని అన్నారు. 1971లో రాయ్‌పూర్‌లోని మానా క్యాంప్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో బంగ్లాదేశ్ శరణార్థులు స్థిరపడ్డారని, మొయిత్రా ప్రకటన వారిలో భయాన్ని సృష్టించిందని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు ఆ శరణార్థులపై ఇతర వర్గాల్లో ఆగ్రహాన్ని రేకెత్తించే అవకాశం ఉందని అన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై మాజీ మంత్రి ఫైర్!




**అమరావతి,:** వైస్సార్సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్ కోసం అన్నీ చేశామని చెప్పుకునే వారు.. నిజం అయితే వేలాది మంది స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల మధ్య విజయోత్సవాలు జరుపుకోవాల్సిందని ప్రశ్నించారు. అప్పట్లో అర్జీలు తీసుకోవటానికి విశాఖకు వెళ్లామని చెబుతున్నారు, అయితే ఇప్పుడు ఎందుకు వెళ్లడం లేదని ఎద్దేవా చేశారు. కనీసం విజయవాడలో కూడా అర్జీలు తీసుకోవడం లేదని విమర్శించారు. రాజకీయ స్ట్రాటజీ కోసం ఏమైనా చేస్తారని మండిపడ్డారు. నోవాటెల్ హెూటల్ కు ఎందుకు వెళ్లారని, ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. ప్రధానికి ఫోన్ చేసి మాట్లాడతానని, అమిత్ షాను “అమిత్ భాయ్” అని పిలిచేంత సాన్నిహిత్యం ఉందని చెబుతున్న పవన్ కళ్యాణ్, నిజంగా విశాఖ ఉక్కు ప్లాంట్‌కి ఒక మైన్ అలాట్ చేయించవచ్చని పేర్ని నాని వ్యాఖ్యానించారు. మోడీ, అమిత్ షా దగ్గర ఇంత చనువు ఉంటే ప్రజల అవసరాలను తీర్చలేరా అని ప్రశ్నించారు. 42 విభాగాల ప్రైవేటీకరణ టెండర్లను రద్దు చేయించే ధైర్యం మీకుందా అని నిలదీశారు. గతంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటామన్నారు. కానీ, ఇప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మీ ఇద్దరు ఎంపీలతో చెలరేగి పోవచ్చుకదా అన్నారు. స్టీల్ ప్లాంట్ కోసం పవన్ కళ్యాణ్ ఒక మైన్ తెప్పించమని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, రైతులకు యూరియా అందించమని కోరారు. యూరియా లేక రైతులు విలవిల్లాడుతున్నారని, గత ఐదేళ్లలో రైతులు ఇలా రోడ్డెక్కలేదని గుర్తు చేశారు. అప్పట్లో వచ్చిన ఎరువులు, విత్తనాలు టీడీపీ వాళ్లు అమ్ముకున్నారని విమర్శించారు. యూరియా కోసం మోడీ, అమిత్ షాలకు ఫోన్ చేయవచ్చుకదా అని ప్రశ్నించారు. మీటింగులలో అనవసరపు ఉపన్యాసాలు ఎవరికీ అవసరం లేదని, మీ నియోజకవర్గంలో రైతులు యూరియా కోసం రోడ్డెక్కినా పట్టించుకోవడంలేదని తీవ్రంగా విమర్శించారు. న్యూట్రలిస్ట్, లెఫ్టిస్ట్, రైటిస్ట్ అన్న మీరు ఇప్పుడు యూనివర్సలిస్ట్ అంటున్నారని ఎద్దేవా చేశారు. దళితులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. జనసేన కార్యకర్తలను సర్దుకోవాలని చెప్పే పవన్ కళ్యాణ్, నిజంగా మీరు సర్దుకున్నారా అని ప్రశ్నించారు. మీ అన్నయ్యను ఎమ్మెల్సీ చేసి, రేపు మంత్రిని చేస్తారని ఆరోపించారు. ఎక్కడికెళ్లినా జెండాలు మోపించడం తప్ప సర్దుకోవడం మీకు రాదని దుయ్యబట్టారు. నాదెండ్ల మనోహర్, దుర్గేష్‌లు మంత్రి పదవులు తీసుకోకుండా సర్దుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. చివరగా, మీ వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమిటో ఒకసారి చర్చించుకోవాలని పేర్ని నాని వ్యాఖ్యానించారు.

## సిరిసిల్ల వరద బాధితులకు రూ.10 లక్షల సాయం..
## కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటన



**హైదరాబాద్, :** అకాల వర్షాలు, వరదలతో నష్టపోయిన జిల్లాల ప్రజలను ఆదుకోవాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ఆకాల వర్షాలతో నష్టపోయిన సిరిసిల్ల జిల్లా ప్రజలను ఆదుకునేందుకు రూ.10 లక్షల రూపాయలను అందజేయనున్నట్లు ప్రకటించారు. ఎంపీ లాడ్స్ నిధుల నుండి ఈ మొత్తాన్ని సంబంధిత సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు త్వరలోనే అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఆకాల వర్షాలతో సిరిసిల్ల జిల్లాలో భారీ ఎత్తున నష్టం సంభవించిందన్నారు. రైతులకు పెద్ద ఎత్తున పంట నష్టం సంభవించిందని, పలువురు నిరాశ్రయులయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపీ లాడ్స్ నిధుల మొత్తాన్ని సిరిసిల్ల జిల్లా బాధితులను ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ కృషి చేస్తుంది



**హైదరాబాద్, :** రిజర్వేషన్ ల అమలుకోసం 50 శాతం నిబంధన ఎత్తివేస్తూ బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ చర్యలను సమాజం సంపూర్ణంగా స్వాగతించాలని ఆయన ఆకాంక్షించారు.అన్ని రకాలుగా సాంకేతిక, న్యాయ, రాజకీయ అంశాలన్నీ పరిగణలోకి తీస్కొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ లో ఏకగ్రీవంగా బిల్లు చేయడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. బిల్లు కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు, మంత్రి వర్గ ఉప సంఘానికి బిల్లుకు మద్దతు తెలిపిన ప్రతిపక్ష నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీసీ వాటా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని మొదటి నుంచి ఆకాంక్షిస్తున్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలు తెలంగాణ లో నెరవేర బోతున్నాయని ఇది మంచి పరిణామమని ఆయన అన్నారు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సారధ్యంలో ఈ బిసి రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా అమలు అయ్యేలా తెలంగాణ నుబచే అడుగులు పడతాయని అన్నారు. ఇది దేశవ్యాప్తంగా అమలు అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు..

# పెన్షన్లపై పాలకుల మడతపేచీ



భారత ప్రధాని గతవారం బీహార్ సభలో మాట్లాడుతూ పదవీచ్యుతి నూతన బిల్లు చట్టం సందర్భంగా ప్రజాప్రతినిధులను ప్రభుత్వ ఉద్యోగితో పోల్చి చిరుద్యోగి అరెస్టయి కేవలం 48 గంటలపాటు జైల్లో ఉంటే సస్పెండ్ చేసే నిబంధన ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులు 30 రోజులు జైల్లో ఉంటే పదవినుండి ఎందుకు తొలగించకూడదు అని ప్రతిపక్షాలకు ప్రశ్నించిన విషయం ప్రజలు గమనించే ఉంటారు. అదే సమయంలో మరొక ప్రశ్న ప్రతి ఉద్యోగికి తలెత్తి ఉండవచ్చు! ఇదే పెన్షన్ విషయంలో ప్రజాప్రతినిధితో ఉద్యోగికి ఎందుకు పోల్చరు? రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటూ ప్రభుత్వం కోసం 30 ఏళ్ల పాటు సేవ చేసిన ఉద్యోగికి లేని పెన్షన్ 3 ఏళ్ళు కూడా సరిగ్గా పని చేయని ఎంపి, ఎంఎల్‌ఎకి పెన్షన్ ఇవ్వడం సబబా! ప్రజాప్రతినిధులకో న్యాయం, ప్రభుత్వ ఉద్యోగులకో న్యాయమా? కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధానికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ విషయంలో ఆలోచించాల్సిన అవసరం లేదా? ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం వారి బాధ్యత కాదా? తెలంగాణ ఎంప్లాయీస్ జాక్ (టిజిఇజెఎసి) సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటించి ఉద్యోగుల 63 వివిధ డిమాండ్లను సాధించడానికి దశలవారీ ఉద్యమాలను ఉధృతం చేస్తున్న నేపథ్యంలో పెన్షన్ గురించి ఆలోచించాల్సిన ఆవశ్యకత హామీనిచ్చిన ప్రభుత్వంపై ఎంతైనా ఉంది. ఏ చదువు లేకపోయినా, ఎన్ని కేసులున్నప్పటికీ, రాజకీయ నాయకుల అండదండలతో, ధనబలంతో కేవలం ఒకే ఒకసారి ఎంపి, ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సి లాంటి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు ఐదు సంవత్సరాలు కాదు, కేవలం ఒక్కరోజు మాత్రమైనా పదవిలో ఉండి ఉంటే, వీరికి కోట్ల వ్యాపారం ఉన్నప్పటికీ వీరికి జీవితాంతం పెన్షన్ ఇచ్చే చట్టాలు తమకు అనుకూలంగా తయారు చేసుకొని, 61 ఏళ్ళ వయసు వచ్చే వరకు ఉద్యోగ సేవ చేసిన ప్రభుత్వ ఉద్యోగికి ఉన్న పెన్షన్ లేకుండా చేసి, చట్టాన్ని మార్చి ఒపిఎస్‌ను సిపిఎస్ ల మార్చడం సమానత్వమా? ఇది ఉద్యోగుల పట్ల ద్రోహం కాదా? పెన్షన్ ఇచ్చే ఆచారం ఈనాటిది కాదు. స్వాతంత్ర్యానికి కన్నా ముందే బ్రిటిష్ రాజ్యమే ప్రారంభించిన మూలాలున్నాయి. 1924లో పౌర సంస్థలపై రాయల్ కమిషన్ భారతదేశంలో పని చేస్తున్న తన నియామకాలకు పదవీ విరమణ తర్వాత సగం జీతం పెన్షన్‌గా ఇవ్వాలని బ్రిటిష్ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఒపిఎస్ (పాత పెన్షన్స్ పథకం) మూలాలు బ్రిటిష్ రాజ్యం నుండే కలిగి ఉన్నందువలన భారత ప్రభుత్వ చట్టం 1935 స్వీకరించడం వలన పూర్వకాలంనుండే ఉద్యోగుల సేవకు ప్రతిఫలంగా విరమణ అనంతరం వారి కుటుంబానికి జీతంలో సగం, దశలవారీగా మారుతూ ఆర్థిక చేయూత వచ్చేది. కానీ కేంద్రప్రభుత్వం ఆర్థికభారం తగ్గించడానికనే కారణంతో కేవలం ఉద్యోగస్థులనే దృష్టిలో ఉంచి 2004 జనవరి 1 నుండి ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ పథకం (ఎన్‌పిఎస్)ను అమల్లోకి తెచ్చారు. ఇందులో భాగంగా పాత పెన్షన్(ఒపిఎస్) స్కీమ్‌ను రద్దు చేసి కాంట్రీబ్యూటరీ స్కీమ్ (సిపిఎస్)ను అమల్లోకి తెచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో 2004, సెప్టెంబర్ 1 నుండి అమలైంది. దీని అమలుకోసం కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చినప్పటికీ రెండు రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, త్రిపుర మాత్రం పాత పెన్షన్ స్కీమ్‌ను వెంటనే రద్దు చేయకుండా కొనసాగించాయి. అదే విధంగా ఒపిఎస్‌ను ముందు రద్దు చేసిన రాష్ట్రాలు హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, జార?ండ్, చత్తీస్‌గఢ్ వంటివి ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు తిరిగి ఒపిఎస్ పాత పెన్షన్‌ను అమలు చేసారు. తెలంగాణలో కూడా ఉద్యోగుల పాత పెన్షన్ (ఒపిఎస్) ను అమలు చేయాలనీ గతంలో ప్రతిపక్షంలో ఉన్న పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అప్పట్లోనే డిమాండ్ చేసారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పాతపెన్షన్‌ను పునరుద్ధరిస్తామని ఎన్నికల వాగ్దానం చేసారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కూడా 2023 ఎన్నికల మేనిఫెస్టోలో మొదటి పాయింట్‌లోనే సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేస్తామని ఉద్యోగులకు మాటిచ్చారు. కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌లో ఇటు ఉద్యోగులు ప్రతి నెలా జీతంలో 10%, అటు ప్రభుత్వం 10% వంతున జమ చేసి భవిష్యత్ ఆధారిత ప్రయోజనం కోసం మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి పదవీ విరమణ సమయంలో ఉన్న మార్కెట్ విలువను బట్టి ఉద్యోగికి అందులోనుండి కేవలం 60% మాత్రమే అందిస్తారు. ఇందులో మళ్లీ ఆదాయపు పన్ను, జిఎస్‌టి ఉంటుంది. మిగిలిన 40% ఇన్సూరెన్స్ కంపెనీలో ఏదో ఒక ప్లాన్ తీసుకోని అందులో నుండి ఏడాదికి కేవలం 6 శాతం వరకు పెన్షన్ రూపంలో వస్తుంది. మొత్తానికి సిపిఎస్ పెన్షన్ ఖచ్చితంగా ఇంత వస్తుందని భరోసా లేదు. పైగా అప్పటి మార్కెట్ విలువల్లో తేడాలు వస్తే గనుక ఉద్యోగి కొంత మేరకు నష్టపోవచ్చు! ఈ విధమైన గ్యారంటీ లేని పెన్షన్ వద్దని దేశంలోని ఉద్యోగస్థులందరూ ఎంత మొత్తుకున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం, కొన్ని రాష్ట్రాలు ఆర్థిక భారం అనే సాకుతో సిపిఎస్ ను రద్దు చేయడం లేదు. ఎన్నికలప్పుడు ప్రకటించే కోట్ల రూపాయల ఉచితాలు ఆర్థిక భారం కావా? కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన మేనిఫెస్టోలోని అంశాలైన నూతన పిఆర్‌సి, డిఎలు, హెల్త్‌కార్డులు (ఇహెచ్ఎస్), పెండింగ్ బిల్లులు, 317 బాధితులు, బదిలీలు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఇలా అనేక వాగ్దానాలున్నాయి. ఐదు డిఎలలో కనీసం మూడు ఇస్తారని భావిస్తే కేవలం ఒకటి మాత్రమే ఇచ్చి ఉద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారు. పదవీవిరమణ పొందుతున్న వారు బెనిఫిట్స్ పొందలేక రోడ్డునెక్కే పరిస్థితి నెలకొంది. పిఆర్‌సి పాతాళంలోకి వెళ్ళింది. పాత పెన్షన్ మాట పాతదైపోయింది. మూడు నెలల క్రితం కనీసం నిరసన తెలుపుదాం అనే సమయంలోనే ఉద్యోగస్థుల కన్నా ముందే సిఎం స్పందించి నన్ను కోసినా సరే పైసల్ లేవని అసహనం వ్యక్తం చేయడంతో ఉద్యోగ సంఘ నాయకులు ప్రభుత్వానికి సహకరిద్దామని వారి డిమాండ్‌లతో పాటు నిరసన కార్యక్రమాలకు విరామమిచ్చి ప్రభుత్వానికి సహకరించారు. తరువాత వివిధ మంత్రులు అధికారులతో ఏర్పడ్డ ఉపసంఘం పలు దఫాలుగా జరిపిన చర్చల్లో కాలయాపన తప్ప ఎలాంటి ఫలితం లేకుండాపోయింది. తెలంగాణలోని టిజిఒ, టిఎన్‌జిఒ, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాలు కాంగ్రెస్ ప్రభుత్వమంటే మన ప్రభుత్వమే అనుకొని ఆశతో కొన్ని ముఖ్యమైన డిమాండ్ లను అయినా అమలు చేస్తుందనుకొని ఇప్పటివరకు ఎంతో ఓపికతో ఉన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగులు ఎన్నో నిరసనలు, ధర్నాలు చేపట్టారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 ఏళ్ళు కావస్తున్నా ఇప్పటివరకు ఉద్యోగ సంఘాలు ఎలాంటి నిరసనలు చేయలేదు. కానీ వివిధ సంఘాల సభ్యులు, ఉద్యోగస్థులు నిరాశతో, అసహనానికి గురవుతూ వ్యతిరేక గళం పెరగడంతో తప్పని పరిస్థితుల్లో టిజిఇజెఎసి నాయకులు మళ్ళీ దశలవారీగా వివిధ ఉద్యమాలను చేపట్టబోతున్నారు.

# నీతిమంతమైన రాజకీయాలకోసం నికార్సయిన బిల్లు



మన దేశంలో రాజకీయ నాయకులు ఎప్పుడూ నీతిగా, జవాబుదారీగా ఉండాలని మనమంతా కోరుకుంటాం కదా? కానీ, కొన్ని సందర్భాల్లో చట్టంలోని లోటుపాట్లు ఈ నీతిని అడ్డుకున్నాయి. ఈ నేపథ్యంలోనే రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు, 2025, పార్లమెంటులో ప్రవేశపెట్టబడింది. ఈ బిల్లు ఒక సరళమైన, శక్తివంతమైన ఆలోచనను ముందుకు తెస్తోంది. -ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రుల వంటి ఎన్నికైన నాయకులపై తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలు ఉంటే, వారు అరెస్టు అయినప్పుడు వారి పదవుల నుండి తప్పుకోవాలి. ఈ బిల్లు మన రాజకీయాల్లో సమగ్రతను, జవాబుదారీతనాన్ని పెంచడమేకాక, యోగ్యత ఆధారంగా నాయకులను ముందుకు తీసుకొచ్చే ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహిస్తుంది. ఈ చట్టం ఎందుకు అవసరమో, ఇది మన రాజకీయ వ్యవస్థను ఎలా మెరుగుపరుస్తుందో కాస్త చూద్దాం. ఈ బిల్లు ఏం చెబుతోంది? ఈ బిల్లు స్పష్టమైన నియమాన్ని ప్రతిపాదిస్తోంది. ఒక మంత్రి లేదా ఎన్నికైన నాయకుడు 30 రోజుల పాటు అరెస్టులో లేదా డిటెన్షన్లో ఉంటే, 31వ రోజున బెయిల్ మంజూరు కాకపోతే వారు తమ పదవిని వదిలేయాలి. ఇప్పటివరకూ మన చట్టాల్లో ఇలాంటి స్పష్టత లేదు. జైలులో ఉన్నా కూడా కొందరు నాయకులు ఫైళ్లపై సంతకాలు చేస్తూ, ఆదేశాలు జారీ చేస్తూ పదవుల్లో కొనసాగారు. ఇది సరికాదని, నీతి ప్రమాణాలను పాటించే నాయకత్వం అవసరమని ఈ బిల్లు చెబుతోంది. అయితే, ఈ బిల్లు ఒక ముఖ్యమైన విషయాన్ని కూడా స్పష్టం చేస్తోంది-. అరెస్టు అయిన నాయకుడు తన శాసనసభ లేదా పార్లమెంటు సభ్యత్వాన్ని కొనసాగించవచ్చు. కానీ వారి కార్యనిర్వాహక అధికారాలు తొలగించబడతాయి. అంటే, వారు తమ నియోజకవర్గ ప్రజలను ప్రతినిధీకరించడం కొనసాగించవచ్చు. కానీ ప్రభుత్వ నిర్ణయాల్లో పాలు పంచుకోలేరు. ఇది ఉప ఎన్నికల అవసరాన్ని తగ్గిస్తుంది, అదే సమయంలో నాయకుడి జవాబుదారీతనాన్ని నిర్ధారిస్తుంది. ఈ బిల్లు ఎందుకు అవసరం? దేశంలో గతంలో, ఇటీవల కొన్ని రాజకీయ సంఘటనలు ఈ చట్టం అవసరాన్ని స్పష్టంగా చూపించాయి. ఉదాహరణకు, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు లిక్కర్ పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన సంగతి మనందరికీ తెలిసిందే. కేజ్రీవాల్ జైలులో ఉన్నప్పుడు కూడా ముఖ్యమంత్రిగా కొనసాగారు. కానీ సుప్రీం కోర్టు బెయిల్ షరతులు వారు కార్యాలయంలో పనిచేయడం లేదా ఫైళ్లపై సంతకం చేయడం అసాధ్యం చేశాయి. ఇది ఒక ముఖ్యమంత్రి జైలు నుండి పరిపాలన చేయడం సాధ్యమా అనే చర్చను లేవనెత్తింది. మరో వైపు, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టు కాకముందే రాజీనామా చేసి, చంపై సోరెన్‌ను తన వారసుడిగా నియమించారు. ఈ చర్య వారి పార్టీ, జార?ండ్ ముక్తి మోర్చా, సునాయాసమైన పరివర్తనను నిర్ధారించింది. ఇంకో చారిత్రక ఉదాహరణ బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్. 1997లో ఫోడర్ స్కామ్ కేసులో అరెస్టు వారెంట్ జారీ కాగానే ఆయన రాజీనామా చేసి, తన భార్య రబ్రీ దేవిని ముఖ్యమంత్రిగా నియమించారు. ఈ సంఘటన వంశపారంపర్య రాజకీయాలకు ఒక ఉదాహరణగా నిలిచింది. కానీ చట్టపరమైన స్పష్టత లేకపోవడం వల్ల ఇలాంటి ఏర్పాట్లు సాధ్యమయ్యాయి. ఈ సంఘటనలు ఒక స్పష్టమైన చట్టం అవసరాన్ని హైలైట్ చేస్తాయి. నాయకుడు చట్టపరమైన సమస్యల్లో చిక్కుకున్నప్పుడు వారి పాత్ర, పార్టీ వారసత్వం గురించి స్పష్టమైన నియమాలు ఉండాలి. ఈ బిల్లు ఆ లోటును పూరించడానికి వచ్చింది. రాజకీయాల్లో నీతి, ఆరోగ్యకరమైన పోటీ మనం ఒక సాధారణ ఉద్యోగిని ఊహించుకుందాం. ఒకవేళ ఆ ఉద్యోగి తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటే, వారు తమ ఉద్యోగాన్ని కోల్పోతారు కదా? మరి, ఎన్నికైన నాయకులకు అదే నియమం ఎందుకు వర్తించకూడదు? ఈ బిల్లు ఈ ప్రశ్నకు సమాధానం ఇస్తోంది. ఇది రాజకీయ నాయకులను ఉన్నతమైన ప్రమాణాలకు కట్టుబడేలా చేస్తుంది. అవినీతికి ఆస్కారం లేని వాతావరణాన్ని సృష్టిస్తూ, యోగ్యత ఆధారంగా నాయకులను ముందుకు తెస్తుంది. ఇది రాజకీయాల్లో ఆరోగ్యకరమైన పోటీని పెంచుతుంది, ఎందుకంటే నీతిగల, సమర్థమైన నాయకులకు అవకాశాలు ఎక్కువగా లభిస్తాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల ఒక సభలో మాట్లాడుతూ ఒక సాధారణ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోయే పరిస్థితిలో, నాయకులు కూడా అదే జవాబుదారీతనాన్ని చూపించాలి అని అన్నారు.ఈ బిల్లు ఆ ఆలోచనను చట్టరూపంలో తీసుకొస్తోంది. ఇది నాయకులు జవాబుదారీతనం లేకుండా పదవుల్లో కొనసాగకుండా చూస్తుంది. రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు, 2025, మన రాజకీయ వ్యవస్థలో నీతిని, పారదర్శకతను బలోపేతం చేసే ఒక చారిత్రక అడుగు. ఇది అవినీతిని ఎదుర్కోవడమే కాక, యోగ్యత ఆధారంగా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తుంది. ఆరోగ్యకరమైన రాజకీయ పోటీని పెంపొందిస్తుంది. ఈ బిల్లు ద్వారా భారతదేశం మరింత పారదర్శకమైన, నీతియుతమైన రాజకీయ వ్యవస్థ వైపు పయనిస్తోంది. ఇది మన ప్రజాస్వామ్యానికి కొత్త బలాన్ని చేకూరుస్తుంది. మన నాయకులు నీతిగా ఉండాలని, మన ప్రజాస్వామ్యం సమర్థంగా నడవాలని కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలి.

# రుతుపవనాల విధ్వంసం ఆపలేమా?



ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఆగస్టులో మేఘ విస్ఫోటంతోనే వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో ఉపశమనం అనేది కేవలం ప్రతిచర్యాత్మక చర్యలకే పరిమితం కాకూడదు. కేంద్రీకృత జ్ఞానం అవసరం. విధ్వంసకర వర్షపాతం ఇప్పుడుపునరావృతమయ్యే ప్రమాదం ఉంది. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నివారణ వ్యూహాల కోసం అధికంగా ఖర్చు చేయడం తప్పనిసరి. అటువంటి చర్యలను అమలు చేయలేని అత్యవసర పరిస్థితులుగా పరిగణించే వైఖరిని కొనసాగించడమంటే ఇప్పటికే అందుబాటులో ఉన్న ఆధారాలను తిరస్కరించడమే అవుతుంది. గత ప్రకృతి వైపరీత్యాల అనుభవాల నుంచి నేర్చుకున్నప్పటికీ వాటిని విస్మరించి ప్రతి విపత్తును అసాధారణమైనదిగా పరిగణించడం పరిపాటవుతోంది. కొండచరియలు విరిగి పడడానికి 51% అనువైన ప్రాంతం ఉత్తరాఖండ్ అని వాడియా ఇన్‌స్టిట్యూట్ అధ్యయనంలో తేలింది. పర్యావరణ సున్నిత ప్రాంతాలపై జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా గుర్తించింది. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనులు కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో 2015 నుంచి 2018 మధ్యకాలంలో 10.76 మిలియన్ చెట్లను కూల్చివేశారు. ఆ లోటు భర్తీ ఇప్పటికీ కాలేదు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు వదులవుతున్నాయి. దీంతోపాటు పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని ఎన్ని హెచ్చరికలు పర్యావరణ శాస్త్రవేత్తలు చేసినా అటవీ నిర్మూలన, రోడ్ల వెడల్పు నిర్మాణాలు చేపట్టడం జరుగుతోంది. కొండవాలు ప్రాంతాలను బలహీనం చేస్తున్నారు. దీంతో పరీవాహక సామర్థం కుదించుకుపోయి ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నా ముందస్తు హెచ్చరికలు, పల్లపు ప్రాంతాలను ఖాళీ చేయించడం వంటి వ్యవస్థలు ఇంకా సరిగ్గా అభివృద్ధి చెందలేదు. ఈ హెచ్చరికలు క్షేత్రస్థాయిలో ప్రజలకు సరిగ్గా అందడం లేదు. నష్టం సంభవించినప్పుడు రిలీఫ్ ఏజెన్సీలు స్పందిస్తుంటాయి. కానీ ఒక క్రమపద్ధతిలో చర్యలు చేపట్టడం కానీ, ముందుగా అవసరమైన సరఫరాలు సిద్ధం చేయడం కానీ, సామాజక పరంగా సన్నాహాలు కానీ లోపభూయిష్టంగా ఉంటున్నాయి. వాతావరణాన్ని తట్టుకునే మౌలిక సదుపాయాల గురించి ఆలోచించకుండా రాష్ట్రాలు, కేంద్రం అత్యవసరంగా రోడ్డు నిర్మాణాలను, నగరాల విస్తీకరణాన్ని చేపడుతున్నాయి. ఇతర అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. మళ్లీ ఆ లోటు భర్తీగా కొత్తగా అడవుల పెంపకాన్ని చేపట్టడం లేదు. పునరావాస చర్యలు కొద్దిగా ఉంటున్నాయి. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. సుస్థిర సౌకర్యాలు సమకూర్చనిదే పునరావాస చర్యలు ఎంత చేపట్టినా, బడ్జెట్ నిధులు ఎంత ఖర్చు చేసినా ఈ సమస్యల పరిష్కారం కాదు. కొండచరియలు విరిగిపడే ప్రమాదాన్ని నివారించగలగాలి. ముందస్తు హెచ్చరికలు తక్షణం ప్రజలకు అందేలా చూడాలి. వచ్చే రుతుపవనాలు కూడా ఇలాంటి విధ్వంసాలనే కలిగించవచ్చు. పునరావాస చర్యలు కల్పించామని సంతృప్తి పడరాదు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో దౌర్బల్యాలను తగ్గించుకోవడం మన బాధ్యత. అసాధారణ వైపరీత్యాల వల్ల గత 31 సంవత్సరాలుగా మొత్తం 3.8 ట్రిలియన్ డాలర్ల వరకు నష్టాలు ఏర్పడినట్టు తేలింది. సరాసరిన ఏటా 123 బిలియన్ డాలర్ల వరకు నష్టాలు సంభవించాయని స్పష్టమవుతోంది. ప్రకృతి వైపరీత్యాలతో ప్రాణనష్టం, ఆస్తుల నష్టం జరిగినప్పుడు బాధపడడం తప్ప తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఏ విధంగా అమలు చేయాలని ప్రభుత్వాలు ఆలోచించడం లేదు.

# తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీ ఆమోదంతో రాజేంద్ర నగర్ నియోజక వర్గంలో సంబరాలు








రాజేంద్ర నగర్,ఆగస్టు31(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలన రేపిన బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఎట్టకేలకు అసెంబ్లీ అమోదం తెలిపిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.పంచాయతీల్లో రిజర్వేషన్‌పై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు.మంత్రి సీతక్క అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆమోదముద్ర వేసిందన్నారు.బీసీ బిల్లుతో పాటు పంచాయతీరాజ్ యాక్ట్ 285ఎ ను సవరణ బిల్లు,మున్సిపల్ చట్ట సవరణ బిల్లులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ నేతృత్వంలో ఆమోదం పొందాయని ఆయన కొనియాడారు.దీంతో రాజేంద్ర నగర్ నియోజకర్గం కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులు,కార్యకర్తలు సంబరాలు అంబరాన్ని తాకే విధంగా చేసుకున్నారని తెలిపారు.మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్..మాట తప్పని మడమతిప్పని నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కట్టుబడి నేడు అమలుపరచడం హర్షించదగ్గ విషయం అన్నారు.శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్..రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదించడంతో హర్షం వ్యక్తం చేయడం జరిగిందన్నారు.గండిపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్..సీఎం అంటే రేవంత్ రెడ్డి లాగా మాట ఇచ్చి నిలబెట్టుకోవడం ఆయనకే సాటి అని తెలిపారు. కెసిఆర్ హయాంలో బీసీలు ఎంతో నష్టపోయారని నేడు సీఎం రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ అమలు చేసి బీసీల జీవితాల్లో వెలుగులు నింపారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ పిల్లనగ్రోవిల సంజయ్ యాదవ్..కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ కోసం ఢిల్లీలో ధర్నా చేసిన స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.మనసున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన బీసీ రిజర్వేషన్ అమలకు




బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన్న గొప్ప వ్యక్తిని ఆయన కొనియాడారు.శంషాబాద్ సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు దండు ఇస్తారి..అనేక ఏళ్లుగా బీసీ బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా రిజర్వేషన్ లేకపోవడం శోచనీయమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ బిడ్డల కోసం చూసి అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ అమలు చేయడంతో హర్షించ దగ్గ విషయమని ఆయన తెలిపారు.శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ వై అయిల్ కుమార్..మా బీసీ బిడ్డలు కొందరే రాజకీయపరంగా ఎదుగుతున్నారని ఈ




రిజర్వేషన్ తో ప్రతి ఒక్కరికి అవకాశం లభిస్తుంది.అంతేకాకుండా దేశంలో ఏ రాష్ట్రం ముఖ్యమంత్రి అమలు పరుచని 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయడంతో బీసీ నాయకులు అంతా సంబరాలు చేసుకుంటున్నారని ఆయన కొనియాడారు.శంషాబాద్ మున్సిపాలిటీ బీసీ నాయకులు పారేపల్లి శ్రీనివాస్ గౌడ్..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలుపరిచిన బీసీ 42 శాతం రిజర్వేషన్ బీసీలకు కొంత న్యాయం జరుగుతుందన్నారు.అనేక ఏళ్లుగా బీసీలు రాజకీయానికి దూరంగా ఉండి ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ రిజర్వేషన్ తో మహిళలు,పురుషులు సమానంగా రాజ్యాంగ ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు.సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాటకారి సిద్దేశ్వర ముదిరాజ్..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలను వంచించి 50 శాతం రిజర్వేషన్ అమలుచేసి మాకు అన్యాయం చేశారన్నారు.నేడు ముఖ్యమంత్రి పీఠం ఎక్కగానే రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి ఎంతో పుణ్యం చేసుకున్నారని ఆయన కొనియాడారు.రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసిన బిసి 42 శాతం రిజర్వేషన్ బీసీ వర్గాల్లో పునర్జీవం పోసుకుందని కొనియాడారు.అంతేకాకుండా రాజకీయంగా అధిక ఎందుకు బీసీలకు ఇదో సువర్ణ అవకాశం అని రేవంత్ రెడ్డి పై హర్షద్వనాలు వ్యక్తం చేశారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం చేసుకోవాలి..

## గణేష్ నిమజ్జనానికి సహకారం అందించిన ఇంద్రగాంధీ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు సంకూరి జయప్రకాష్




నేటి శుభోదయప్రతినిధి: కాటేదాన్ శాంతియుత వాతావారణంలో భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం చేసుకోవాలని ఇంద్రగాంధీ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు సంకూరి జయప్రకాష్ సూచించారు.కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీ గణేష్ చౌరస్తా మండపానికి ఆదివారం కమిటీ సభ్యులకు రూ.10 వేలు చందా రాసి ఆర్థిక సహకారం అందజేశారు.ఈ సందర్భంగా సంకూరి జయప్రకాష్ వినాయకుని మండపం దగ్గరకు వచ్చి దర్శనం చేసుకుని యూత్ ని ఉత్సాహపరిచి జయప్రకాష్ మాట్లాడుతూ...వినాయక నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించాలన్నారు.ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇతరులకు ఇబ్బందు లు కలగకుండా చూడాలని సూచించారు.




ఛత్రపతి శివాజీ మహారాజ్,ను స్ఫూర్తిగా తీసుకొని హిందువులలో ఐక్యమత్యం పెంపొందించడానికి గత పదేళ్లుగా గణేష్ మండపాలకు తన వంతు ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. గణపతి నవరాత్రులను యువత భక్తిశ్రద్ధలతో నియమ,నిష్ఠలతో జరుపుకోవాలని విగ్రహ ప్రతిష్టపన నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవంచానియా సంఘటనలు జరుగకుండా కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కాలనీ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు



## సిరిసిల్ల వరద బాధితులకు రూ.10 లక్షల సాయం.. కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటన

హైదరాబాద్, : అకాల వర్షాలు, వరదలతో నష్టపోయిన జిల్లాల ప్రజలను ఆదుకోవాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ఆకాల వర్షాలతో నష్టపోయిన సిరిసిల్ల జిల్లా ప్రజలను ఆదుకునేందుకు రూ.10 లక్షల రూపాయలను అందజేయనున్నట్లు ప్రకటించారు. ఎంపీ లాడ్స్ నిధుల నుండి ఈ మొత్తాన్ని సంబంధిత సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు త్వరలోనే అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఆకాల వర్షాలతో సిరిసిల్ల జిల్లాలో భారీ ఎత్తున నష్టం సంభవించిందన్నారు. రైతులకు పెద్ద ఎత్తున పంట నష్టం సంభవించిందని, పలువురు నిరాశ్రయులయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపీ లాడ్స్ నిధుల మొత్తాన్ని సిరిసిల్ల జిల్లా బాధితులను ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ కృషి చేస్తుంది



హైదరాబాద్, : రిజర్వేషన్ ల అమలుకోసం 50 శాతం నిబంధన ఎత్తివేస్తూ బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ చర్యలను సమాజం సంపూర్ణంగా స్వాగతించాలని ఆయన ఆకాంక్షించారు.అన్ని రకాలుగా సాంకేతిక, న్యాయ, రాజకీయ అంశాలన్నీ పరిగణలోకి తీస్కొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ లో ఏకగ్రీవంగా బిల్లు చేయడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. బిల్లు కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు, మంత్రి వర్గ ఉప సంఘానికి బిల్లుకు మద్దతు తెలిపిన ప్రతిపక్ష నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీసీ వాటా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని మొదటి నుంచి ఆకాంక్షిస్తున్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలు తెలంగాణ లో నెరవేర బోతున్నాయని ఇది మంచి పరిణామమని ఆయన అన్నారు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సారధ్యంలో ఈ బిసి రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా అమలు అయ్యేలా తెలంగాణ నుబచే అడుగులు పడతాయని అన్నారు. ఇది దేశవ్యాప్తంగా అమలు అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు..

## రుతుపవనాల విధ్వంసం ఆపలేమా?



ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఆగస్టులో మేఘ విస్ఫోటంతోనే వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో ఉపశమనం అనేది కేవలం ప్రతిచర్యాత్మక చర్యలకే పరిమితం కాకూడదు. కేంద్రీకృత జ్ఞానం అవసరం. విధ్వంసకర వర్షపాతం ఇప్పుడుపునరావృతమయ్యే ప్రమాదం ఉంది. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నివారణ వ్యూహాల కోసం అధికంగా ఖర్చు చేయడం తప్పనిసరి. అటువంటి చర్యలను అమలు చేయలేని అత్యవసర పరిస్థితులుగా పరిగణించే వైఖరిని కొనసాగించడమంటే ఇప్పటికే అందుబాటులో ఉన్న ఆధారాలను తిరస్కరించడమే అవుతుంది. గత ప్రకృతి వైపరీత్యాల అనుభవాల నుంచి నేర్చుకున్నప్పటికీ వాటిని విస్మరించి ప్రతి విపత్తును అసాధారణమైనదిగా పరిగణించడం పరిపాటవుతోంది. కొండచరియలు విరిగి పడడానికి 51% అనువైన ప్రాంతం ఉత్తరాఖండ్ అని వాడియా ఇన్‌స్టిట్యూట్ అధ్యయనంలో తేలింది. పర్యావరణ సున్నిత ప్రాంతాలపై జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా గుర్తించింది. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనులు కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో 2015 నుంచి 2018 మధ్యకాలంలో 10.76 మిలియన్ చెట్లను కూల్చివేశారు. ఆ లోటు భర్తీ ఇప్పటికీ కాలేదు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు వదులవుతున్నాయి. దీంతోపాటు పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని ఎన్ని హెచ్చరికలు పర్యావరణ శాస్త్రవేత్తలు చేసినా అటవీ నిర్మూలన, రోడ్ల వెడల్పు నిర్మాణాలు చేపట్టడం జరుగుతోంది. కొండవాలు ప్రాంతాలను బలహీనం చేస్తున్నారు. దీంతో పరీవాహక సామర్థం కుదించుకుపోయి ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నా ముందస్తు హెచ్చరికలు, పల్లపు ప్రాంతాలను ఖాళీ చేయించడం వంటి వ్యవస్థలు ఇంకా సరిగ్గా అభివృద్ధి చెందలేదు. ఈ హెచ్చరికలు క్షేత్రస్థాయిలో ప్రజలకు సరిగ్గా అందడం లేదు. నష్టం సంభవించినప్పుడు రిలీఫ్ ఏజెన్సీలు స్పందిస్తుంటాయి. కానీ ఒక క్రమపద్ధతిలో చర్యలు చేపట్టడం కానీ, ముందుగా అవసరమైన సరఫరాలు సిద్ధం చేయడం కానీ, సామాజక పరంగా సన్నాహాలు కానీ లోపభూయిష్టంగా ఉంటున్నాయి. వాతావరణాన్ని తట్టుకునే మౌలిక సదుపాయాల గురించి ఆలోచించకుండా రాష్ట్రాలు, కేంద్రం అత్యవసరంగా రోడ్డు నిర్మాణాలను, నగరాల విస్తీకరణాన్ని చేపడుతున్నాయి. ఇతర అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. మళ్లీ ఆ లోటు భర్తీగా కొత్తగా అడవుల పెంపకాన్ని చేపట్టడం లేదు. పునరావాస చర్యలు కొద్దిగా ఉంటున్నాయి. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. సుస్థిర సౌకర్యాలు సమకూర్చనిదే పునరావాస చర్యలు ఎంత చేపట్టినా, బడ్జెట్ నిధులు ఎంత ఖర్చు చేసినా ఈ సమస్యల పరిష్కారం కాదు. కొండచరియలు విరిగిపడే ప్రమాదాన్ని నివారించగలగాలి. ముందస్తు హెచ్చరికలు తక్షణం ప్రజలకు అందేలా చూడాలి. వచ్చే రుతుపవనాలు కూడా ఇలాంటి విధ్వంసాలనే కలిగించవచ్చు. పునరావాస చర్యలు కల్పించామని సంతృప్తి పడరాదు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో దౌర్బల్యాలను తగ్గించుకోవడం మన బాధ్యత. అసాధారణ వైపరీత్యాల వల్ల గత 31 సంవత్సరాలుగా మొత్తం 3.8 ట్రిలియన్ డాలర్ల వరకు నష్టాలు ఏర్పడినట్టు తేలింది. సరాసరిన ఏటా 123 బిలియన్ డాలర్ల వరకు నష్టాలు సంభవించాయని స్పష్టమవుతోంది. ప్రకృతి వైపరీత్యాలతో ప్రాణనష్టం, ఆస్తుల నష్టం జరిగినప్పుడు బాధపడడం తప్ప తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఏ విధంగా అమలు చేయాలని ప్రభుత్వాలు ఆలోచించడం లేదు.